www.visalaandhra.com
స్థాపితం : 1952
విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం
VISALAANDHRA Regd No.VJ/042/2018-20

సంపుటి : 68 సంచిక : 192 | గురువారం 02-01-2020 | Simultaneously published from Vijayawada, Hyderabad, Visakapatnam, Kurnool, Tirupathi, Karimnagar, Khammam | వెల: రూ.5.00 | పేజీలు : 10+ టాబ్లాయిడ్ | విజయవాడ ప్రచురణ

వచ్చే ఏడాది
చంద్రయాన్-3

- కేంద్రం ఆమోద ముద్ర
- వ్యోమగాములుగా వైమానిక దళం నుంచి నలుగురు
- ట్యుటికోరిన్‌లో రెండో స్పేస్ పోర్ట్
- ఏకకాలంలో చంద్రయాన్, గగన్‌యాన్ పనులు
- ఇస్రో చైర్మన్ కె.శివన్ వెల్లడి



బెంగళూరు : చంద్రుడిపై యాత్రకు దేశానికి చెందిన మూడవ మిషన్ చంద్రయాన్-3 వచ్చే ఏడాది ఉండవచ్చని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) బుధవారం తెలిపింది. ప్రతిష్ఠాత్మక గగన్‌యాన్ కార్యక్రమానికి వ్యోమగాములుగా భారత వైమానిక దళం నుంచి నలుగురిని ఎంపిక చేసినట్లు వివరించింది. త్వరలో వీరు రష్యాలో వ్యోమగామి శిక్షణకు వెళతారు. భారతదేశం 2020లో చంద్రయాన్-3ను ప్రయోగించనున్నట్లు కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ తెలిపిన ఒక రోజు తర్వాత ఈ ప్రకటన వెలువడింది. ఇక్కడ విలేకరుల సమావేశంలో ఇస్రో చైర్మన్ కె.శివన్ మాట్లాడుతూ కొత్త ప్రాజెక్టు చంద్రయాన్‌కు సంబంధించిన - మిగతా 2 లో

తుది దాకా పోరు

జగన్ మైండ్ గేమ్ ఆడుతున్నారు

- రాజధానిలో చంద్రబాబు పర్యటన
- జేఏసీ నిధికి గాజులిచ్చిన భువనేశ్వరి



అమరావతి రైతుల సభలో మాట్లాడుతున్న చంద్రబాబు

విశాలాంధ్ర -అమరావతి : గొంతులో ఊపిరి ఉన్నంత వరకు అమరావతి రాజధాని కోసం పోరాటం సాగిస్తానని మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. రాజధాని గ్రామాల్లో బుధవారం ఆయన సతీసమేతంగా పర్యటించారు. ముందుగా ఎర్రబాలెం, తరువాత కృష్ణాయపాలెం, చివరిగా మందడం గ్రామాల్లో రాజధాని కోసం నిరసనలు చేస్తున్న రైతులను కలుసుకొని మద్దతు తెలిపి వారిలో భరోసా నింపారు. అమరావతి కోసం రైతులు చేస్తున్న పోరాటానికి నిధుల నిమిత్తం భువనేశ్వరి తన చేతికి ఉన్న బంగారు గాజులను ఎర్రబాలెం జేఏసీ నాయకులకు అందచేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ అమరావతిని తరలించే శక్తి ఎవరికి లేదని, ఇది ఐదు కోట్ల మంది ప్రజలు హర్షించే రాజధాని అని అన్నారు. నూతన సంవత్సర వేడుకలు చేసుకోవాల్సిన రైతులు నేడు ఇలా రోడ్లపై కూర్చోవాల్సి రావటం బాధాకరమని అన్నారు. ప్రజల సేవకునిగా ప్రజల కోసమే కష్టపడి పని చేశానని చెప్పారు. కట్టుబట్టలతో - మిగతా 2 లో

రాష్ట్రాలకు కేంద్రం
సహకరించాలి

- రైల్వే చార్జీల పెంపును వెనక్కుతీసుకోవాలి
- సీపీఐ ప్రధాన కార్యదర్శి రాజా డిమాండు



న్యూఢిల్లీ : కేంద్రం రాష్ట్రాలకు సహకరించాలనీ, వాటి డిమాండ్లను వినాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ప్రధాన కార్యదర్శి డి. రాజా డిమాండు చేశారు. కేంద్రప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ)ని రద్దుచేయాలని కోరుతూ కేరళ శాసనసభ ప్రత్యేక సమావేశం మంగళవారం తీర్మానం చేసిన నేపథ్యంలో రాజా బుధవారం ఇక్కడ తనను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ, పై మేరకు కేంద్రాన్ని - మిగతా 2 లో

నీట్‌కు 6 వరకు గడువు



- 15 నుంచి 31 వరకు సవరణలు

న్యూఢిల్లీ: ఎంబీబీఎస్, బీడీఎస్, ఇతర మెడికల్ కోర్సులకు సంబంధించి దేశంలోని వైద్య కళాశాలల్లో ప్రవేశం కల్పించే నీట్(నేషనల్ ఎలిజబిలిటీ కం ఎంట్రన్ టెస్ట్) దరఖాస్తు గడువు పెరిగింది. ఈ నెల 6వ తేదీ రాత్రి 11.50 గంటలకు వరకు నీట్ దరఖాస్తు గడువును పెంచారు. ఈ గడువు మొదట 31 డిసెంబర్, 2019గా ఉంది. కాగా వెబ్‌సైట్‌లో రద్దీ కారణంగా అనేకమంది విద్యార్థులు - మిగతా 2 లో

రైతులతో తక్షణమే చర్చలు

సీఎం జగన్‌కు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ లేఖ

విశాలాంధ్ర బ్యూరో- అమరావతి : రైతు ఘోష రాష్ట్రానికి మంచిది కాదని, తక్షణమే రైతులతో చర్చలు జరిపి ఆందోళన విరమింపజేయాలని డిమాండు చేస్తూ ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ బుధవారం లేఖ రాశారు. 'నూతన సంవత్సర ప్రారంభ రోజున ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించినందుకు వారంతా ఆనందంగా ఉన్నారు. గత ఎన్నికలలో మీరు ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేసినందుకు అభినందనలు తెలియజేస్తున్నాను. మరోపక్క దేశానికి అన్నం పెట్టే అన్నదాతలు పక్షం రోజులుగా రోడ్డెక్కి దీక్షలు చేస్తున్నారు. చివరకు ఆనందంగా ఉండాల్సిన నూతన - మిగతా 2 లో

బండ బాదుడు

- పెరిగిన సబ్సిడీయేతర గ్యాస్ ధర
- ఏటీఎఫ్ ధర సైతం 2.6 శాతానికి పెంపు



న్యూఢిల్లీ : సబ్సిడీయేతర ఎల్‌పీజీ (లిక్విఫైడ్ పెట్రోలియం గ్యాస్....14.2 కిలోలు) ధరలు వరుసగా ఐదో నెల కూడా పెరిగాయి. పెరిగిన ధరలు జనవరి 1 నుంచే అమల్లోకి వచ్చాయి. తాజా సవరణ ప్రకారం ఢిల్లీలో నాన్ సబ్సిడీ ఎల్‌పీజీ సిలెండర్ రూ.19, ముంబైలో రూ.19.5 చొప్పున పెరిగినట్టు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ప్రకటించింది. తాజా సవరణతో - మిగతా 2 లో

గ్రీసు చమురు ట్యాంకర్ సిబ్బంది కిడ్నాప్




ఏథెన్స్ : కామెరూన్ ఆర్థిక రాజధానిగా భావిస్తున్న దౌలా నగరానికి సమీపంలో మంగళవారం గ్రీసు చమురు ట్యాంకర్‌పై సాయుధులు దాడి జరిపి ట్యాంకర్ కెప్టెన్‌తో సహా, 8 మంది సిబ్బందిని కిడ్నాప్ చేశారు. వాణిజ్య సముద్ర రవాణా మంత్రిత్వశాఖ ఈ అంశాన్ని వెల్లడించింది. కిడ్నాప్‌నకు గురైన వారిలో ఐదుగురు గ్రీకులు, ఇద్దరు ఫిలిప్పిన్స్ పౌరులు, ఒకరు ఉక్రెనియన్ పౌరుడు ఉన్నారు. మొత్తం 28 మంది సిబ్బంది హ్యాపీ లేడీ అనే ఈ ట్యాంకర్‌లో ఉన్నారని ఆ ప్రకటన తెలిపింది. సిబ్బందిలో గ్రీకు దేశస్తుడు ఒకరికి బుల్లెటు గాయం తగలగా స్థానిక ఆసుపత్రికి తీసుకువెళ్లినట్టు లింబే నౌకాశ్రయం పోలీసులు తెలిపారు. ఈ నౌక ఏథెన్స్‌కు చెందినదని పోలీసులు ఒక ప్రకటనలో తెలిపారు. బహుశా నైజీరియా, అంగోలా దేశాలు ఇందుకు కారణమై ఉండవచ్చునని భావిస్తున్నారు. అలాగే సముద్రపు దొంగలు ఈ పనిచేసి ఉండవచ్చునని మరో అంచనా ఉన్నది.

మెక్సికో జైలు ఘర్షణలో 16 మంది మృతి

జకటికస్ : మెక్సికో రాష్ట్రం జకటికస్‌లో ఉత్తర ప్రాంతంలో గల సిరిరీసో జైలులో జరిగిన ఘర్షణలో 16 మంది ఖైదీలు మృతి చెందగా, మరో ఐదుగురు గాయపడినట్టు స్థానిక ప్రభుత్వ భద్రతా మంత్రిత్వశాఖ బుధవారం తెలియజేసింది. భద్రతా దళాలు జోక్యం చేసుకుని ఖైదీల మధ్య ఘర్షణను ఆపగలిగారు. 15 మంది అక్కడికి అక్కడే చనిపోగా, మరో ఆరుగురు గాయపడగా వారిని ఆసుపత్రిలో చేర్పించగా, ఒకరు మరణించారని భద్రత శాఖ ట్వీట్ చేసింది.

ఘర్షణ పడిన వారి నుంచి తుపాకులు, మరికొన్ని ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. మెక్సికో జైళ్లలో తరచూ ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయి.



మార్క్సిజానికి సమకాలీనత





- క్యూబాకు అభినందన తెలుపుతూ
- గ్రీసు కమ్యూనిస్టు పార్టీ స్పష్టీకరణ

ఏథెన్స్ : మార్క్సిజం-లెనినిజంలకు సమకాలీనత ప్రాధాన్యత ఉన్నదని గ్రీసు కమ్యూనిస్టు పార్టీ(కేకేఈ) స్పష్టం చేసింది. క్యూబా విప్లవం 61వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆ దేశాన్ని, ప్రజలను అభినందిస్తూ సందేశం పంపింది. అమెరికా ఖండంలో మొదటి సోషలిస్టు విప్లవం క్యూబాలోనే చోటు చేసుకుని విజయవంతంగా కొనసాగుతోంది. 20వ శతాబ్దిలో జరిగిన గొప్ప సంఘటనల్లో ఇదొకటి. ప్రపంచ వ్యాప్తంగా అణిచివేతకు, దోపిడీకి గురవుతున్న ప్రజలను క్యూబా విప్లవం ఎంతగానో ఉత్తేజపరిచింది. పెట్టుబడిదారి అరాచకపాలనకు అంతం పలికింది. మార్క్సిజం-లెనినిజం శక్తిని క్యూబా విప్లవం ధృవీకరించింది. విప్లవ యోధులు ఫిడెల్ కాస్ట్రో, చె-గువేరా, కమిలో సియన్‌ఫ్యగాస్, విల్మా ఎస్పిన్, ఫ్రాంక్ పయిస్ తదితర విప్లవ నేతలు ఆదర్శప్రాయంగా నిలిచారు. నేడు ట్రంప్ ప్రభుత్వం క్యూబాను దిగ్బంధించి అత్యంత అరాచకమైన చర్యలు తీసుకుంటున్నది. లాటిన్ అమెరికా ప్రజలపైన దాడిగానే దీన్ని పరిగణించాలి. క్యూబా పోరాటానికి అంతర్జాతీయ సంఘీభావాన్ని మరింత పటిష్టం చేయాలని కేకేఈ విజ్ఞప్తి చేసింది. అల్ వర్కర్స్ మిలిటెంట్ ఫ్రంట్ ఒక ప్రకటనలో గ్రీసులో ఎన్డీ ప్రభుత్వం ఇజ్రాయిల్‌తో తన బంధాన్ని పటిష్టం చేసుకోవడంపై తీవ్రంగా ఖండించింది. ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు గురువారం దేశంలో పర్యటనకు వస్తున్నందున ఆయనకు స్వాగతం పలకరాదని విజ్ఞప్తి చేసింది. పాలస్తీనాను దేశంగా గుర్తించాలని 2015లో గ్రీకు పార్లమెంట్ తీసుకున్న నిర్ణయాన్ని తక్షణం అమలుచేయాలని ఆ ప్రకటన నెతన్యాహుకు, ఎన్డీ ప్రభుత్వాన్ని డిమాండు చేసింది.

తాలిబన్ల దాడిలో 8 మంది మృతి

కాబూల్ : ఆఫ్ఘనిస్థాన్ ఉత్తర ప్రాంతంలోని బాల్క్ రాష్ట్రం పోలీస్ చెక్‌పాయింట్‌పై తాలిబన్ టెర్రరిస్టులు జరిపిన దాడిలో 8 మంది పోలీ సులు మరణించగా, మరో ముగ్గురు గాయపడి నట్టు బాల్క్ పోలీసు అధికారి అజ్మల్ ఫయజ్ స్పుట్నిక్ వార్తాసంస్థకు బుధవారం తెలియ జేశారు. టెర్రరిస్టుల గ్రూపు చెక్‌పోస్టుపై దాడి జరిపి దానిని తమ స్వాధీనంలోకి తీసుకున్నారు. మంగళవారం రాత్రి పొద్దుపోయిన తర్వాత ఈ దాడి జరిగింది. ఈ దాడిపై తాలిబన్లు స్పందించ వలసి ఉంది.

యార్క్ సిటీలో ప్రైవేటు కార్లు నిషేధం

లండన్ : ప్రైవేటు కార్లను పూర్తిగా నిషేధించే ప్రపంచంలోని తొలి నగరంగా బ్రిటన్‌లోని యార్క్ సిటీ నిలవనుంది. బస్సులు, దివ్యాంగులను తీసుకెళ్లే వాహనాలు మినహా అన్ని ప్రైవేటు వాహనాలను నిషేధించాలని యార్క్ మున్సిపల్ కార్పొరేషన్ నిర్ణయించింది. ఈ నిషేధం నగరం చుట్టూ నిర్మించిన గోడల పరిధి వరకు వర్తిస్తుందని అధికారులు తెలిపారు. ప్రజా రవాణాను ప్రోత్సహించడంలో భాగంగా పెట్రోలు, డీజిల్ కార్లే కాకుండా ఎలక్ట్రిక్, హైబ్రిడ్ కార్లను కూడా నిషేధించే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఏటా 70 లక్షల మంది పర్యాటకులు వచ్చే ఈ నగరంలో కాలుష్యం అధికం. నగరంలోని 12 ప్రాంతాల్లో కాలుష్య ప్రమాణాలు భారీగా పడిపోయిన నేపథ్యంలో 2030 నాటికల్లా కర్బన ఉద్గారాలను జీరో స్థాయికి తేవాలని కార్పొరేషన్ లక్ష్యంగా పెట్టుకొంది. అందులో భాగంగా సంపూర్ణ కార్ల నిషేధానికి పూనుకుంది. 2021 నాటికి డీజిల్ కార్లను నిషేధించాలని బ్రిటన్‌లోని బ్రిస్టల్ నగరం నిర్ణయించింది.

చైనాతో 15న వాణిజ్య ఒప్పందం

స్వాగతించిన చైనా నేత జిన్‌పింగ్



వాషింగ్టన్ : చైనాతో ఈనెల 15వ తేదీన ప్రథమ దశ వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకోనున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మంగళవారం తెలియజేశారు. ఈ ఒప్పందం కుదిరితే రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు కొంతమేర సడలిపోయే అవకాశం ఉంది. ఈ ఒప్పందం పై సంతకాలు వైట్‌హౌస్‌లో జరుగుతాయని ట్రంప్ ట్వీట్ చేశారు. చైనా నుంచి ఉన్నత స్థాయి ప్రతినిధులు హాజరవుతారని ఆయన పేర్కొన్నారు. వాణిజ్య చర్చలను కొనసాగించేందుకు రానున్న నెలల్లో తాను చైనాలో పర్యటిస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ ఒప్పందం రెండు దేశాలకే గాక, అనేక దేశాలకు ప్రయోజనం కల్పిస్తుందని చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ గతంలోనే వ్యాఖ్యానించారు. సమానత్వం, పరస్పర గౌరవం ఆధారంగానే ప్రథమ దశ ఒప్పందం జరుగుతుందని జిన్‌పింగ్ తెలిపారు. జరగనున్న ఒప్పందంలో సాంకేతికత బదిలీ, మేధో సంపత్తి హక్కులు, వాణిజ్య విస్తరణ, వివాదాల పరిష్కారానికి యంత్రాంగాల ఏర్పాటు తదితర అంశాలు ఉంటాయి. ప్రస్తుతం అమలు చేస్తున్న అదనపు సుంకాలను ఉపసంహరించాలని చైనా కోరింది. ఏడాదికిపైగా రెండు దేశాల మధ్య వాణిజ్య ఘర్షణ జరుగుతూ ఉన్నది. ఒప్పందం ముసాయిదా పత్రంలోని అంశాలను ట్రంప్ వెల్లడించలేదు.

ఇరాన్‌పై మళ్లీ బెదిరింపులు : ఇరాక్‌లోని అమెరికా రాయబార కార్యాలయంపై వందలాది మంది ప్రజలు దాడి జరిపి కార్యాలయం ఆవరణలో ఆస్తినష్టం కలిగించారు. దీనిపై ఆగ్రహం చెందిన ట్రంప్ ఈ దాడివెనుక ఇరాన్ ఉన్నదని ఆరోపిస్తూ ఆదేశం భారీ మూల్యం చెల్లించక తప్పదని మరోసారి బెదిరించారు. పశ్చిమాసియాకు త్వరలో 750 మంది సైన్యాన్ని పంపనున్నట్లు తెలిపారు. అయితే ఇరాన్‌తో యుద్ధం జరుగుతుందని తాను భావించడం లేదని చెప్పారు. అణు నిరాయుధీకరణపై కిమ్ ఇచ్చిన మాటను నిలుపుకుంటారని తాను భావిస్తున్నట్లు ట్రంప్ చెప్పారు. అమెరికా రెండు రోజుల క్రితం ఇరాక్‌పైన దాడి జరిపి దాదాపు 30 మంది మృతికి కారణమైంది. ఈ దాడికి నిరసనగా అమెరికా రాయబార కార్యాలయం ఎదుట వందలాది మంది ప్రదర్శన జరిపి సెక్యూరిటీ జోన్‌లోకి ప్రవేశించి దాడి చేశారు. బాగ్దాద్‌లోని రాయబార కార్యాలయం భద్రత కోసమే అదనపు బలగాలను తరలిస్తున్నారు.

అణు పరీక్షలపై నిషేధం లేదు : కిమ్



సియోల్ : అణు పరీక్షలపైన, దీర్ఘ రేంజ్ మిస్సిలీలపైన తాము విధించుకున్న నిషేధాన్ని ఇకపై పాటించబోమని, త్వరలో 'నూతన వ్యూహాత్మక ఆయుధాన్ని' ప్రయోగిస్తామని ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జాంగ్ ఉన్ ప్రకటించారు. అమెరికా తమపైన శత్రు విధానాన్ని విరమించుకోకపోతే అణ్వాయుధాలను ఉత్పత్తి చేస్తామని ఉ.కొరియా స్పష్టం చేసింది. వర్కర్స్ పార్టీ సెంట్రల్ కమిటీ ప్లీనరీ సమావేశంలో కిమ్ ఈ అంశాలను వెల్లడించినట్టు ప్రభుత్వ మీడియా కేసీఎన్ఏ తెలిపింది. అమెరికా తన సొంతం ప్రయోజనాల కోసం నిలిచిపోయిన చర్చలను పునరుద్ధరించడంలేదని కిమ్ విమర్శించారు. అమెరికా వైఖరిపైనే అణ్వాయుధాలు ఉత్పత్తి చేయాలా లేదా అనే అంశం ఆధారపడి ఉంటుందని బుధవారం కేసీఎన్ఏ వెల్లడించింది. సానుకూలమైన, సాహసోపేతమైన చర్యలు చేపట్టాలని కిమ్ కోరారు. దేశ భద్రతకు మరిన్ని చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. 2018 జూన్ తర్వాత అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మూడుసార్లు కిమ్‌తో భేటీ అయ్యారు. ఆతర్వాత చర్చలు కొనసాగిస్తానని వాగ్దానం చేసిన ట్రంప్ తన మాట నిలుపుకోలేదు. గత ఫిబ్రవరిలో మూడోసారి వియత్నాం రాజధాని హానోయ్‌లో జరిగిన భేటీ అర్ధంతరంగా ముగిసింది. ఆ తర్వాత చర్చలను పునరుద్ధరించకపోవడంతో ఉ.కొరియా పలు అణ్వాయుధాలను పరీక్షించింది.

క్యూబా విప్లవానికి జేజేలు

క్యూబా విప్లవ 61వ వార్షికోత్సవం సందర్భంగా కిమ్ పుష్పాలను సమర్పించి జైజేలు పలికారని కేసీఎన్ఏ తెలిపింది. విప్లవ వీరుడు ఎర్నెస్టో చె-గువేరా 1960 డిసెంబర్‌లో ఉత్తర కొరియాను సందర్శించారు. ఈ సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ 60వ వార్షికోత్సవాన్ని ఈ ఏడాది ఉత్తర కొరియా నిర్వహించనున్నది.

రైతులతో తక్షణమే చర్చలు

(మొదటిపేజీ తరువాయి)

సంవత్సర ప్రారంభం రోజునా వేలాదిమంది రైతులు రోడ్డెక్కి ఆందోళనలు చేపడుతున్నా ప్రభుత్వం పట్టించుకోపోవడం బాధాకరం. ఈ విధంగా రైతులు ఘోషించడం రాష్ట్రానికి మంచిది కాదు. అమరావతిని రాజధానిగా గత ప్రభుత్వం అసెంబ్లీలో ప్రకటించినప్పుడు ప్రతిపక్ష నేతగా ఉన్న మీరు అంగీకారం తెలిపారు. ఆనాడు కమ్యూనిస్టులుగా మేము రాజధాని కోసం అన్ని వేల ఎకరాలు అవసరం లేదని చెప్పినప్పటికీ మీరు 30 వేల ఎకరాలు అవసరమని అన్నారు. రాజధాని కోసం అమరావతి ప్రాంతంలో ఇప్పటికే 9 వేల కోట్ల రూపాయలు వెచ్చించారు. ఇప్పుడు మీరు రాజధానిని మారుస్తామని ప్రకటించి గందరగోళం సృష్టించారు. ఇది సరైన వైఖరికాదు. వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ, ప్రకాశం జిల్లాలలో పలు అభివృద్ధి పనులు చేపట్టడం ద్వారా ఆయా ప్రాంతాలను అభివృద్ధి చేయండి. ముఖ్యంగా రాయలసీమ జిల్లాలకు సక్రమంగా సాగునీరు, తాగునీరు అందిస్తే ఆ ప్రాంతం అభివృద్ధి చెందుతుంది. ప్రకాశం జిల్లాలో రామాయపట్నం పోర్టు, దొనకొండలో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేయడం వల్ల వలసలు ఆపడానికి, ఆ ప్రాంత అభివృద్ధికి అవకాశముంది. వెనుకబడిన ఉత్తరాంధ్ర ప్రాంతంలో ప్రత్యేకించి శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలలో వలసల నివారణకు పలు అభివృద్ధి కార్యక్రమాలపై కేంద్రీకరణ చేయాలి' అని రామకృష్ణ సూచించారు. 'ముఖ్యమంత్రిగా మీరు అమరావతి రాజధాని ప్రాంత రైతులతో చర్చించి, వారి ఆందోళన విరమింపచేయాలి. అమరావతిని రాజధానిగా కొనసాగించేందుకు, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించడానికి తక్షణమే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలి' అని రామకృష్ణ కోరారు.

20లోనూ అంతే..

- మొదటి ఆరు మాసాలు అత్యంత కఠినం
- మోడీ సర్కారు ఆర్థిక విధానాలే కారణమన్న నిపుణులు

న్యూఢిల్లీ : దేశ ఆర్థిక వ్యవస్థ ఆందోళన కలిగిస్తోంది. గడచిన ఏడాది ఆర్థిక మందగమనం దేశాన్ని కుదిపేసింది. అదేసమయంలో 2020లోనూ ఈ పరిస్థితిలో పెద్దగా మార్పేమీ ఉండబోదని ఆర్థిక నిపుణులు ముందుగానే హెచ్చరిస్తున్నారు. నరేంద్రమోడీ సర్కారు తీసుకుంటున్న ప్రజావ్యతిరేక ఆర్థిక విధానాలే ఇందుకు ప్రధాన కారణంగా అటు రాజకీయ పార్టీలు, ఇటు నిపుణులు విమర్శిస్తున్నారు. ప్రధాని నరేంద్రమోడీ పాలనపై పూర్తిగా పట్టుకోల్పోయారని, కేవలం రాజకీయంపైనే దృష్టి కేంద్రీకరించడంతో ఆర్థిక వ్యవస్థ పతనావస్థకు చేరుకుంటుందన్న విమర్శలు వస్తున్నాయి. 2020లోనూ భారత ఆర్థిక వ్యవస్థలో ఆశించిన ఫలితాలు వచ్చే అవకాశాలు కనిపించడం లేదని ఆర్థిక నిపుణులు స్పష్టంచేస్తున్నారు. మొదటి ఆరు మాసాలైతే మరింత కఠినంగా ఉంటుందని అభిప్రాయపడుతున్నారు. ఇందుకు సంబంధించి జాతీయ, అంతర్జాతీయ ద్రవ్య సంస్థలు భారత వృద్ధిరేటును క్రమంగా తగ్గిస్తుండటం ఆందోళన కలిగిస్తున్నది. కానీ కేంద్రం ఈ వాదనలను కొట్టిపారేస్తోంది. ఆర్థిక పరిస్థితి గురించి తెలిసినప్పటికీ మోడీ సర్కారు మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తోంది. ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మూడో త్రైమాసికంలో భారత జీడీపీ ఆరున్నరేళ్ల కనిష్టానికి (4.5 శాతం) పడిపోయింది. తాజా పరిస్థితులతో అంతకుముందు అంచనా వేసిన గణాంకాలను అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐఎంఎఫ్), ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు (ఏడీబీ), డీబీఎస్, మూడీస్ వంటి సంస్థలు సవరిస్తున్నాయి.

2019 ఫిబ్రవరి నుంచి దేశంలో మందగమనం కొనసాగుతోంది. సాధారణ ఎన్నికల అవసరార్థం మోడీ సర్కారు దానికి సంబంధించిన వార్తలను దాచి ఉంచింది. అయితే జూన్ నుంచి ఇది తీవ్రతరమైంది. ఆటోమొబైల్, నిత్యావసర వస్తువులు (ఎఫ్ఎంసీజీ), రియల్ ఎస్టేట్‌తో పాటు పలు కీలక రంగాలలో ఉద్యోగాలు ఊడిపోయాయి. దేశంలో మాంద్యమే లేదని ఎన్డీయే సర్కారు బుకాయిస్తోంది. మరోవైపు స్వయంగా ప్రధాని మాజీ ఆర్థిక సలహాదారు అరవింద్ సుబ్రమణియన్ సైతం భారత్‌లో తీవ్ర ఆర్థిక మందగమనం ఉన్నదని ఇటీవలే విస్పష్ట ప్రకటన చేశారు. భారత ప్రస్తుత ఆర్థిక వ్యవస్థపై డిసెంబరు 24న ఐఎంఎఫ్ స్పందిస్తూ.. ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల నుంచి గట్టెక్కకపోతే రానున్న రోజుల్లో భారత్‌కు కష్టాలు తప్పవని హెచ్చరించింది. 2019-20కు సంబంధించి వృద్ధిరేటు 6.1 శాతం కంటే మించదని అంచనా వేసింది. మూడీస్ గతంలో అంచనా వేసిన వృద్ధిరేటును 5.8 శాతం నుంచి 4.9 శాతానికి తగ్గించింది. ఏడీబీ సైతం 6.5 శాతం నుంచి 5.1 శాతానికి మించదని గణాంకాలను సవరించింది. డీబీఎస్ బ్యాంకు సైతం గతంలో అంచనా వేసిన 5.5 శాతం నుంచి 5 శాతానికి తగ్గించింది. దీంతో వచ్చే ఏడాదిలోనూ ప్రజలకు కష్టాలు తప్పేలా లేవు. ఓవైపు దేశంలో నిరుద్యోగం పెరిగిపోతున్నా మోడీ సర్కారు పట్టించుకోవడం లేదు. దేశంలో నిరుద్యోగిత రేటు నలభై ఐదేళ్ల గరిష్టానికి చేరుకున్నది. గ్రామీణ భారతంలో పంటలకు గిట్టుబాటు ధరలు లేవు. రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. మోడీ సర్కారు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో గ్రామీణ భారతం అస్తవ్యస్తమైందని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు.

సహకరించాలి

(మొదటిపేజీ తరువాయి)

కోరారు. "ఎన్నికైన పార్లమెంట్, ఎన్నికైన అసెంబ్లీలు వున్న దేశం భారత్ అని ప్రతి ఒక్కరూ అవగాహన చేసుకోవాలి. రాష్ట్రాలు, కేంద్రం మధ్య తప్పనిసరిగా తగిన సహకారం ఉండాలి. ఎప్పుడైనా ఇటువంటి చట్టాలు తీసుకువస్తే రాష్ట్ర ప్రభుత్వాలు ఆమోదం తెలపాలి. కానీ, అనేక రాష్ట్ర ప్రభుత్వాలు భిన్నాభిప్రాయాలు వ్యక్తంచేస్తున్నాయి" అని రాజా ఆ ప్రకటనలో పేర్కొన్నారు. కేరళ అసెంబ్లీ సీఏఏకు వ్యతిరేకంగా తీర్మానాన్ని ఆమోదించడంపై ఆయన పై విధంగా స్పందించారు. "కేంద్రంతో రాష్ట్రాలు విభేదించినప్పుడు కేంద్రం రాష్ట్రాల డిమాండ్లను వినాలి. బలమైన రాష్ట్రం, బలహీన రాష్ట్రాలు అన్న వాదన ఇక్కడ పనిచేయదు. బలమైన కేంద్రం, బలమైన రాష్ట్రం మనకు అవసరం. రాష్ట్రాల అభిప్రాయాలను వినేందుకు కేంద్రం సంసిద్ధంకావాలి" అని రాజా అన్నారు. సీఏఏను వ్యతిరేకిస్తూ కేరళ అసెంబ్లీ చేసిన తీర్మానం పార్లమెంట్ హక్కులను ఉల్లంఘించడమేనని బీజేపీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు చేసిన వ్యాఖ్యలపై రాజా స్పందన కోరగా, "జీవీఎల్ నరసింహారావు ఏమి చెప్పారో నాకు తెలియదు. పార్లమెంట్ హక్కుల గురించి ఆయన మాట్లాడివుంటే, రాష్ట్ర శాసనసభ హక్కులను ఎవరు ప్రశ్నించగలరు" అని నిలదీశారు. "సీఏఏ వివాదాస్పద అంశంగా మారింది, ఇది రాజ్యాంగ విరుద్ధం" అని అన్నారు. సీఏఏని ఉపసంహరించుకోవాలని కేంద్రాన్ని కోరుతూ కేరళ అసెంబ్లీ మంగళవారం తీర్మానాన్ని ఆమోదించిన తరువాత జీవీఎల్ నరసింహారావు రాజ్యసభ చైర్మన్ ఎం. వెంకయ్యనాయుడుకు ఒక పిటిషన్‌ను అందజేశారు. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌పై సభాహక్కుల ఉల్లంఘన, ధిక్కార చర్యలు తీసుకోవాలని ఆ పిటిషన్‌లో కోరారు.

రైల్వేచార్జీల పెంపును ఉపసంహరించాలి

రైల్వే చార్జీలను పెంచుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సీపీఐ తీవ్రంగా వ్యతిరేకించింది. పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశపెట్టడానికి కొద్ది రోజుల ముందు ఈ పెంపుదల తగదని బుధవారం ఇక్కడ విడుదల చేసిన ప్రకటనలో సీపీఐ జాతీయ కార్యదర్శివర్గం పేర్కొన్నది. ధరల పెరుగుదల నుంచి బడ్జెట్‌ను వేరుచేయడం అనారోగ్యకర చర్యగా అభివర్ణించింది. ఈ చర్య కొత్త ప్రైవేట్ రైళ్ల నిర్వాహకులకు సహాయపడుతుందని విమర్శించింది. చార్జీల పెంపుదలను వెనుకకు తీసుకోవాలనీ, ఈ నిర్ణయాన్ని పునసమీక్షించాలని సీపీఐ డిమాండు చేసింది.

చంద్రయాన్-3 (మొదటిపేజీ తరువాయి)

అన్ని పనులు సాఫీగా సాగుతున్నాయని అన్నారు. చంద్రయాన్-3లో ప్రొపల్షన్ మాడ్యులర్‌తో కూడిన ల్యాండర్, రోవర్ ఉంటాయని తెలిపారు. ఈ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం లభించిందని, గగన్‌యాన్, చంద్రయాన్-3 ప్రాజెక్టులతో కొత్త సంవత్సరం ఇస్రో చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోతుందని ఆయన అన్నారు. చంద్రయాన్-3 ప్రయోగం వచ్చే ఏడాదికి మారవచ్చని కూడా చెప్పారు. గగన్‌యాన్, చంద్రయాన్-3 పనులు ఏకకాలంలో జరుగుతుందని అన్నారు. చంద్రయాన్-3 ఆర్బిటర్ మిషన్ జీవితకాలం ఏడేళ్లని పేర్కొంటూ ఇది మూడవ చంద్రయాన్ మిషన్‌కు కూడా వినియోగిస్తామని వివరించారు. చంద్రయాన్-3 ప్రాజెక్టు వ్యయ అంచనా రూ.250 కోట్లు ఉంటుందన్నారు. తమిళనాడులోని ట్యుటికోరిన్‌లో రాబోయే ప్రయోగ వేదికపై శివన్ మాట్లాడుతూ 'శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి కాకుండా ట్యుటికోరిన్ జిల్లాలో రెండో అంతరిక్ష కేంద్రం కోసం భూసేకరణ ప్రారంభమయ్యిందని అన్నారు. ఈ ప్రాంతానికి ఎంచుకోవడానికి సంబంధించి మాట్లాడుతూ 'ఎస్ఎస్ఎల్‌వీ(స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్)కు ప్రత్యేకించి దక్షిణ దిశ ప్రయోగానికి ఇది మంచి ప్రయోజనకరం. తొలుత ఎస్ఎస్ఎల్‌వీ ప్రయోగానికి ఈ కేంద్రాన్ని వినియోగిస్తాం. భవిష్యత్తులో దీనిని భారీ ప్రయోగాలకు వినియోగించవచ్చు' అని తెలిపారు. భవిష్యత్తు మిషన్లను వివరిస్తూ '2020 కోసం 25 మిషన్లను ప్రణాళిక చేశాం' అని చెప్పారు. '2019లో ప్రణాళిక చేయబడిన, పని పూర్తికాని మిషన్లు ఈ ఏడాది మార్చిలో పూర్తవుతాయి' అని అన్నారు. చంద్రయాన్-2కి చెందిన విక్రమ్ ల్యాండర్‌లో ఏమి తప్పు జరిగిందని అడిగినప్పుడు, వేగం తగ్గింపు వైఫల్యం కారణంగా ఉందని, దానికి అంతర్గత కారణాల వల్లే అది జరిగినట్టు వివరించారు.

చంద్రయాన్-2 మిషన్ చంద్రుని ఉపరితలం పైకి దిగడానికి భారతదేశం చేసిన తొలి ప్రయత్నం. చంద్రుని ఉపరితల దక్షిణ ధ్రువంపై ల్యాండింగ్ చేయడానికి ఇస్రో ప్రణాళిక వేసింది. అయితే విక్రమ్ ల్యాండర్ చంద్రుని ఉపరితలాన్ని వేగంగా ఢీకొట్టింది. విక్రమ్ ల్యాండర్ వేగంగా దిగిన ప్రదేశాన్ని ఇటీవల గుర్తించిన చెన్నైకి చెందిన టెక్కీని శివన్ అభినందించారు. అయితే ల్యాండర్ వేగంగా ఢీకొట్టిన మాడ్యూల్ చిత్రాన్ని విడుదల చేయకూడదన్నది ఇస్రో విధానమని ఆయన స్పష్టం చేశారు. దేశానికి చెందిన తొలి మనుషుల అంతరిక్ష మిషన్ గగన్‌యాన్ గురించి ఇస్రో చైర్మన్ వివరిస్తూ మిషన్ కోసం నలుగురు వ్యోమగాములను గుర్తించామని, రష్యాలో ఈ నెల మూడవ వారం నుంచి వారికి శిక్షణ ప్రారంభమవుతుందని అన్నారు. భారత వైమానిక దళం నుంచి ఈ కార్యక్రమం కోసం ఈ నలుగురు వ్యోమగాములను ఎంపిక చేసినట్లు చెప్పారు. 'గగన్‌యాన్‌కు సంబంధించి 2019లో మంచి పురోగతి సాధించాం. ఇప్పటికే అనేక రూపకల్పన పూర్తయ్యాయి. శిక్షణ కోసం నలుగురు వ్యోమగాములను గుర్తించాం. ఎంపిక ప్రక్రియ పూర్తయింది' అని శివన్ వివరించారు. భారతదేశం గగన్‌యాన్ మిషన్‌పై సహకారానికి రష్యా, ఫ్రాన్స్ దేశాలతో ఒప్పందాలు కుదుర్చుకుంది. 2018లో స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రతిష్టాత్మక గగన్‌యాన్ మిషన్‌ను ప్రకటించారు. కాగా 2020-21 సంవత్సరానికి బడ్జెట్‌లో కేంద్రం రూ.14 వేల కోట్లు కేటాయించాలని అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) కోరింది.

6 వరకు గడువు

(మొదటిపేజీ తరువాయి)

సకాలంలో ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోలేకపోయారు. దీంతో అనేక విజ్ఞప్తుల మేరకు నీట్ దరఖాస్తు గడువును పొడిగించినట్లు అధికారులు పేర్కొన్నారు. ఆన్‌లైన్ దరఖాస్తు సవరణలకు ఇప్పటికే ప్రకటించిన జనవరి 15 నుంచి 31 వరకు ఉంటుందని తెలిపారు. కశ్మీర్ లోయ, లేహ్, కార్గిల్ అభ్యర్థులు ఆఫ్‌లైన్‌లో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్టీఏ) సూచించిన నోడల్ సెంటర్లలో తమ దరఖాస్తులు సమర్పించాల్సిందిగా అధికారులు పేర్కొన్నారు. ఫీజు చెల్లింపులో అదేవిధంగా ఆన్‌లైన్ అప్లికేషన్ సమర్పణలో ఏవైనా సమస్యలు తలెత్తితే ఎన్టీఏ హెల్ప్‌డెస్క్ 0120- 6895200కు సంప్రదించాల్సిందిగా సూచించారు.

బండ బాదుడు

(మొదటిపేజీ తరువాయి)

ఢిల్లీలో సబ్సిడీయేతర సిలెండర్ ధర రూ.714కు, ముంబైలో రూ.684కు చేరింది. గత డిసెంబరులో ఇదే సిలెండర్ ధర ఢిల్లీలో రూ.695గా, ముంబైలో 665గా ఉంది. కోల్‌కతాలో సిలెండర్ ధర రూ.21.5 చొప్పున పెరిగి రూ.747కు, చెన్నైలో రూ.20 పెరిగి రూ.734కు చేరింది. గత డిసెంబరులో 19 కిలోల నాన్ సబ్సిడీ సిలెండర్ ధర కూడా రూ.1241కి, ముంబైలో రూ.1,190కి చేరింది. గత ఆగస్టు నుంచి ఇప్పటివరకూ ఢిల్లీలో 14.2 కిలోగ్రాముల ఎల్‌పీజీ ధర రూ.138 పెరిగింది. ముంబైలో రూ.138 వరకూ పెరిగింది. గ్యాస్ ధరతో పాటు ఏటీఎఫ్ ధర కూడా పెరిగింది. ఏటీఎఫ్ ధర 2.6శాతం పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ఏవియేషన్ టర్బైన్ ఇంధనం కిలో లీటరుకు రూ.1637.25కు పెరిగింది. దీంతో ఏటీఎఫ్ కిలో లీటరు ఢిల్లీలో రూ.64,323.76కు చేరింది. వరుసగా రెండో నెలలోనూ ఏటీఎఫ్ ధరలు పెంచారు.

తుది దాకా పోరు

(మొదటిపేజీ తరువాయి)

వచ్చి, బస్సులో ఉండి పాలన సాగించి దేశంలోనే అత్యద్భుత రాజధాని ఏర్పాటు చేయాలని అమరావతి నిర్మాణం చేపట్టామని అన్నారు. మెజార్టీ ప్రజలు అమరావతి రాజధాని నిర్మాణం కోరుకుంటున్నారని అన్నారు. 13 జిల్లాల మధ్యలో ఉన్న అమరావతిలో రాజధాని అందరికి అనుకూలమని అన్నారు. 30 వేల ఎకరాల్లో రాజధాని నిర్మాణం చేయమని నాడు అన్న జగన్ నేడు మాట తప్పాడని విమర్శించారు. భూములు ఇచ్చిన రైతుల సంక్షేమానికి ప్రథమ ప్రాధాన్యత ఇచ్చి వారి సంక్షేమానికి చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. రైతుల కోసం పవన్ వస్తే అడ్డుకున్నారని, పవన్ అంటే భయమని, జగన్ పిరికివాడని ఎద్దేవా చేశారు. నాడు తాను కూడా అడ్డుపడి ఉంటే జగన్ పాదయాత్ర చేయగలిగే వాడా అని ప్రశ్నించారు. ఎన్నికల కోసం ముద్దులు పెట్టిన జగన్ నేడు పిడిగుద్దులు గుద్దుతున్నాడని ఎద్దేవా చేశారు. హైకోర్టు మార్చటం ఎవరి వల్ల కాదని కేంద్ర ప్రభుత్వ అనుమతితో ఇక్కడ ఏర్పాటు చేశామని చెప్పారు. ప్రపంచంలో మూడు రాజధానులు ఎక్కడైనా ఉన్నాయా అని ప్రశ్నించారు. సౌత్ ఆఫ్రికా వారు కూడా మూడు రాజధానులు వ్యతిరేకిస్తున్నారన్నారు. జీఎన్ రావు పనికిమాలిన ఆఫీసర్ అని, పోర్చుగల్ లో అవకతవకలకు పాల్పడ్డారని చెప్పారు. రాజధాని రైతులకు వ్యతిరేకంగా విశాఖ ప్రజలు ఎవరు రోడ్డు మీదకు రాలేదని అన్నారు. జగన్ ముఖ్యమంత్రిగా పనికిరాడని, అభివృద్ధి చేయటం చేతగాని దద్దమ్మ జగన్ అని తీవ్రస్థాయిలో దుయ్యబట్టారు. ఇంటి నుంచి సచివాలయానికి రావటానికి జగన్‌కి భయమని అన్నారు. లండన్ మ్యూజియంలో అమరావతికి సంబంధించిన విశేషాలు ఉన్నాయని అది అమరావతి చరిత్ర అని కొనియాడారు. అసైన్డ్ భూములు అమ్ముకునే హక్కులు రైతులకు కల్పించి వారిని కోటీశ్వర్లను చేశామని అన్నారు. వెయ్యి గజాల భూమిని అసైన్డ్ రైతులకు ఇచ్చామని, జగన్ కావాలనుకుంటే 4 వేలు గజాలు ఇవ్వొచ్చని సూచించారు. రైతులు కష్టాల్లో ఉన్నారు నేనూ వస్తానని నా భార్య భువనేశ్వరి వెంట వచ్చిందని తెలిపారు. రాష్ట్రాన్ని కాపాడుకునేంత వరకు విశ్రమించేది లేదని స్పష్టం చేశారు. అన్యాయంగా, అక్రమంగా వ్యవహరించే అధికారులను గుర్తుంచుకొంటానని అధికారం శాశ్వతం కాదని ప్రతిఒక్కరూ గుర్తుంచుకోవాలని అన్నారు. డీజీపీ వ్యవహార శైలి సైతం మార్చుకోవాలని హితవు పలికారు. నిధులు సమీకరించి రైతులు ఉద్యమాన్ని ముందుకు నడపాలని పిలుపునిచ్చారు. భువనేశ్వరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రయోజనాల కోసం అహర్నిశలు శ్రమించిన వ్యక్తి చంద్రబాబు అని కొనియాడారు. కుటుంబాన్ని సైతం పట్టించుకోకుండా రాష్ట్ర ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళ్లారని అన్నారు. రైతుల పోరాటానికి అండగా ఉంటామని చెప్పారు. చంద్రబాబు వెంట నందమూరి రామకృష్ణ, ఎంపీ కేశినేని నాని, పంచుమర్తి అనురాధ, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తదితరులు వున్నారు.



అవార నిర్భయ పరుగు

విశాలాంధ్ర బ్యూరో- అమరావతి : ఆడపిల్లలకు ఆత్మరక్షణ- మగపిల్లలకు ఆత్మ శిక్షణ నినాదంతో అవార ఆధ్వర్యంలో బుధవారం తెల్లవారుఝామున కృష్ణా నది ఇసుక తెన్నెల్లో 'నిర్భయ పరుగు' నిర్వహించారు. నూతన సంవత్సర చిమ్మచీకట్లు వీడకుండానే వందలాది మంది పిల్లలు, వారి తల్లిదండ్రులు, సంరక్షకులు కొవ్వొత్తులు వెలిగించి నిర్భయంగా కృష్ణా నది బొడ్డు ఇసుకలలో 6 కిలోమీటర్ల పొడవునా పరుగెత్తారు. పరుగెత్తలేనివారు నడిచారు. గత ఐదు సంవత్సరాలుగా ఏడాది చివరిలో అవారా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తోంది. దీనిలో భాగంగా ఈఏడాది 'నిర్భయ' పేరుతో పరుగు కార్యక్రమం చేపట్టారు. అయితే ఈ అవార నదీ కార్యక్రమంలో ఇంతమంది పాల్గొని, తర్వాత అల్పాహారం సేవించినప్పటికీ ఒక్క ప్లాస్టిక్ అవశేషం లేకుండా లేకుండా నదీ ప్రాంతాన్ని శుభ్రంగా ఉంచడం విశేషం. మా పిల్లల చేయి పట్టి నడవగలగటం ఎంత ఆనందదాయకమో, నూతన సంవత్సరాన్ని ఆహ్లాదకర, కాలుష్యరహిత పరిసరాలలో మొదలెట్టగలగటం మా అందరి మహా అదృష్టమని పర్యావరణవేత్త, అవార వ్యవస్థాపకుడు ప్రొఫెసర్ అజయ్ కాట్రగడ్డ తెలిపారు.



ఆర్టీసీ విలీనం చరిత్రాత్మకం

'థాంక్యూ సీఎం' కార్యక్రమంలో వక్తలు

విశాలాంధ్ర బ్యూరో - అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఏపీఎస్ఆర్టీసీ)ని ప్రభుత్వంలో విలీనం చేయడం చరిత్రాత్మకమని మంత్రులు సహా పలువురు నాయకులు కొనియాడారు. జనవరి 1వ తేదీ నుంచి ప్రజారవాణా శాఖగా అవతరించిన నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా సీఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలియచేస్తూ 'థాంక్స్ సీఎం' పేరుతో సభలు, సమావేశాలను నిర్వహించారు. విజయవాడలో జరిగిన కార్యక్రమంలో మంత్రులు పేర్ని వెంకట్రామయ్య (నాని), వెలంపల్లి శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఎమ్మెల్యేలు మల్లాది విష్ణు, రక్షణనిధి, జగన్మోహనరావు, ఆర్టీసీ ఎండీ ఎంటీ కృష్ణబాబు, వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ నేత పి.గౌతంరెడ్డి తదితరులు ప్రసంగించారు. నాయకులు మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగుల గుండెల్లో సీఎం జగన్ చిరస్థాయిగా నిలిచిపోతారని కొనియాడారు. చంద్రబాబు ఆర్టీసీని అన్ని రకాలుగా నాశనం చేశారని విమర్శించారు. ప్రైవేటు బస్సుల ఆగడాలను కట్టడి చేస్తే సంస్థ మరింత పురోభివృద్ధి సాధించగలదన్న అభిప్రాయాలను పలువురు వ్యక్తం చేశారు. ఎండీ కృష్ణబాబు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేసిన మొదటి రాష్ట్రం ఏపీనే అన్నారు. ఈ విలీనం దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచేలా ఉద్యోగులు కృషి చేయాలన్నారు.

ప్రత్యేక రైళ్లు ఎడాపెడా..!

రెండ్రోజుల్లో 259 రైళ్ల ప్రకటన

కొనసాగుతున్న సంక్రాంతి రద్దీ

సామాన్యుల కోసం జన్‌సాధారణ్ రైళ్లు

విశాలాంధ్ర బ్యూరో - అమరావతి : సంక్రాంతి పండగ సందర్భంగా రైల్వే శాఖ ప్రత్యేక రైళ్లను ఎడాపెడా ప్రకటిస్తోంది. కేవలం మంగళ, బుధవారాల్లోనే మొత్తం 259 ప్రత్యేక రైళ్లను దక్షిణ మధ్య రైల్వే ప్రకటించిందంటే ప్రయాణీకుల రద్దీ ఏ మేరకు ఉందో అర్థమవుతోంది. రోజువారీ రైళ్లే కాకుండా బైవీక్లీ, ట్రైవీక్లీ, వీక్లీ.. రైళ్లలో స్లీపర్ క్లాస్ మొదలుకుని ఏసీ చైర్ కార్, త్రీటైర్, టూటైర్, ఫస్ట్ ఏసీ బెర్తులన్నీ ఎప్పుడో నిండిపోయాయి. రైళ్లలో 120 రోజుల ముందే రిజర్వేషన్ చేసుకునే సదుపాయం ఉండడంతో పండగ సెలవుల క్యాలెండర్ ప్రకారం అనేక మంది తమ సొంత ఊళ్లకు కుటుంబాలతో వెళ్లేందుకు ప్రణాళిక బద్ధంగా టికెట్లను రిజర్వ్ చేసుకున్నారు. అయితే ముందే సెలవులు దొరకని వారి సౌలభ్యం కోసం రైల్వే శాఖ డిసెంబరు నెల నుంచే వివిధ మార్గాల్లో సువిధ, ఏసీ, జన్‌సాధారణ్ పేరుతో ప్రత్యేక రైళ్లను నడిపేందుకు చర్యలు చేపట్టింది. మరోవైపు కేరళలోని శబరిమలై అయ్యప్పను దర్శించుకునేందుకు కూడా పలు ప్రాంతాల నుంచి ప్రత్యేక రైళ్లను ప్రకటించింది. తెలంగాణ రాజధాని హైదరాబాద్ పరంగా సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడ, లింగంపల్లితోపాటు ఇతర రాష్ట్రాలోని ప్రధాన నగరాలు, పట్టణాల నుంచి ఏపీ, తమిళనాడు, కర్ణాటక, కేరళ, ఒడిశా, పశ్చిమ బెంగాల్, ఈశాన్య రాష్ట్రాలకు పదుల సంఖ్యలో ప్రత్యేక రైళ్లను ప్రకటించింది. వీటిలో దూర ప్రాంత రైళ్లు కూడా ఉన్నాయి. జబల్‌పూర్-తిరునల్వేలి, చెన్నై సెంట్రల్-గౌహతి మధ్య 42 సర్వీసులను నడుపుతోంది. అలాగే దేశంలోని రైల్వే జంక్షన్లలో రెండో అతిపెద్ద జంక్షన్‌గా పేరొందిన విజయవాడ మీదుగా పెద్ద సంఖ్యలో రైళ్లను ప్రకటించింది. ప్లాట్‌ఫారాల కొరత కారణంగా పలు రైళ్లను విజయవాడకు సమీపంలోని రాయనపాడు వద్ద నిలుపుదల చేస్తోంది. ఇక రిజర్వేషన్ లేని ప్రయాణీకుల సౌకర్యార్థం ఈనెల 10వ తేదీ నుంచి 20 వరకూ గుంటూరు మీదుగా సికింద్రాబాద్-విజయవాడ, విజయవాడ-హైదరాబాద్ మధ్య 22 జనసాధారణ్ ప్రత్యేక రైళ్లను ప్రకటించడం పట్ల హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. సాధారణ చార్జీలతో ప్రయాణించేందుకు వీలుగా అన్నీ అన్-రిజర్వ్‌డ్ కోచ్‌లతోనే జన్‌సాధారణ్ రైళ్లను నడపడం గమనార్హం. రిజర్వేషన్ లభించని వారికి, అప్పటికప్పుడు బయలుదేరే వారికి ఈ రైళ్లు ఎంతో ఉపయుక్తంగా ఉండగలవని అధికారులు స్పష్టం చేస్తున్నారు.



రోజువారీ రైళ్లలో బెర్తులు, సీట్లు ఫుల్

సంక్రాంతి పండగకు రెండు, మూడ్రోజులు అటు, ఇటుగా దాదాపు ఏ రైలులోనూ రిజర్వేషన్ లభించని పరిస్థితి. రోజువారీగా నడిచే అనేక రైళ్లతోపాటు పలు వీక్లీ రైళ్లలో బెర్తులు, సీట్లకు వెయిటింగ్ లిస్ట్ కొనసాగుతోంది. పగటి వేళల్లో నడిచే జన్మభూమి, శాతవాహన, రత్నాచల్, పినాకినీ ఇంటర్ సిటీ రైళ్లలోని ఏసీ, సెకండ్ సిట్టింగ్ క్లాస్‌లలో సీట్లు నిండిపోయాయి. అలాగే గోదావరి, గౌతమి, ఫలక్‌నుమా, మచిలీపట్నం, నరసాపూర్, కొండవీడు, తిరుమల, ధర్మవరం, ప్రశాంతి, మెయిల్, కోరమండల్, సంఘమిత్ర, సర్కార్, పద్మావతి, చార్మినార్, నారాయణాద్రి, రాయలసీమ.. ఇలా అనేక రైళ్లలో ఆయా తరగతుల్లో బెర్తులు ఎప్పుడో నిండిపోయినట్లు ప్రయాణీకులు చెబుతున్నారు. కొన్ని రైళ్లలో 120 నుంచి 150 వరకూ వెయిటింగ్ లిస్ట్ ఉండగా, ముఖ్యమైన కొన్ని రైళ్లలో అసలు రిజర్వేషన్ టికెట్ కూడా రాకుండా 'నో రూమ్' అని వస్తోందని ఆన్‌లైన్ టికెట్లను బుక్ చేసే వారు పేర్కొంటున్నారు. అయితే రైల్వే శాఖ ప్రకటించే ప్రత్యేక రైళ్లలో రిజర్వేషన్ కోసం యత్నిస్తే మొదట ఆ రైలు నంబరు కనిపించదని, తీరా ఒకట్రెండు రోజుల తర్వాత బెర్తులన్నీ నిండిపోయినట్లుగా వెబ్‌సైట్ చూపుతుందనే ఆరోపణలు వస్తున్నాయి.

వర్గీకరణ కోసం ప్రాణ త్యాగం : మాణిక్యరావు

విశాలాంధ్ర బ్యూరో - అమరావతి: ఎస్సీ వర్గీకరణ కోసం ప్రాణ త్యాగం చేస్తామని ఎమ్మార్పీఎస్ మాజీ జాతీయ అధ్యక్షుడు పిల్లి మాణిక్యరావు తెలిపారు. మేరకు బుధవారం ప్రకటన చేశారు. కొత్త ఏడాది తొలి కేబినెట్ భేటీలో రాజధానితో పాటు వర్గీకరణపై నిర్ణయం తీసుకోవాలని ఆయన డిమాండు చేశారు. మాదిగల ఆకాంక్షలను నెరవేర్చే విధంగా నిర్ణయం ఉండాలని, కమిటీల పేరుతో కాలయాపన చేస్తే సహించేది లేదన్నారు. వైసీపీ ప్లీనరీ సమావేశంలో వర్గీకరణపై తీర్మానం చేసి తీరా ఈ విషయాన్ని పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఎస్సీ వర్గీకరణే మాదిగ జాతికి సర్వస్వమని ఆయన పేర్కొన్నారు. విద్య, ఉద్యోగ రంగాలతోపాటు ఆర్థిక, సామాజిక ఉన్నతి కేవలం వర్గీకరణతో సాధ్యమన్న విషయాన్ని గతంలోనే జగన్ అంగీకరించారన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత పట్టించుకోకపోవడం దళిత జాతిని అవమానించడమే అవుతుందన్నారు. అధికారం చేపట్టినప్పటి నుంచి జగన్ మోసపూరితంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. మంత్రివర్గ సమావేశంలో వర్గీకరణపై నిర్ణయం తీసుకోకపోతే భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని మాణిక్యరావు స్పష్టం చేశారు.

తిరుపతి-నరసాపూర్ మధ్య 76 ప్రత్యేక రైళ్లు

విశాలాంధ్ర బ్యూరో - అమరావతి: ప్రయాణీకుల రద్దీ దృష్ట్యా తిరుపతి- నరసాపూర్- తిరుపతి మధ్య 76 ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ముఖ్య ప్రజా సంబంధాల అధికారి సిహెచ్ రాకేష్ తెలిపారు. నెంబరు 07432 తిరుపతి- నరసాపూర్ ప్రత్యేక రైలు జనవరి నుంచి మార్చి వరకూ ప్రతి ఆది, మంగళ, గురువారాల్లో) తిరుపతిలో సాయంత్రం 06.50 గంటలకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 05.40 గంటలకు నరసాపూర్ చేరుతుంది. తిరుగు ప్రయాణంలో నెంబరు 07431 నరసాపూర్-తిరుపతి ప్రత్యేక రైలు జనవరి నుంచి మార్చి వరకూ ప్రతి సోమ, బుధ, శుక్రవారాల్లో రాత్రి 10.00 గంటలకు నరసాపూర్‌లో బయలుదేరి మరుసటి రోజు ఉదయం 08.45 గంటలకు తిరుపతి చేరుతుంది. ఈ రైలు మార్గమధ్యలో రేణిగుంట, శ్రీకాళహస్తి, గూడూరు, నెల్లూరు, ఒంగోలు, తెనాలి, విజయవాడ, గుడివాడ, కైకలూరు, ఆకివీడు, భీమవరం టౌన్, భీమవరం జంక్షన్, వీరవాసరం, పాలకొల్లు స్టేషన్లలో ఆగుతుంది. ఈరైలుకు స్లీపర్, జనరల్ క్లాస్ బోగీలుంటాయి.

6న అమ్మ నాన్న గురువు శతకపద్యార్చన

తానా-శత శతక కవి చిగురుమళ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహణ

విశాలాంధ్ర బ్యూరో - అమరావతి : తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా ఆధ్వర్యాన ఈనెల 6వ తేదీన న్యూయార్కు నగరంలో అమ్మ-నాన్న-గురువు శతక పద్యార్చన కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు శత శతక కవి చిగురుమళ్ల శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ఉన్న లక్షలాది మంది విద్యార్థులు వివిధ ప్రాంతాల్లో శతక పద్యాలను కంఠస్థం చేసి ఎవరి పాఠశాలలో వారు సామూహిక గానం చేసే బృహత్ కార్యక్రమమన్నారు. తానా అధ్యక్షులు తాళ్లూరి జయశేఖర్ న్యూయార్క్‌లో 6వ తేదీ ఉదయం 9.09 నిముషాలకు ఈ కార్యక్రమాన్ని ప్రారం భిస్తారని తెలిపారు. అమ్మా నాన్న గురువులపై ప్రేమ, అభిమానం, గౌరవం పెరిగే విధంగా తాను రచించిన అమ్మ, నాన్న, గురువు శతకాలలోని పద్యాలను ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది మంది బాలబాలికలు కంఠస్థం చేసి సామూహిక గానం చేయబోతుండడం తనకు ఆనందం కలిగిస్తుందన్నారు. ఇంత బృహత్తరమైన, మహత్తరమైన కార్యాన్ని తలపెట్టిన వారిని అభినందించాలని, ప్రస్తుత అధ్యక్షులు తాళ్లూరి జయశేఖర్‌కు తెలుగు భాష, మానవీయ విలువల పట్ల ఉన్న అనురక్తికి ఈ కార్యక్రమం అద్దం పడుతుందన్నారు. తెలుగు సాహితీ చరిత్రలో ఇది ఒక అపూర్వమైన ఘట్టంగా అభివర్ణించారు. మాతృదేవోభవ, పితృదేవో భవ, ఆచార్యదేవోభవ' అనే మన సంస్కృతీ మూలాలను భావి తరాలకు అందించగల అక్షర యజ్ఞం ఈ కార్యక్రమం అన్నారు. అమ్మ నాన్న గురువు యొక్క గొప్ప తనాన్ని నేటి తరానికి అత్యవసరంగా తెలియచెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రస్తుత రోజుల్లో మనం పిల్లలకు కనీస అవసరాలు, సౌకర్యాలు, విలాసాలు కల్పిం చడం కోసం ఆరాటపడుతున్నాం. కానీ కనీస విలువలు నేర్పిం చడంలో విఫలం అవుతున్నాం. ప్రత్యక్ష దైవమైన అమ్మ నిరాదరణకు గురవుతున్నది. నాన్నను యువతీ యువకుల స్వేచ్ఛకు ప్రతిబంధకమైన ప్రతినాయకుని పాత్రగా మాధ్యమాల్లో చిత్రిస్తున్నారు. ఇది దురదృష్టకరం. తల్లి దండ్రుల మాట వినకపోవటం ఈతరం ప్రాథమిక లక్షణంగా మారుతోంది. పిల్లలకు తల్లిదండ్రుల పట్ల వ్యతిరేకమైన భావాలు కలిగించే ప్రచారాలు, ప్రయత్నాలు అన్ని స్థాయిలలో ఆపాలి. కన్నవారిని ప్రేమించ లేని, గౌరవించలేని తరం సరైన మార్గంలో సాగలేదు. అలాగే తల్లితండ్రులు కూడా తమ పిల్లలకు భౌతికపరమైన ఆస్తిపాస్తులు సంపాదించి పెడితేనే వారు సుఖంగా ఉంటారని ఆ ప్రయత్నాలలో నిమగ్నమై పోతూ పిల్లల యోగక్షేమాలు తెలుసుకోవటానికి, వారితో సంతోషంగా నడపటానికి సమయాన్ని కేటాయించ లేకపోవటం సరైన పద్ధతి కాదు. నైతికంగా, మానసికంగా మానవీయ విలువలతో మంచి మనుషులుగా పిల్లలను పెంచే ప్రయత్నం చేయాలి. ఇక గురువును హాస్యపాత్రగా చిత్రీకరిస్తున్నారు. అది మంచిది కాదు. గురువును గౌరవించలేని జాతికి మనుగడ లేదు. అందుకే అమ్మానాన్న గురువు పట్ల ప్రేమను, అభిమానాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని శ్రీనివాస్ తెలిపారు.

సంక్రాంతి కానుకగా రైతు భరోసా

రైతు నామ సంవత్సరంగా 2020

రాష్ట్ర వ్యవసాయ కమిషన్ వైస్ చైర్మన్ నాగిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో-అమరావతి: రాష్ట్రంలోని రైతులకు సంక్రాంతి కానుకగా రైతు భరోసాను అందజేస్తామని వ్యవసాయ కమిషన్ వైస్ చైర్మన్ ఎంవీఎస్ నాగిరెడ్డి వెల్లడించారు. తాడేపల్లి వైసీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. తమది రైతు సంక్షేమ ప్రభుత్వమని, గత ఏడాది తరహాగా..2020ని రైతునామ సంవత్సరంగా కొనసాగిస్తామని ఆయన స్పష్టంచేశారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే దేశంలో ఎక్కడా లేనంత విధిగా రైతు భరోసా అందించారని వివరించారు. ఏడాది ముందస్తుగానే కౌలు రైతులకు రైతు భరోసాను తమ ప్రభుత్వం అందజేసిందన్నారు. సంక్రాంతి కానుకగా ఇవ్వాల్సిన రైతు భరోసాలో భాగంగా ప్రతి రైతుకు రూ.2వేల చొప్పున వారి ఖాతాలో పడుతుదని చెప్పారు. రాష్ట్ర బడ్జెట్టులో వ్యవసాయ రంగానికి 12.66శాతం నిధులు కేటాయించామని, పగటిపూట రైతులకు 9 గంటల ఉచిత విద్యుత్తును అందజేస్తున్నామని తెలిపారు. ఆక్వా రైతులకు విద్యుత్తు యూనిట్ ధర రూ.1.50పైసలకు సరఫరా చేస్తున్నామని, వరదల కారణంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటోందని చెప్పారు.

ప్రముఖ ఫొటో జర్నలిస్టు అహోబలరావు మృతి



విశాలాంధ్ర-విజయవాడ : నగరానికి చెందిన ప్రముఖ ఫొటో జర్నలిస్టు కొక్కు అహోబలరావు(92) బుధవారం సాయంత్రం ఆకస్మికంగా మృతిచెందారు. సాయంత్రం 6.15 గంటల వరకు తన మిత్రులు, సన్నిహితులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఆయన తన స్వగృహంలోనే హఠాన్మరణం చెందారు. అహోబలరావు 75 ఏళ్లపాటు ఫొటో జర్నలిస్టుగా సేవలు అందించారు. ఆయన మృతికి పలువురు ప్రముఖులు సంతాపం తెలిపారు. ఐజేయూ, ఏపీయూడబ్ల్యూజే కృష్ణా అర్బన్ యూనిట్, విజయవాడ ప్రెస్‌క్లబ్ బాధ్యులు సంతాపం తెలియజేశారు.

విద్యార్థి దశలోనే బెస్ట్ ఫొటోగ్రాఫర్ : ప్రముఖ ఫొటోగ్రాఫర్ కేవీ నాయుడు కుమారుడైన అహో బలరావుకు చిన్నతనం నుంచే ఫొటోగ్రఫీపై మక్కువ ఎక్కువ. ఆయన ఇంటర్మీడియెట్ ఎస్ఆర్ఆర్ కళాశాలలో చదివారు. బొంబాయిలోని జేవియర్ కళాశాలలో ఫొటోగ్రఫీలో డిప్లొమా పూర్తి చేశారు. విద్యార్థి దశలోనే కళాశాలలో బెస్ట్ ఫొటోగ్రాఫర్ అవార్డును అందుకున్నారు. 75 ఏళ్ల ఫొటోగ్రఫీ జీవితంలో ఎన్నో అవార్డులు, రివార్డులు అందుకుని అంతర్జాతీయ స్థాయిలో ప్రశంసలు పొందారు. 1963లో ఆంధ్ర జ్యోతిలో ప్రెస్ ఫొటోగ్రాఫర్‌గా చేరి, 1980 వరకు ఆయన పని చేశారు. అదే సమయంలో తెలుగు పత్రికలతోపాటు ది హిందూ, ఇండియన్ ఎక్స్‌ప్రెస్, ఇండియా టుడే వంటి ఇంగ్లిష్ పత్రికలకు కూడా ఫ్రీలాన్స్ ఫొటోగ్రాఫర్‌గా సేవలు అందించారు. దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ పాల్గొన్న కార్యక్రమాల నుంచి మరో ప్రధాని ఏబీ వాజ్‌పేయ్ పాల్గొన్న కార్యక్రమాల వరకు అహోబలరావు కవర్ చేశారు. 1977లో దివిసీమలో ఉప్పెన వచ్చినప్పుడు ఆయన తీసిన ఫొటోలు ప్రపంచ వ్యాప్తంగా పలు మ్యాగజైన్లు, పత్రికల్లో ప్రచురితమయ్యాయి. ఈ ఫొటోలు టైమ్స్ ఆఫ్ లండన్ పత్రికలోనూ ప్రముఖంగా ప్రచురితమయ్యాయి. మరోవైపు ఆయన తన స్టూడియో ద్వారా అద్భు తమైన ఫొటోలను ప్రపం చానికి అందించారు. ప్రముఖ హిందీ నటి వహీదా తొలిసారి ఫొటోలు తీసినది అహోబలరావు కావడం విశేషం. ఆ తర్వాత ఆమె సినీరంగ ప్రవేశం చేశారు. మరోనటి జయప్రద కూడా అహో బలరావు స్టూడియో లోనే ఫొటోలు తీయించుకున్నారు. సీపీఐ, సీపీఎం, బీజేపీ సమావేశాలు, సభల ఫొటోలను కూడా ఆయన తీసి, ఆయా పార్టీల అగ్రనేతల అభినందనలు పొందారు. ఆయన 1952లో విజయవాడ ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా, కార్యదర్శిగా వివిధ హోదాల్లో సేవలు అందించి అసోసియేషన్ పురోభివృద్ధికి కృషి చేశారు. ఆయన వద్ద వంద మందికిపై ఫొటోగ్రఫీ నేర్చుకున్నారు. వారిలో ఆరుగురు ప్రముఖ పత్రికా ఫొటోగ్రాఫర్లుగా రాణిస్తున్నారు.

ఎన్నో అవార్డులు... రివార్డులు : అహోబలరావు 75 ఏళ్ల ఫొటోగ్రాఫర్ జీవితంలో ఎన్నో అవార్డులు, రివార్డులు పొందారు. సూర్యగ్రహణం సందర్భంగా ఖమ్మంలో ఆయన తీసిన ఫొటోకు ఫస్ట్ బెస్ట్ అవార్డు లభించింది. నాడు ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ఎడిటర్ ప్రత్యేకంగా నగదు బహుమతి అందించి అహోబల రావును సన్మానించారు. ఆయనకు 1999లో రాష్ట్రస్థాయి ఉత్తమ ఫొటో జర్నలిస్ట్ అవార్డు, 2014లో ఐఐపీసీ-ఢిల్లీ, ఫొటో ఇండియా సంయుక్త ఆధ్వర్యాన జీవిత సాఫల్య పురస్కారం, 2018లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కళారత్న(హంస) పురస్కారం అభించాయి. అంబేద్కర్ అసోసియేషన్ జాతీయ యువజన సమాఖ్య అవార్డును 2005లో నాటి లోక్‌సభ స్పీకర్ జీఎంసీ బాలయోగి చేతుల మీదుగా అందుకున్నారు. విజయవాడ ప్రెస్ ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్, ఏపీయూ డబ్ల్యూజే ఆధ్వర్యాన 2002లో నార్ల వెంకటేశ్వరరావు విశిష్ట ఫొటోగ్రఫీ అవార్డును పొందారు.

తొలి రోజు మెట్రో రైలు రికార్డు

విశాలాంధ్ర -హైదరాబాద్: నూతన సంవ త్సరం సందర్భంగా డిసెంబరు 31 అర్ధరాత్రి దాటే వరకూ హైదరాబాద్ మెట్రో రైలు సేవలను పొడిగించిన తరుణంలో రాత్రంతా మెట్రో బోగీలు ప్రయాణికులతో కిటకిటలా డాయి. దీంతో గత ఏడాది ఆఖరు రోజున మెట్రోలో 4.60 లక్షల మందికి పైగా మెట్రోలో ప్రయాణించారని, రోజువారీ ప్రయాణీకుల సంఖ్య 40 వేల మంది వరకూ అధికంగా ప్రయాణించినట్టు మెట్రో అధికారులు తెలిపారు. అత్య ధికంగా రికార్డు స్థాయిలో అమీర్‌పేట మెట్రో స్టేషన్‌కు 28,696 మంది ప్రయాణికులు రాగా, 25,548 మంది ఈ స్టేషన్ నుంచి బయటకు వెళ్లారని అధికారులు చెప్పారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాన్ని పటిష్ఠంగా అమలు పర్చడంతో అర్ధరాత్రి వరకూ న్యూఇయర్ జోష్‌లో మునిగి తేలిన నగర వాసులు మెట్రోకే జైకొట్టారు. దీనివల్ల డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు చాలా స్వల్పంగా నమోదైనట్లు పోలీసులు వెల్లడించారు. సొంత వాహనాలు ఉన్నవారు సైతం మెట్రోలో సురక్షితంగా ఇంటికి చేరినట్లు తెలిపారు.

ఐక్యతగా ముందుకు సాగాలి

హిందూ డిప్యూటీ బ్యూరో చీఫ్ జి.వి.రమణరావు

ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యాన నూతన సంవత్సర వేడుకలు




విశాలాంధ్ర - విజయవాడ (కృష్ణలంక) : సంఘాలకు అతీతంగా జర్నలిస్టు లంతా ఐక్యంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందని హిందూ దినపత్రిక డిప్యూటీ బ్యూరో చీఫ్ జి.వి.రమణరావు అన్నారు. గత ఏడాది పాత్రికేయ రంగంలో జరిగిన పరిణామాలు ఆ దిశగా సాగాల్సిన పరిస్థితులను కల్పిస్తున్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(ఏపీడబ్ల్యూజేఎఫ్) విజయవాడ నగర కమిటీ ఆధ్వర్యాన బుధవారం స్థానిక ఎంబీవీకె భవన్‌లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఏపీడబ్ల్యూజేఎఫ్ నగర అధ్యక్షులు కె.సాంబశివరావు అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలకు రమణరావు ముఖ్య అతిథిగా విచ్చేసి కేక్ కట్ చేశారు. విశాలాంధ్ర సంపాదకులు ముత్యాల ప్రసాద్, సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్ కె.సదారావు సహకరించారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.వెంకట్రావు, జి.ఆంజనేయులు, నేషనల్ అలయన్స్ ఆఫ్ జర్నలిస్ట్స్(ఎన్ఏజే) జాతీయ కార్యదర్శి ఒ.శాంతిశ్రీ, ఏపీడబ్ల్యూజేఎఫ్ నగర ప్రధాన కార్యదర్శి ఎం.బి.నాథన్ పాల్గొన్న ఈ కార్యక్రమంలో రమణరావు మాట్లాడుతూ మీడియా రంగంలోకి సోషల్ మీడియా ప్రవేశించిన తరువాత అనేక పెడధోరణులు ప్రవేశించాయన్నారు. అదే పరిస్థితుల్లో మీడియా నేడు అనేక విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటోందన్నారు. విశాలాంధ్ర సంపాదకులు ముత్యాల ప్రసాద్ మాట్లాడుతూ జర్నలిస్టులంతా ఐక్యంగా ఉండి మీడియా రంగాన్ని పరిరక్షించుకోవాల్సి కర్తవ్యం ఎంతైనా ఉందన్నారు. నేడు పత్రికా రంగం కార్పొరేట్ విష వలయంలో కూరుకుపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. సదారావు మాట్లాడుతూ వాస్తవ జర్నలిస్టులందరికీ కచ్చితంగా అక్రిడిటేషన్లు వస్తాయన్నారు. నిజంగా వృత్తిని నమ్ముకొని పని చేసే వారికి ఎటువంటి ఇబ్బందీ ఉండదన్నారు. ఆంజనేయులు మాట్లాడుతూ జర్నలిస్టులకు సంబంధించి చట్టాలను హరించే దిశగా కేంద్రం వ్యవహరిస్తోందన్నారు. ఈ నేపథ్యంలో 8వ తేదీన కార్మిక సంఘాలు కలిసి నిర్వహిస్తోన్న సార్వత్రిక సమ్మెలో జర్నలిస్టులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఎస్.వెంకట్రావు మాట్లాడుతూ ఇటీవల కాలంలో మీడియా రంగంపై జరుగుతున్న దాడులు, పత్రికా స్వేచ్ఛను హరించేలా తీసుకొస్తున్న జీవోలకు వ్యతిరేకంగా జర్నలిస్టులంతా ఐక్యంగా ఉద్యమించాలని కోరారు. శాంతిశ్రీ మాట్లాడుతూ జర్నలిజంలోకి నేడు మహిళలు చాలా ఎక్కువగా వస్తున్న నేపథ్యంలో వారి సంక్షేమం, హక్కులు, రక్షణకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ కోశాధికారి జె.వి.శ్రీనివాసరావు, పూర్వ కార్యదర్శి షేక్ ఖాజావలి, ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎం.డి.అబ్దుల్ హమీద్, నగర నాయకులు కె.వెంకటేశ్వరరెడ్డి, సిహెచ్ రాఘవేంద్ర శేఖర్, వి.హరినాయణరాజు, ఉమామహేశ్వరి, ఎం.యు.వినయ్ కుమార్ పాల్గొన్నారు.

సామాన్య భక్తులకు పెద్దపీట

వైకుంఠ ఏకాదశి నుంచి లడ్డూ ఉచితం

గవర్నర్‌కి ప్రసాదం, క్యాలెండర్ అందజేసిన టీటీడీ చైర్మన్



విశాలాంధ్ర బ్యూరో- అమరావతి : తిరుమల తిరుపతి దేవస్థానంలో సామాన్యులకు అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నామని టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి తెలిపారు. ఆయన బుధవారం గవర్నర్‌ను కలిసి టీటీడీ క్యాలెండర్, ప్రసాదం అందజేశారు. అనంతరం మీడియాతో మాటాడారు. నూతన సంవత్సరంలో సకాలంలో వర్షాలు పడి దేశ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షిం చారు. వైకుంఠ ఏకాదశి నుంచి తిరుమలకు వచ్చే ప్రతి భక్తుడికీ లడ్డూ ప్రసాదం ఉచితంగా ఇస్తామన్నారు. సీఎం జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో ఆయనకు వస్తున్న జనాదరణను చూసి టీడీపీ ఓర్వలేకపోతోందని, అందుకే రైతుల పేరుతో రాజధాని డ్రామా ఆడుతోందని విమర్శించారు. అమరావతిలో బినామీ పేర్లతో కొన్న భూములకు విలువ పడిపోతుందన్న భయంతో కుట్ర రాజకీయాలు చేస్తోందన్నారు. అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలని ముఖ్యమంత్రి భావిస్తుంటే, ఒక్క ప్రాంతానికే పరిమితం చేయాలని టీడీపీ ప్రయత్ని స్తోందన్నారు. రాష్ట్రంలో రైతు సంక్షేమానికి ముఖ్యమంత్రి పెద్దపీట వేశారన్నారు. రాజధాని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, కమిటీ నివేదిక వచ్చాక అందరికీ న్యాయం జరిగేలా నిర్ణయం ఉంటుందన్నారు.

సమస్యలు సృష్టిస్తున్న చంద్రబాబు

టీజేఆర్ విమర్శ

విశాలాంధ్ర బ్యూరో-అమరావతి: రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సంక్షేమం, అభివృద్ధి రంగాల నుంచే ప్రారంభమైందని ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు అన్నారు. తాడేపల్లి వైసీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన బుధవారం విలేకరుల సమావేశాన్ని నిర్వహిం చారు. ఆర్థికంగా చితికిపోయిన రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లాలని తన యువశక్తి, మేధస్సుతో జగన్ శ్రమిస్తున్నా రన్నారు. ప్రతిపక్ష నేత చంద్రబాబు చౌకబారు రాజకీయ ఎత్తుగడలతో లేని సమస్యల్ని సృష్టించి, ప్రజల్ని భయభ్రాం తులకు గురిచేస్తున్నారని విమర్శించారు. పెయిడ్ ఆర్టిస్టుగా పవన్ కల్యాణ్ తనకు దక్కిన పారితోషికం మేరకు అప్పుడ ప్పుడూ నటిస్తున్నారన్నారు. చంద్రబాబు రాసిచ్చిన స్క్రిప్టునే చదువుతున్నారని వ్యాఖ్యానించారు. రాష్ట్ర విభజన జరిగిన సమయంలో ఏపీలో రూ.26వేల కోట్ల రెవెన్యూ లోటు ఉన్న మాట వాస్తవం కాదా? అని చంద్రబాబు, పవన్‌లను ఆయన ప్రశ్నించారు. రూ.5వేలకోట్లు ఖర్చుపెట్టి అమరావతికి ప్రధాన రహదారిని అనుసంధానిస్తూ నిర్మించకపోవడం చంద్రబాబు వైఫల్యం కాదా? అని నిలదీశారు. విజయవాడ- గుంటూ రు మధ్య అమరావతి లేనట్లు, ఇక్కడ నుంచి ఇతర ప్రాంతాలకు తరలిస్తు న్నట్లుగా టీడీపీ మభ్యపెడుతోందని, దాన్ని వెంటనే ఆపాలన్నారు. 151 ఎమ్మెల్యేల తోపాటు గ్రామ స్థాయిలోని పార్టీ కార్యకర్తలతో సహా నిరంతరం పనిచేస్తూ ప్రభు త్వ ఫలాల్ని ప్రజలకు అందజేస్తున్నామన్నారు.

సంపాదకీయం

మోడీ పనితనానికిది సూచీ!

స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశబ్దాలు గడిచినా.. ప్రజల ఆరోగ్యాన్నీ, ముఖ్యంగా బాలలు, మహిళలు, ఇతర అణగారిన వర్గాల్లో పోషకాహార లోపానికి దారి తీసే ఆకలి సమస్యను పరిష్కరించలేకపోవడం జాతికే సిగ్గుచేటు. తాజాగా నీతి ఆయోగ్ విడుదల చేసిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాల(ఎస్‌డీజీ) నివేదిక అనేక రంగాల్లో మన వెనుకబాటుతనాన్ని ఎత్తిచూపింది. తాగునీరు, పారిశుద్ధ్యం, ఇంధనం తదితర రంగాల్లో కొంతమేరకు విజయాలు నమోదు చేసుకున్నా.. పోషకాహార లోపం, లింగపరమైన దుర్విచక్షణ వంటివి జాతిప్రతిష్ఠను మరింతగా దిగజార్చేలా ఉన్నాయి. పాలకులు అనుసరిస్తున్న నయా ఉదారవాద విధానాల దుష్ఫలితాలు జనజీవితంపై స్పష్టమైన ప్రభావాన్ని చూపుతున్న వాస్తవం వెల్లడవుతున్నది. ఆరోగ్యం, నాణ్యమైన విద్య, లింగపరమైన సమానత్వం, పరిశుభ్రజలాలు, పారిశుద్ధ్యం, ఆకలి పేదరికాల కట్టడి తదితర అంశాల్లో రాష్ట్రాల పనితీరును మదింపు వేసి ఈ నివేదికను తయారుచేశారు. మోడీ సర్కారు చేస్తున్న మహత్తర అభివృద్ధిలోని డొల్లతనాన్ని ఈ నివేదిక పట్టిచూపు తున్నది. సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో భారత్ నిరుటి కన్నా మూడు మార్కులు అదనంగా సాధించినా మొత్తం 60మార్కులే. అంశాలవారీగా రాష్ట్రాలకు మార్కులు కేటాయిస్తే.. ఆర్థిక అసమానతలు, పేదరికం, పౌష్టికాహారలోపం, విద్య, వైద్యం, లింగవివక్షత, మహిళలు, దళితులు, మైనార్టీలపై నేరాలు, దాడులు అంశాల్లో భారత్ పరిస్థితి మరింతగా దిగజారింది. ఈ నివేదిక ప్రకారం ఉత్తరాది రాష్ట్రాల కన్నా దక్షిణాది రాష్ట్రాలు సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సూచీలో ముందున్నాయి. కేరళ, హిమాచల్‌ప్రదేశ్, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలు పురోగమిస్తున్నాయి. కేంద్రపాలిత ప్రాంతాల్లో చండీగఢ్ ప్రథమ స్థానంలో నిలిచింది. నిరుడు నీతి ఆయోగ్ ఇచ్చిన నివేదికలో హిమాచల్‌ప్రదేశ్, కేరళ, తమిళనాడు మాత్రమే పురోగామి రాష్ట్రాలుగా కితాబులందుకున్నాయి. ఈసారి మన తెలుగు రాష్ట్రాలతోపాటు కర్ణాటక, సిక్కిమ్, గోవా అదనంగా చేరాయి. అయితే పంటదిగుబడి, బడిమానేస్తున్న పిల్లల సంఖ్య తదితరాల్లో మెరుగైన చర్యలు చేపడితే దక్షిణాది రాష్ట్రాలు సమగ్రాభివృద్ధిలో మరింత ముందుకు సాగుతుంది. ఐక్యరాజ్యసమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను ఆమోదిస్తూ 2015లో భారత్ సంతకాలు చేసింది. మొత్తం 195 దేశాలకు 189 దేశాలు వివరాలు సమర్పించితే.. భారత్ 129వ స్థానంలో నిలిచింది. చైనా 85వ ర్యాంకుతో మన కన్నా చాలా మెరుగైన స్థితిలో ఉన్నది. చివరికి వియత్నాం, కంబోడియా, మయన్మార్, లావోస్, శ్రీలంక వంటి ఆసియా దేశాలు సైతం మన కన్నా మెరుగైన ర్యాంకును సాధించాయి. అంతర్జాతీయ ఆకలి సూచీ ప్రకారం 117దేశాల జాబితాలో 102వ స్థానానికి పరిమితమైన భారత్‌ది.. దక్షిణాసియాలో కడగొట్టు స్థానం. మనదేశంలో 2013లోనే ఆహార భద్రతా చట్టాన్ని రూపొందించినా, ఆహార ధాన్యాల కొరతలేకపోయినా.. ఆకలి తాండవిస్తూనే ఉంది. దేశంలోని ఆరు నెలల నుంచి 23నెలల వయసున్న శిశువుల్లో కేవలం 23శాతం మందికే సరైన ఆహారం అందుతోందని అంతర్జాతీయ ఆకలి సూచీ స్పష్టంచేసింది. అయిదేళ్లలోపు బాలలు ఉండాల్సిన బరువు కన్నా తక్కువే ఉంటున్నవారు 28శాతంగా ఉంది. 2011–18 మధ్య గ్రామీణ భారతంలో ఆహారాది సరకుల వినియోగం 8.8శాతం తగ్గిందని జాతీయ గణాంకాల కార్యాలయం(ఎన్‌ఎస్‌ఓ) సర్వే నివేదిక వెల్లడించింది. నోట్ల రద్దు, జీఎస్టీ పర్యావసానంగా ప్రజల కొనుగోలు, వినియోగశక్తి ఎన్నడూ లేనంతగా పడిపోయిందని ఎన్ఎస్ఓ నివేదిక అభిప్రాయపడింది. గ్రామీణ ప్రాంతాల్లో ఆహార వినియోగ పతనం అక్కడ పెరిగిన పోషకాహార లేమిని చూపుతు న్నదని ఒకప్పటి ప్రణాళిక సంఘం సభ్యుడు అభిజిత్ సేన్ వ్యాఖ్య ఇక్కడ ప్రస్తావనార్హం. దేశంలో సగటు నెలసరి గృహ వినియోగం 2011లో రూ.1,501 ఉండగా, 2018కి రూ.1446కు తగ్గినట్లు ఎన్ఎస్ఓ నివేదిక పేర్కొంది. మన దేశంలో అయిదేళ్లలోపు శిశు మరణాల సగటు ప్రతి వెయ్యి మందికి 37కే పరిమితమైనా 2018లో శిశు మరణాలు 8,82,000 ఉండడం ఆందోళనకరమైందే. వీరిలో 62 శాతం మంది పుట్టిన నెల లోపలే గిద్దుతున్నారు. అయిదేళ్ల లోపు శిశువుల మరణాల్లో 69 శాతం మరణాలకు పోషకాహార లోపమే ప్రధాన కారణంగా ఉంది. ఈ వయసులో ఉన్న ప్రతి రెండవ శిశువు అంటే 50 శాతం మంది పోషకాహార సమస్యనే ఎదుర్కొంటు న్నారని యునెస్కో 'ప్రపంచ బాలల స్థితిగతులు' నివేదిక వెల్లడించింది. దేశ ప్రజల కొనుగోలు శక్తి తీవ్రంగా పడిపోయిందనీ, అది కోలుకునేలా చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని నోబెల్ బహుమతి గ్రహీత అభిజిత్ బెనర్జీ స్పష్టంచేశారు. అయినా పాలకుల్లో వివేకోదయం లేకపోగా మంత్రులు అంతా బాగుందంటూ పెళ్లిళ్లను, సినిమాలను, విమాన, రైళ్ల టికెట్లను ఉదహరించి మాట్లాడిన తీరు హాస్యాస్పదంగా ఉంది. ఎంతో లోతైన అధ్యయనం చేసి వ్యాఖ్యానించాల్సిన ఆర్థికాంశాలపై ఆషామాషీ ప్రకటనలు చేయడమంటే ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నమే.

సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో రాష్ట్రాలవారీగా చేస్తే కేరళ ఈ ఏడాది కూడా అగ్రస్థానంలో నిలవడానికి కారణం అక్కడి వామపక్ష ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజానుకూల విధానాలే. ఈ సూచీలో బీహార్‌తోపాటు జార్ఖండ్, అరుణాచల్ ప్రదేశ్, మేఘాలయ, యూపీలు అధమ స్థానంలోనే ఉన్నట్లు నీతి ఆయోగ్ నివేదిక వెల్లడించింది. పేదరికం, ఆహార ధాన్యాలు, పప్పులు చాలినన్ని అందుబాటులో లేకపోవడం, ఆహారంలో పోషకవిలువలు లోపించడం, ప్రభుత్వ పంపిణీ విధానం సక్రమంగా లేకపోవడం తది తరాలు పోషకాహార లేమికి కారణమవుతున్నాయి. వీటిని పరిష్కరించాలనే రాజకీయ సంకల్పం లోపించడం అన్నింటి కన్నా ప్రధాన సమస్య. మాతృ వందనం, పోషణ్ అభియాన్, జాతీయపోషకాహార మిషన్.. ఎన్ని పథకాలు ప్రవేశపెట్టినా అమల్లో చిత్తశుద్ధి లేదు. మన రాష్ట్రం శాంతి, న్యాయం, రక్షిత తాగునీరు, పారిశుద్ధ్యంలో పురోగతి సాధించినా, పేదరికం, వ్యక్తిగత మరుగుదొడ్లు, మురుగునీటి శుద్ధి అంశాల్లో వెనుకబడి ఉంది. మనం మానవాభివృద్ధి సూచీల్లో వెనుకబాటుకు కారణం పాలకులు అనుసరిస్తున్న నయా ఉదారవాద విధానాలే. ఈ విధానాలపై పోరాడి, వాటిని తిప్పికొట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఇంతకీ అబద్ధాలెవరివి ?

టీ.జే.ఎస్.జార్జి

"ఎన్‌ఆర్‌సి (జాతీయ పౌరపట్టిక) ప్రక్రియను అమలు చేయాలని మా ప్రభుత్వం నిర్ణయించింది" అని రాష్ట్రపతి ఆరు నెలల క్రితం 2019 జూన్‌లో చెప్పారు. భారత ప్రధాని (2019 డిసెంబరులో) కొద్ది రోజుల క్రితం "మా ప్రభుత్వం ఏనాడు ఎన్‌ఆర్‌సిని చర్చించనేలేదు" అని చెప్పారు. మరి భారతదేశంలో ఎవరి ప్రభుత్వం నడుస్తున్నది? మరో విధంగా చూస్తే ఎవరు అబద్ధమాడుతున్నారు?

ఈ ఏడాది జరిగిన పార్లమెంట్ ఎన్నికలకు బీజేపీ ఎన్నికల ప్రణాళికలో పౌరసత్వ సవరణ బిల్లును చట్టం చేయడానికి మేము కట్టుబడి వున్నాము, ప్రాధాన్యతనిచ్చి ఎన్‌ఆర్‌సి ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయడమే కాక దేశంలో ఇతర ప్రాంతాల్లోనూ అమలు చేస్తాము అని పేర్కొంది. హోంమంత్రి అమిత్‌షా వివిధ ఎన్నికల ప్రచార సభల్లో ఎన్నోసార్లు పదేపదే చెప్పారు. నేను ప్రధానమంత్రినయ్యాక ఎన్‌ఆర్‌సీపై చర్చే జరగలేదు అని ప్రధాని ప్రకటించారు.

ఇందులో ఏది నిజం? ఎన్నికల ప్రణాళికా, హోంమంత్రి చెప్పిందా? ప్రధాన మంత్రి చెప్పిందా? ఏది సరైంది కాదంటున్నారు? మరి ఈ విష యంలో ఎవరు అబద్ధం చెబుతున్నారు.

గత వారం ప్రధానమంత్రి ఆగ్రహంతో ప్రసంగిస్తూ దేశంలోని అనేక ప్రాంతాల్లో నిర్బంధ కేంద్రాలను నిర్మిస్తున్న అనేక కథనాలు వస్తున్నాయి. ఇవన్నీ అబద్ధాలు, అబద్ధాలు అని అన్నారు. ఇవన్నీ అబద్ధాలు అని ప్రధాని ఖండించడానికి ముందు సెప్టెంబరులో పశ్చిమ అస్సాం ప్రాంతంలోని మితియాలో రూ. 146 కోట్లు ఖర్చు చేసి నిర్మిస్తున్న నిర్బంధ కేంద్రం దాదాపు పూర్తి కావచ్చింది. ఇందులో మూడు వేల మందిని వుంచవచ్చు. ప్రధాని ప్రసంగించడానికి కొద్ది రోజుల ముందు కర్ణాటకలో "అక్రమ వలసదారుల కోసం" ప్రథమ నిర్బంధ కేంద్రాన్ని ప్రారంభించారు. బెంగళూరుకు 40 కిలోమీటర్ల దూరంలో ఈ కేంద్రాన్ని నిర్మించారు. మరి ఎవరి మాటలు అబద్ధాలు, అబద్ధాలు, అబద్ధాలు?

దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత దేశ వ్యాప్తంగా నిరసన ఆందోళన చేయడంలో ప్రజాస్వామ్యం వెల్లివిరిసింది. ఆందోళనలో ప్రతివారు స్వచ్ఛందంగా అప్పటికప్పుడు వచ్చి పాల్గొన్నారు. ఇది నిజమైన ప్రజా ఉద్యమం, ఎవరూ దీనికి నాయకత్వం వహించలేదు. రెండువారాల పాటు అంతా ఆశ్చర్య చకితులయ్యారు. చివరకు ప్రధాన మంత్రి సైతం మాట్లాడలేకపోయారు. ఈ ఆందోళన వెనుక వున్నదెవరో తేలికగానే తెలిసిపోతుంది. వారు వేసుకున్న దుస్తులను బట్టి తెలుస్తుంది అని ప్రధాని పరోక్షంగా ముస్లింలే ఉన్నారని చెప్పారు. వేసుకున్న బట్టలు ఆ వ్యక్తి ఎవరైందీ నిర్ణయిస్తాయా? అదే నిజమైతే మోడీజీ వేసుకొనే దుస్తులు ఆయన పేదల ప్రతినిధి అని ఎవరూ చెప్పరు. ఇప్పుడు ప్రపంచంలోనే ఏ నాయకుడూ ధరించనంత ఖరీదైన దుస్తులు ధరిస్తున్నారు. అంతేకాదు ఆయన బట్టలు కుట్టేందుకు ప్రత్యేకంగా అలహాబాదుకు చెందిన బిపిన్ చౌహాన్ అనే దర్జీ వున్నారు. అతి ఖరీదైన బివ్లగరీ కళ్లద్దాలు, మొనడే గడియారాలు, మాంట్ బ్లనిక్ పెన్నులు మాత్రమే ఆయన వాడతారు. నరేంద్ర దామోదర్‌దాస్ మోడీ అని కోటు అంతటా ముద్రించి వున్న కోటు ధరించి ప్రధాని కనిపించారు. ఈ కోటు ఖరీదు దాదాపు రూ.2 కోట్లు వుంటుందని గుసగుసలు వ్యాపించిన తర్వాత ఆ కోటును ధరించడం మానేశారు. ఇలాంటి జీవన విధానాన్ని అనుసరించే వ్యక్తి ఇతరులకు విలువల గురించి, జీవన విధానం గురించి ఏం చెప్పగలరు? ఎవరు రెండు నాల్కల ధోరణితో మాట్లాడుతున్నారు?

దేశవ్యాప్తంగా జరిగిన నిరసన ఆందోళనను ఏ నాయకత్వమూ నడిపించలేదు. ఇది స్పష్టంగా కనిపించిన అంశం. విద్యార్థులు, యువ మహిళలే నాయకులయ్యారు. అయినప్పటికీ ప్రధానమంత్రి ఈ ఆందోళన వెనుక 'అర్బన్ నక్సల్స్', కాంగ్రెస్ పార్టీ వున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ ఐసీయూలో వుండిపోయింది. ఇవి నేటి కాలంలో మనం వినే చాతుర్యాలుగా భావించాలి. అధికారంలో వున్న వారి దుర్జనత్వంపై ఆందోళన చేపట్టిన పౌరులను అవమానించేందుకు ఇలా మాట్లాడతారేమో? ప్రముఖ నాటక కర్త, రచయిత, కళాకారుడు కీ.శే. గిరీష్ కర్నాడ్ బెంగళూరులో జరిగిన ఒక బహిరంగ సభలో నేను కూడా అర్బన్ నక్సల్‌నే అని రాసి వున్న ప్లకార్డును పట్టుకొని పాల్గొన్న అంశం గుర్తుకు వస్తుంది. ఎవరిది దేశభక్తి? ఎవరిది అణచివేత? ప్రముఖ చలన చిత్ర నిర్మాత అనురాగ్ కశ్యప్ ప్రధానమంత్రిని 'అర్బన్ నాజీ' అని అభిప్రాయపడ్డారు.

దేశంలో భయకంపిత వాతావరణం నెలకొని వున్నది. (ఈ అంశాన్ని చలనచిత్ర పరిశ్రమ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళింది). ఈ నేపథ్య ప్రభుత్వ చర్యలపైన మరిన్ని విమర్శలు వస్తాయి. దేశంలో జనాభా ఎక్కువగా వుంది. అందువల్ల అదుపు చేయడం అంత తేలిక కాదు. "మూర్ఖులు ప్రజాదరణ పొందకుండా నిలువరించాలి" అంటూ దక్షిణాది సినీ నటి రీమా కల్లింగల్ బీజేపీ నేతలకు ట్రోల్స్ పంపారు. ఆదాయం పన్ను శాఖ, ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం (ఈడీ) అధికారుల దాడుల నేపథ్యంలో అనేకమంది ప్రముఖ సినీ నటులు ఈ పైన తెలిపిన తీవ్రమైన పదాన్ని వినియోగించారు. యోగి ఆదిత్యనాథ్ రాజ్యంలో (యుపి) పౌరసత్వ సవరణ చట్టాన్ని వ్యతిరేకించిన అనేకమంది ముస్లింలను తీసుకువెళ్ళి చంపేశారు. హత్యకు గురైన 14 మంది పురుషుల పేర్ల జాబితాను సామాజిక కార్యకర్త రాణా అయూబ్ విడుదల చేశారు. ఎన్ని ముస్లిం కుటుంబాలు రాష్ట్రం విడిచి వెళ్ళిందీ, ఎంతమంది మహిళలను ఎన్ని విధాలుగా హింసించిందీ, గృహాలను ధ్వంసం చేసిన వివరాలనూ ఇతర నివేదికలు తెలిపాయి. బీజేపీ పాలిత రాష్ట్రాల్లోనే 26 మంది నిరసనకారుల ప్రాణాలు తీశారు.

నవ భారతంలో పరిణామాలను ప్రపంచ దేశాలు గమనిస్తున్నాయి. పౌరసత్వ సవరణ చట్టం ముస్లింలకు వ్యతిరేకంగా చేసిందేనని బయటి ప్రపంచం కూడా భావిస్తున్నది. అంతర్జాతీయ విలేకరులకు సంకేతాలు అందినందున జపాన్ నుంచి ఐరోపా వరకు, అమెరికాలోనూ భారతదేశ ప్రతిష్ట మసకబారింది. 'హౌడీ మోడీ' కార్యక్రమం నిర్వహించడం నుంచి గుణపాఠం నేర్చుకోలేదు. అన్నివేళలా అందరినీ తెలివి తక్కువ వాళ్ళను చేయలేము.

(ఇండియన్ ఎక్స్‌ప్రెస్ సౌజన్యం)

నిర్బంధ నిశ్శబ్దం

అక్షర శరాలు

అలేఖ్య

నేడు దేశంలో సగ భాగం నిర్బంధ 'నిశ్శబ్దం'లో కొనసాగుతోంది. సహజ సిద్ధమైన నిశ్శబ్దాన్ని పాటించటమే చాలా కష్టం. అటువంటిది నిర్బంధ నిశ్శబ్దం అంటే ఎంత భయంకరంగా ఉంటుందో ఊహించుకోవచ్చు. నిశ్శబ్దం అంటే కేవలం శబ్దం చెయ్యకపోవటం కాదు...ఇప్పుడున్న అర్థంలో చెప్పాలంటే...విరుద్ధమైన గొంతులు పెద్దవైనప్పటికీ నిశ్శబ్దంగా ఉండిపోవటం తప్ప మరో దారి లేకుండా చేయటం. ప్రళయఘోష ముందు సముద్రం ఎంతో ప్రశాంతంగా, నిశ్శబ్దంగా ఉంటుంది. ప్రశాంతమైన సముద్రాన్ని చూసినప్పుడు ఎక్కడ లేని భయం వేస్తుంది. ఎటువంటి శబ్దాలు లేని చోట గడపటం కూడా చాలా కష్టమే. ఒక్కోసారి మన గుండె చప్పుడే మరణ మృదంగంలా వినపడుతూ మనల్ని భయపెడుతుంది. అలా అని గుండెను అదిమిపెట్టలేం కదా. జాగ్రత్తగా వింటే మన శరీరంలో ప్రవహించే రక్తం కూడా ఓ వరద ప్రవాహపు గొంతును వినిపిస్తుంది.

గత కొంతకాలంగా అదుతూపాడుతూ కేరింతలు కొట్టే యువత దేశవ్యాప్తంగా నిరసన గళాలను వినిస్తున్నారు. వాటిని దేశప్రజల చెవిని పడకుండా ఉండటానికి దేశంలో పలుచోట్ల 144వ సెక్షన్ విధిస్తున్నారు పాలకులు నిర్బంధ నిశ్శబ్దాన్ని సృష్టిస్తున్నారు. ఇది పాలకుల అజ్ఞానానికి మచ్చుతునక. అవివేకపు పాలనతో ప్రజల మనసుల్లో ఆందోళనలను రేకెత్తించి, చివరకు ఆ ఆందోళనతో ఆక్రోశించే గొంతులను అదిమిపెట్టాలని చూస్తున్నారు. ప్రశ్నించే మేధావులను గృహనిర్బంధంలో ఉంచి, విమర్శించే ప్రతిపక్షాలను భయపెట్టి, ఆవేశపడే యువతపై బల ప్రదర్శన చేస్తూ సమాజంలో నిర్బంధ నిశ్శబ్దాన్ని పాదుకొల్పాలని చూడటం అవివేకం కాక మరొకటి కాదు.

బలప్రయోగంతో సాగే నిర్బంధ నిశ్శబ్దం వల్ల నిరసనలు మరింతగా పెరుగుతాయి తప్ప తగ్గుముఖం పట్టకపోవచ్చు. భవిష్యత్తులో మరింత ఎక్కువవుతాయన్నది వాస్తవం. ఇప్పుడు ప్రజల గొంతును నొక్కటానికి 144వ సెక్షన్‌ను వాడుతున్నాం కానీ, ఈ సెక్షను రాకముందు నుంచే ధైర్యంగా గొంతువిప్పిన పీకలను నొక్కటం ప్రభుత్వాలకు అలవాటే. ప్రజల్ని నిశ్శబ్దం, భయంతో బతకమని హత్యలు, అత్యాచారాలు, దొమ్మీలు, దోపిడీలను, ఎన్‌కౌంటర్లను అరికట్టకుండా నిమ్మకునీరెత్తకుండా ప్రవర్తిస్తోంది ప్రభుత్వం. ఇటీవల దిశ ఘటన జరిగినప్పుడు వెల్లువెత్తిన ప్రజాగ్రహాన్ని అణచివేయటానికి ఓ చిన్నసైజు యుద్ధ వాతావరణాన్ని కల్పించి వేలమంది పోలీసులతో ఆందోళనకారులను అణచివేసింది ప్రభుత్వం. జమ్మూకాశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు చేసిన తర్వాత మ్రోగుతున్న అసంతృప్తి గొంతులను నెలల తరబడి అణచివేస్తూ వస్తోంది కేంద్రప్రభుత్వం. ఒకప్పుడు 144వ సెక్షన్ విధించటం అంటే ఎంతో తీవ్రమైన ఘటనలు జరిగితే కానీ విధించేవారు. ఇప్పుడు ప్రతిదానికి 144వ సెక్షన్ అంటూ దేశంలో విమర్శించే గొంతులు లేకుండా చేస్తున్నారు. చివరకు అంతర్జాలాన్ని సైతం అందుబాటులో లేకుండా చేసి సమాచార ప్రసారాన్ని అడ్డుకోవటం చూస్తూ అంతర్జాలంలో కూడా 144వ సెక్షన్ విధించారేమోననిపిస్తోంది.

మన సమాజంలో మొదటి నుండి తల్లిదండ్రులు, తమ పిల్లలు అడిగే వాస్తవ ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేక వాళ్ళ నోళ్ళు మూయిస్తూ ఉంటారు. తల్లిదండ్రులకు భయపడి పిల్లలు నోళ్ళు మూసినా, వాళ్ళ గుండెల్లో మాత్రం ఆ ప్రశ్నలన్నీ గూడు కట్టుకునే ఉంటాయి. సున్నిత మనస్సు కలవారైతే జీవితాంతం మౌనమునులుగా మిగిలిపోతున్నారు. ఇటువంటివాళ్ళు పెరిగి పెద్దైనా సమాజంలో జరిగే అన్యాయాన్ని ప్రశ్నించకుండా నిశ్శబ్దంలో మిగిలిపోతారు. ఇప్పుడున్న తరంలో ఎక్కువభాగం పౌల్ట్రీలు పొదిగిన బ్రాయిలర్ కోడి పిల్లల్లా తయారవు తుంది కానీ, పందెం కోళ్ళలా తలపైకెత్తి సవాలు చెయ్యలేకపోతోంది. జీవితమంతా పౌల్ట్రీఫారంల్లాంటి హాస్టళ్ళలో ఎదిగిన యువతరానికి తలవంచుకుని మౌనంగా నాలుగు బియ్యపు గింజలు తినటం తప్ప సమాజపు బరిలోకి దిగి అన్యాయాన్ని సవాల్ చేయ్యడం చేతకాదు.



నిజానికి 144వ సెక్షన్‌ని మన పాలకులు దుర్వినియోగపరిచినంతగా స్వాతంత్ర్యానికి పూర్వం బ్రిటిష్ పాలకులు కూడా దుర్వినియోగపర్చలేదు. దేశవ్యాప్తంగా ఆందోళనలు 1947కు ముందు ఒకసారి పెల్లుబికాయి. అవి స్వేచ్ఛాస్వాతంత్రాల కోసం పరాయి పాలకులను పారదోలటానికి, మళ్ళీ ఇన్నాళ్ళకు దాదాపు దేశం నలుమూలల నుండి నిరసన గొంతులు పెల్లుబుకుతున్నాయి. ఇవి దేశంలో ఎంతో కాలం నుండి కలిసిమెలిసి జీవిస్తున్న వారి మూలాలను ప్రశ్నిస్తున్న స్వదేశ పాలకుల దురహంకారాన్ని ప్రశ్నించటానికి మోగ్రుతున్న ఢమరుకాలు. ఈ ఢమరుక ధ్వనులు పక్కదేశాలకు వినపడితే పరువుపోతుందని, బల ప్రయోగంతో నిరసనకారులను భయభ్రాంతులకు గురిచేసి వారి గొంతు పెగలనీయకుండా చేస్తున్నారు. అందుకే కాబోలు ఇటువంటి వారిపై యుద్ధం చెయ్యటానికి మహాత్ముడు ఈ దేశానికి ఓ ఆయుధాన్ని బహుకరించి వెళ్ళాడు...అదే 'సత్యాగ్రహం'. ప్రపంచం మౌనంగా కూడా నిరసనలు వ్యక్తం చెయ్యవచ్చు. మౌనంతో ప్రతిఘటన చేయవచ్చు అని మొట్టమొదటిసారిగా తెలిపింది మహాత్ముడే. వంద సంవత్సరాల క్రితం జలియన్ వాలాబాగ్‌లో జరిగిన మారణకాండను నిరసిస్తూ జరిగిన సహాయ నిరాకరణ ఉద్యమం నుండి పురుడు పోసుకున్నదే సత్యాగ్రహం. స్వాతంత్ర్యానంతరం అనేక నిరసన ఉద్యమాలకు సత్యాగ్రహమే పునాది అనేది నిర్వివాదాంశం. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో నిరసనలు పెల్లుబికుతున్నాయి. ఆ నిరసనకారుల గొంతులు నొక్కటానికి రక్షక దళాలను ఉపయోగిస్తున్నారు. ఇప్పుడు మనదేశం కూడా విమర్శించే గొంతులు వినపడకుండా, ఆ గొంతులు కలిగిన మనుషులను కనపడకుండా చేస్తూ ఆ దేశాల సరసన చేరుతోంది.

జాతీయ పౌరసత్వ నమోదు అంటూ, పౌరసత్వ సవరణ చట్టం అంటూ దేశంలోని వివిధ వర్గాల మధ్య చిచ్చు రాజేసింది. ఈ చర్యలు ముఖ్యంగా దేశంలోని యువత గుండెల్లో అగ్నిగుండాలు రాజేయటం వల్ల వివిధ విశ్వ విద్యాలయాలు విద్యార్థుల నిరసనలతో హోరెత్తుతున్నాయి. విద్యార్థులను కూడా అసాంఘిక శక్తులుగా చిత్రీకరిస్తూ వారిమీద, బ్రిటిష్ పాలకుల కన్నా ఘోరంగా కేసులు నమోదు చేసి చావచితకబాదారు మన దేశీయ రక్షక భటులు. మన పాలకులు కనీసం రాజ్యాంగాన్ని కూడా గౌరవించటం లేదు. రాజ్యాంగంలోని ప్రవేశికను అందరూ కలిసి స్మరించుకోవటానికి కూడా ఈ నియంతలకు ఇష్టం ఉన్నట్లు లేదు.

యువత కూడా నిరసనలు వ్యక్తం చేసేటప్పుడు హింసాత్మక చర్యల వైపు మొగ్గు చూపకుండా మహాత్ముడు చూసిన నిశ్శబ్ద నిరసన మార్గాన్ని ఎంచుకోవాలి. నిజానికి సత్యాగ్రహంలాంటి నిశ్శబ్ద నిరశనలు తెలియచెయ్యాలంటే ఎంతో ధైర్యం, ఆత్మబలం అవసరం. కేవలం రోడ్లపైకి వచ్చి అల్లర్లు చెయ్యటమొక్కటే ప్రభుత్వ చర్యలను ఖండించటానికి మార్గం కాదు. కళల ద్వారా కూడా నిశ్శబ్దంగా ప్రభుత్వంపై వ్యతిరేకతను ప్రజల్లోకి తీసుకెళ్ళవచ్చు. నిశ్శబ్దంగా వ్రాసిన ఎన్నో రచనలు సమాజంలో ప్రకంపనలు సృష్టించాయి. ప్రభుత్వాలను గడగడలాడించాయి. ప్రపంచాన్నే గడగడలాడించిన 'హిట్లర్' లాంటి నియంతనే చార్లీచాప్లిన్ ఓ నిశ్శబ్ద (మూక) చిత్రంతో భయపెట్టాడు. మహాకవి శ్రీశ్రీ రాసిన మహాప్రస్థానం శ్రామిక వర్గాల్లో ఎంత సంచలనం రేపిందో తెలియంది కాదు. నిశ్శబ్ద సౌందర్యాన్ని అనుభవిస్తే కానీ తెలియదు. ఎంత ఎక్కువసేపు నిశ్శబ్దంగా గడపగలిగితే అంత గొప్ప ఆత్మబలం చేకూరుతుంది.

ప్రభుత్వాలు కూడా అదేపనిగా ప్రజల నోళ్లు మూయిస్తుంటే, వారిలో మరింత ఆత్మవిశ్వాసం పెరిగి అది ప్రభుత్వంపైన ఆగ్రహజ్వాలగా మారుతుందని గ్రహించాలి. నిశ్శబ్దం వెనకాలే వచ్చే శబ్దాన్ని భరించటానికి ప్రభుత్వానికి శక్తి చాలదు. రాజ్యాంగ పరిరక్షణ కోసం, హక్కుల సాధన కోసం పూరించే పాంచజన్య శబ్దాలకు పెద్దపెద్ద ప్రభుత్వాలే తలవంచక తప్పదు.

భాషాపండితుల బాధలు వేరయా!

ఇ-మెయిల్

సమానపనికి సమాన వేతనం, అర్హతలకు తగిన ఉద్యోగ హోదా కల్పించే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 10,224 భాషా పండిత పోస్టులను, 2,603 వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులను పాఠశాల సహాయకులుగా (స్కూల్ అసిస్టెంట్స్) ఉన్నతీకరిస్తూ జీవో నెంబర్ 91ని తేదీ 2018 డిసెంబరు 17న విడుదల చేసింది. ఈ పోస్టులకు భాషోపాధ్యాయులు మాత్రమే అర్హులుగా పేర్కొంటూ ప్రభుత్వం తేదీ (2019) అక్టోబరు 20వ తేదీన మెమో నెంబర్ 796382/సర్వీసెస్–1/ఏ2/2019ని కూడా విడుదల చేసింది. ఈ మెమోలో ప్రభుత్వ న్యాయవాది అభిప్రాయాన్ని ఉటంకిస్తూ భాషలకు సంబంధించిన పాఠశాల సహాయకుల పోస్టుకు సెకండరీ గ్రేడ్ టీచర్స్‌కు (ఎస్.జి.టి) స్వాభావికంగా హక్కులేదని పేర్కొన్నారు. ఎందుకంటే భాషా పండితులు డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ (డి.యస్.సి) పరీక్షలలో సంబంధిత మెథడాలజీ, కంటెంట్‌పై ప్రత్యేకమైన పరీక్ష రాస్తారు. అదేవిధంగా ఉమ్మడి సర్వీసు రూల్స్‌తో సంబంధం లేకుండా, జీవో నెంబర్ 91 స్వతంత్రంగా నిలుస్తుందనీ, ఇది భాషా పండితులకు లబ్ధి చేకూర్చదానికి తీసుకున్న ప్రభుత్వ నిర్ణయమనీ స్పష్టంగా మెమోలో పేర్కొన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రభుత్వం ఆంగ్ల మాధ్యమాన్ని అమలు చేయబోతున్న తరుణంలో భాషా బోధనకు అత్యంత సమర్థులైన ఉపాధ్యాయులు అవసరమని ఈ మెమో ద్వారా గుర్తించారు. అయితే కొన్ని ఉపాధ్యాయ సంఘాలు, గౌరవ శాసనమండలి సభ్యుల ఒత్తిడికి తలొగ్గిన ప్రభుత్వం ఉన్నతీకరణ చేసిన పోస్టులకు తేదీ (2019) అక్టోబరు 30న జిఓ 77 విడుదల చేసి ఎస్.జి.టి లకు అవకాశం కల్పించింది. పదోన్నతులలో ఎస్.జి.టి లకు అవకాశం కల్పించడంతో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1,317 మంది భాషా పండితులు డి.ఇ.ఒ పూల్‌కి వెళ్లిపోయారు. వీరిలో 80 శాతానికి పైగా తెలుగు భాషా పండితులే. వీరికి భాషా పండితుల (ఎల్.పి) పోస్టు రద్దయి పాఠశాల సహాయకులుగా ఉన్నతీకరణ చెందడంతో నవంబర్ నెలకు సంబంధించి చాలామందికి జీతాలు చెల్లించలేదు. వీరికి ఎక్కడో ఒక చోట పని సర్దుబాటు చేసి ఖాళీగా ఉన్న ఎస్.జి.టి పోస్టల నుండి వేతనాలు చెల్లించమని జీవోలో పేర్కొన్నారు. అయితే కొన్ని జిల్లాల్లో జిల్లా విద్యాశాఖ అధికారులు జీతం డ్రా చేయమంటూ పేర్కొన్న ఎస్జీటీ పోస్టులు వాస్తవానికి 'క్యాడర్ స్ట్రెంగ్త్' లో లేకపోవడంతో జీతాలు నిలిచిపోయాయి. అదేవిధంగా డీఎస్సీ 2018 నియామకాలు చేపడితే, మరికొందరు డీఈవో పూల్ పండితులకు వేతనాలు నిలిచిపోయే ప్రమాదం ఉంది. మరోవైపు 2020 సంవత్సరం ప్రారంభంలో ఉపాధ్యాయ పోస్టులను డీఎస్సీ ద్వారా ప్రభుత్వం భర్తీ చేస్తానంటోంది. అదే జరిగితే ఎస్జీటీ పోస్టులన్నీ భర్తీ జరిగి డీఈఓ పూల్‌లో ఉన్న లాంగ్వేజ్ పండిట్ పోస్టులు 935–తెలుగు, 334–హిందీ, 31–ఉర్దూ, 14–ఒరియా, 3–కన్నడం మొత్తంగా ఉన్న 1,317 మంది భాషాపండితుల వేతనాలు పూర్తిగా నిలిచిపోతాయి. వీరికి పని చేయడానికి మంజూరైన పోస్టు లేదు కాబట్టి, కోరుకున్న చోటికి బదిలీ పొందే అవకాశం కూడా ఉండదు. కనీసం బదిలీ కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం కూడా రాదు. వీరి సమస్య పరిష్కారానికి ప్రధానంగా డీఎస్సీ నోటిఫికేషన్‌కు ముందే మిగులు ఎస్జీటీ పోస్టులను గుర్తించి, వాటిని రద్దు చేసి అవసరమైన చోట అనగా ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో స్కూల్ అసిస్టెంట్ (తెలుగు/హిందీ) పోస్టులను మంజూరు చేయాలి. తెలుగు, హిందీ స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు నిలిచిపోయిన నెలవారీ పదోన్నతులను వెంటనే చేపట్టాలి. అదే విధంగా ప్రభుత్వం పదోన్నతులకు జీవో77లో పేర్కొన్న విద్యార్హతలకు కట్టుబడి ఉండాలి. స్కూల్ అసిస్టెంట్ పదోన్నతికి పోస్ట్ గ్రాడ్యుయేషన్ అర్హతను శాశ్వతంగా తొలగించాలి. లేకపోతే పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసిన ఎస్.జి.టిలు మరలా స్కూల్ అసి స్టెంట్ (భాషలు) కు పదోన్నతి పొందుతారు. అదే జరిగితే డీఈఓ పూల్‌లో ఉన్న భాషా పండితులు శాశ్వతంగా అన్యాయానికి గురయ్యే ప్రమాదం ఉంది. ఇంగ్లీష్ మీడియంను ప్రాథమిక స్థాయిలో ప్రవేశపెట్టి, మాతృభాషా బోధ నను పాఠశాలలో తప్పనిసరి చేస్తున్న ప్రభుత్వం డీఈఓ పూల్‌లో ఉన్న భాషాపండితులకు న్యాయం చేయాలని భాషాపండితులు అభిలషిస్తున్నారు.

మద్రాపు వసుంధరాదేవి, తెలుగు పండితురాలు, 7901355395

అవినీతిపై మరో స్వతంత్ర పోరాటం అవసరం

నూరుభాషా అజీబాబు (అజీజ్)

అవినీతి సర్వవ్యాప్తమైంది. అది ఊసరవెల్లిలా రంగులు మారుస్తున్నది. అవినీతి పంకిలాన్ని పూర్తిగా కడిగేయాలని జయప్రకాశ్ నారాయణ్ పిలుపునిచ్చినా.. అది విస్తరించిందే తప్ప ఎక్కడా వెనుకడుగు వేయలేదు. ఇది ఏ ఒక్క దేశం సమస్య కాదు, యావత్తు ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న మహమ్మారి. ఏటా డిసెంబర్ 9వ తేదీని అంతర్జాతీయ అవినీతి దినంగా జరపాలని 2003 అక్టోబర్ 31న ఐక్యరాజ్యసమితి నిర్ణయించింది. ఈ అవినీతి కబంధ హస్తాల నుంచి బయటపడేందుకు ప్రజలు సమాయత్తం కావాల్సిన తరుణం వచ్చింది. అవినీతి వల్ల వివిధ రంగాల్లో అస్థిరత పెరుగుతోంది. ప్రజల జీవన ప్రమాణాల్లో క్షీణత తలెత్తింది. దీంతో ఐక్యరాజ్యసమితి అవినీతిపై పోరాటానికీ, ప్రజలను దాని బారినుంచి రక్షించేందుకు అనేక కార్యక్రమా లు చేపట్టింది. అవినీతిని శాశ్వతంగా నిర్మూలించ లేకపోయినా కనీస స్థాయికి తగ్గించే దిశగా అడుగు లు వేసేందుకు ప్రజల్లో చైతన్యం నింపాలని నిర్ణ యించింది. ఆ క్రమంలో ప్రభుత్వాలు, ప్రయివేటు సంస్థలు, అంతర్జాల వ్యవస్థ, ఎన్జీవోలు, మీడియా, వ్యక్తులు కలసికట్టుగా అవినీతి వ్యతిరేక ఉద్య మంలో పాలుపంచుకోవాల్సి ఉంది.

ప్రపంచ బ్యాంకు అంచనా ప్రకారం ఏటా సుమారుగా రూ.73లక్షల కోట్ల అవినీతి జరుగుతున్నది. 2018 ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ సర్వే ప్రపంచంలోని 168 దేశాల్లోని ప్రభుత్వ యంత్రాంగంలో ఉన్న అవినీతి గుర్తించింది. దాని ప్రకారం డెన్మార్క్, ఫిన్లాండ్ అతి తక్కువ అవినీతితో మొదటి రెండు స్థానాల్లో ఉండగా, సోమాలియా, ఉత్తర కొరియా, అఫ్ఘనిస్తాన్‌లు చిట్టచివరి స్థానాల్లో నిలిచాయి. మన దేశం 76వ స్థానంలో, చైనా 83వ స్థానంలో, పాకిస్థాన్ 117 వ స్థానంలో నిలిచాయి. ఈ అవినీతిని కట్టడి చేసేందుకు వివిధ దేశాల్లోని ప్రభుత్వాలు అనేక చర్యలు, కార్యక్రమాలు చేపడుతున్నాయి. అవినీతికి పాల్పడిన వారికి కఠిన శిక్షలు విధిస్తున్నారు. అమెరికా వంటి దేశాల్లో ప్రైవేటురంగంలో అత్యున్నత సేవలందించిన వారిని ప్రభుత్వ పాలనావిభాగాల్లో ఉన్నత స్థానాల్లో కూర్చోబెడుతున్నది. అయితే స్వతంత్ర్య భారతావనిలో మాత్రం అవినీతి బూచి పేట్రేగిపోతుంది. దిన దిన ప్రవర్ధమానంగా పెరుగుతూ సమాజాన్ని వెక్కిరిస్తుంది. రాజకీయ నాయకులే రోజుకో కుంభకోణంతో ప్రజాధనాన్ని లూటీ చేస్తున్నారు. అవినీతి వలన సామాన్యుడి జీవితం దుర్భరమవుతోంది. పేదవారికి అందవలసిన అభివృద్ధి ఫలాలు కొందరు స్వార్థపరుల పరం అవుతున్నాయి.

ఎనిమిది మంది ముంబై పోలీసులు, అయిదుగురు కస్టమ్స్ అధికారులు కాసులకు కక్కుర్తి పడకుండా ఉండి ఉన్నట్లయితే.. 1993లో ముంబై వరస బాంబు దాడుల ఘోరం జరిగి ఉండేది కాదని ఆరేళ్ల క్రితం అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. దీన్ని బట్టి అవినీతి ఎంతైకైనా తెగి స్తోందని అర్థమవుతున్నది. ప్రభుత్వ పాలనా విభా గాల్లో అవినీతి పేరుకుపోవడానికి కేవలం ఉద్యోగులే కారణం కాదు, రాజకీయ నేతల మిలా ఖత్ కూడా ఇందుకు మూలం. ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన ప్రభుత్వ విభాగాలను నిర్వీర్యం చేసి తమ స్వార్థ ప్రయోజనాలకు వాడుకుంటు న్నారు. 1995లో ఇచ్చిన వోహ్రా కమిటీ నివేదిక ప్రకారం అవినీతికి పాల్పడటంలో రాజకీయ ప్రమేయం గురించి చెప్పినా ఇంత వరకు పట్టించు కున్న పాపాన పోలేదు.

దేశంలో అవినీతి సొమ్ము సుమారుగా 92, 122కోట్ల రూపాయలు ఉంటుంది. అంటే జాతీయోత్పత్తిలో 1.26 ఉంటుంది. అవినీతిమయ అధికార గణం కారణంగానే సమాచార హక్కు చట్టం కూడా నిర్వీర్యమైపోయింది భారతీయులకు చెందిన రూ. 73 లక్షల కోట్ల నల్లధనం విదేశాలలో మూలుగుతుందంటే.. దేశం ఎంతగా అవినీతి అక్ర మార్కుల చేతుల్లో చిక్కుకుపోయిందో అర్థం చేసు కోవచ్చు. నల్లధనాన్ని వెనక్కి తీసుకువస్తానని బీరా లు పలికిన మోడీ పూర్తిగా విఫలమవడమేగాక, నోట్లరద్దు, జీఎస్టీతో ఆర్థికరంగాన్ని దెబ్బతీయడమేగాక, సామాన్యుల బతుకులు దుర్భ రం చేశారు. అవినీతి నిరోధనలో ఒకప్పుడు సీబీఐ సమర్థంగా వ్యవహరించినా, నేడు అదే అనేక ఆరోపణలను ఎదుర్కొంటున్నది. సీబీఐలోని అత్యున్నత అధి కారులు ఒకరి మీద ఒకరి అవినీతి ఆరోపణలు చేసుకోవడంతో దానిపై ప్రజల విశ్వాసం సన్న గిల్లింది.దీని వెనుక పాలకవర్గాల కుట్రలు, కుయుక్తులున్నాయడంలో సందేహం లేదు. కేంద్ర ప్రభుత్వంలో ఎవరు అధికారంలో ఉంటే వాళ్లు రాజ్యాంగ బద్ధ సంస్థలను వాళ్ల జేబు సంస్థల్లా వాడుకునే దుష్ట సంప్రదాయం తలెత్తింది. రాజ్యాంగ విలువలు కాపాడుతూ నిష్పాక్షికంగా పని చేయాల్సిన ఈడీ, ఐటీ వంటి సంస్థలను మోడీ సర్కారు రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకొనేందుకు దిగ జారింది. ఇదేనా అచ్చేదిన్ అని సామాన్యులు ప్రశ్ని స్తున్నారు? దేశాన్ని అవినీతి రహితంగా తీర్చి దిద్దేందుకు ఒక్క కార్యక్రమాన్ని చేపట్టకపోవడ మేమిటని నిలదీస్తున్నారు. వేల కోట్ల రూపాయల ను బ్యాంకులకు ఎగ్గొట్టిన వారిని విదేశాలకు పంపుతున్న తీరుపై ప్రజలు ఏవగించుకుంటు న్నారు.

ఇండియా కరప్షన్ సర్వే–2019 నివేదిక ప్రకారం దేశవ్యాప్తంగా అవినీతి ఉరవడిలో రాజస్థాన్‌కు అగ్రతాంబూలం దక్కగా, బీహార్, యూపీ, ఝార్ఖండ్, తెలంగాణ, కర్నాటక, తమిళ నాడు తరువాత స్థానాల్లో నిలిచాయి. ఆంధ్రప్రదేశ్ 13వ స్థానం పొందింది. దేశంలో అమల్లో ఉన్న ఐపీసీ, సీఆర్‌పీసీ చట్టాల కింద కేసులు నమోదైతే వాటిని ప్రాసిక్యూషన్ చేయడానికి ప్రభుత్వ అను మతి అక్కర్లేదు. అలాంటప్పుడు అవినీతి నిరోధక చట్టం కింద అవినీతిపరులపై కేసులు నమోదైతే ప్రాసిక్యూషన్‌కు అనుమతి ఎందుకని అహ్మదాబాద్‌కు చెందిన ఐఐఎం సందేహాన్ని వెళ్లబుచ్చింది. పాతికేళ్ల క్రితం ఒక వీఆర్‌వో రూ. 200 లంచం తీసుకుంటూ అధికారులకు పట్టుబడితే ఆ కేసుపై సుప్రీంకోర్టులో విచారణ జరుగుతోందని, అదే కోట్ల రూపాయల అక్రమాస్తులతో పట్టుబడ్డ ఉన్నతా ధికారులను మాత్రం ప్రాసిక్యూషన్ చేయడానికి ప్రభుత్వం అనుమతించడం లేదని ఐఐఎం తన సర్వే నివేదికలో వెల్లడించింది.

కేంద్రీకృత పాలన అవినీతికి మూలమైంది. దీనికి విరుగుడుగా అధికార వికేంద్రీకరణ జరగాల్సి ఉంది. సమాచార చట్టాన్ని సద్వినియోగం చేయడం ద్వారా దేశవ్యాప్తంగా అవినీతిని కొంత వరకైనా తగ్గించవచ్చు. అన్ని రంగాల్లో అధునాతన సాంకే తిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం ద్వారా అవినీతి కి ఏమేరకైనా కళ్లెం వేయవచ్చు. అవినీతికి పాల్పడినది ఎంతటివారైనా కఠినంగా శిక్షించాలి. అవినీతికి పాల్పడిన రాజకీయ నాయకులు ఎన్ని కల్లో పోటీచేయడానికీ, పదవులు చేపట్టడానికి అనర్హులుగా ప్రకటించాలి. ఎన్నికల వ్యవస్థలోనూ సంస్కరణలు తీసుకురావాలి. అవినీతిని తుదము ట్టించాల్సిన బాధ్యతను ప్రతి పౌరుడు తమ తక్షణ కర్తవ్యంగా భావించాలి. అప్పుడే అవినీతి లేని సమాజాన్ని చూడగలుగుతాం.

వ్యాస రచయిత : రాజకీయ విశ్లేషకులు

కొత్త ఏడాది వేడుకల్లో అపశ్రుతి

లిఫ్ట్ కూలి ఆరుగురి మృతి



భోపాల్ : న్యూఇయర్ వేడుకల్లో అపశ్రుతి చోటు చేసుకుంది. వేడుకలకు వచ్చిన కొందరు లిఫ్ట్‌లో వెళ్తుండగా అది కూలిపోయింది. ఈ ప్రమాదంలో ఆరుగురు మృతి చెందారు. ఈ ఘటన మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌కు 25 కిలోమీటర్ల దూరంలోని పాతల్పాని ఏరియాలో నిన్న రాత్రి చోటు చేసుకుంది. పునీత్ అగర్వాల్ అనే బిజినెస్‌మెన్ తన ఫామ్ హౌస్‌లో న్యూఇయర్ వేడుకలు ఏర్పాటు చేశారు. ఈ వేడుకలకు కుటుంబ సభ్యులతో పాటు పలువురు వచ్చారు.

అయితే వేడుకలు జరుగుతున్న సమయంలో పునీత్ అగర్వాల్‌తో పాటు మరికొందరు లిఫ్ట్‌లో గ్రౌండ్ ఫ్లోర్‌కు వస్తుండగా లిఫ్ట్ బెల్ట్ తెగిపోవడంతో అది కుప్పకూలింది. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సమీప ఆస్పత్రికి తరలించారు. పునీత్ అగర్వాల్ దేశంలో అతిపెద్ద కాంట్రాక్టర్. పాత్ ఇండియా కంపెనీ పేరిట బిజినెస్ చేస్తున్నారు ఆయన. బ్రిడ్జి నిర్మాణాలు, హైవే నిర్మాణాలతో పాటు టోల్ రోడ్ల కాంట్రాక్టులను పునీత్ చేస్తుంటారు.

2020లో లక్ష టన్నుల ఉల్లి నిల్వలు

కొరత నివారణకు కేంద్రం నిర్ణయం



న్యూఢిల్లీ: అకాల వర్షాలతో పంటలు దెబ్బ తినడం వల్ల ఏర్పడిన ఉల్లిగడ్డల కొరత పునరావృతం కాకుండా చూడాలని కేంద్రం నిర్ణయించింది. వచ్చే ఏడాది అవసరాల కోసం లక్ష టన్నుల ఉల్లిగడ్డలను నిల్వచేయాలని హోంమంత్రి అమిత్‌షా సారథ్యంలోని మంత్రుల బృందం (జీవోఎం) నిర్ణయించిందని ఓ సీనియర్ అధికారి సోమవారం తెలిపారు. ఈ ఏడాది కొరత నివారణకు 56 వేల టన్నుల ఉల్లిగడ్డలను ముం దస్తు నిల్వ చేసినా ప్రజల అవసరాలు తీరలేదు. దీంతో దేశంలోని అత్యధిక నగరాల్లో కిలో ఉల్లిగడ్డ రూ. 100పైనే పలుకుతున్నది. దీంతో ఎంఎంటీసీ ఆధ్వర్యంలో విదేశాల నుంచి ఉల్లిగడ్డలను దిగుమతి చేయాలని నిర్ణయించింది. నాఫెడ్ ఆధ్వర్యం లో ఈ ఉల్లి నిల్వలను కొనసాగిస్తారు. యాసంగి సీజన్ (మార్చి– జూలై మధ్య వచ్చే పంటను నేరుగా రైతు నుంచి కొనుగోలు చేయాలని కేంద్రం నిర్ణయించిందని ఆ అధికారి తెలిపారు.

చరిత్రాత్మక సంస్కరణలు

- సీడీఎస్, సైనిక వ్యవహారాల విభాగం ఏర్పాటుపై మోడీ



న్యూఢిల్లీ : రక్షణ శాఖ పరిధిలో కొత్తగా సైనిక వ్యవహారాల విభాగం ఏర్పాటు, త్రిదళాధిపతి(సీడీఎస్) పదవితో కొత్త వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావడాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చరిత్రాత్మక సంస్కరణలుగా అభివర్ణించారు. భారత సైనిక విభాగాన్ని అత్యాధునిక వనరులతో పటిష్ఠం చేయాల్సిన గురుతర బాధ్యత సీడీఎస్‌పై ఉంటుందని ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు. సీడీఎస్‌గా బాధ్యతలు స్వీకరించిన బిపిన్ రావత్‌కు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. దేశ సేవలో అత్యంత నిబద్ధతతో పనిచేసిన అధికారి రావత్ అని మోడీ ప్రశంసించారు. దేశ రక్షణలో అమరులైన వీర జవాన్లందరికీ.. సీడీఎస్ పదవి వ్యవస్థీకృతమవుతున్న సందర్భంగా మోడీ నివాళులర్పించారు. కార్గిల్ యుద్ధంలో పోరాడిన ఎంతో మంది సైనికుల పరాక్రమాన్ని ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. సీడీఎస్‌గా జనరల్ రావత్ నియామకంపై కాంగ్రెస్‌తో సహా పలు ప్రతిపక్షపార్టీలు విమర్శలు గుప్పించాయి. ఈ అంశంపై అనేక ప్రశ్నలు సంధించాయి. ప్రభుత్వం 'తప్పటడుగు వేస్తోంది" అని విమర్శించాయి. సీడీఎస్‌గా జనరల్ రావత్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. మూడు సంవత్సరాలపాటు ఆయన ఈ పదవిలో వుంటారు.

ఢిల్లీలో సీఏఏ వ్యతిరేక ఆందోళనలు

- నూతన సంవత్సర వేడుకలకు యువత దూరం
- నిరసనలో వేలాదిమంది



న్యూఢిల్లీ : నూతన సంవత్సరం వేళ యువత పార్టీలకు దూరంగా ఉంది. పెద్దలు టీవీలకు అంటిపెట్టుకొని ఇంట్లో కూర్చోలేదు. మరి ఏమి చేశారు? ఢిల్లీలోని షహీన్ బాగ్‌లో 2020కి జాతీయగీతంతో స్వాగతం పలుకుతూ...పౌరసత్వ సవరణ చట్టానికి వ్యతిరేకంగా ఆందోళనకు దిగారు. వేలాదిమంది నిరసనలో పాల్గొన్నారు. ఆందోళనకారులు వేదికచుట్టూ చేరుకున్నారు. ఎముకలు కొరికే చలిని సైతం లెక్కచేయకుండా ఆందోళనలో పాల్గొన్నారు. వేడివేడి టీ తాగారు. టార్పాలిన్ పట్టలను కప్పుకున్నారు. వక్తలు ఒక్కక్కరు మాట్లాడుతుండగా ఆందోళనకారులు వేదిక ఇరువైపులా కూర్చొని ఉన్నారు. చాలామంది చేతిలో జాతీయ పతాకాలు రెపరెపలాడాయి. కొంతమంది చేతిలో పౌరసత్వ సవరణ చట్టానికి వ్యతిరేకంగా రూపొందించిన ప్లకార్డులు ఉన్నాయి. ఆజాదీ, ఆజాదీ అంటూ యువత నినదించింది. సరిగ్గా రాత్రి 12 గంటలు కాగానే అక్కడే గుమికూడిన ఆందోళనకారులు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. జనగణమన పాడారు. ఇంక్విలాబ్ జిందాబాద్ నినాదాలిచ్చారు. ఢిల్లీలోని వేర్వేరు ప్రాంతాల నుంచి వచ్చిన వేలాదిమంది యువకులు 2020కి స్వాగతం పలికే పార్టీలకు దుమ్మా కొట్టారు. సీఏఏ వ్యతిరేక ఆందోళనలో పాలుపంచుకున్నారు. స్థానికులు సైతం పెద్దసంఖ్యలో ఆందోళనలో పాల్గొన్నారు. జామియా మిలియా ఇస్లామియాకు షహీన్‌బాగ్ సమీపంలోనే ఉంది. సీఏఏ, ఎన్నార్సీలపై ఆందోళనలకు డిసెంబరు 15 నుంచి ఇది వేదికగా నిలిచింది.

బీజేపీ రాజ్యాంగాన్ని బలహీనపర్చింది



లక్నో : మతతత్వ అజెండాతో బీజేపీ ప్రభుత్వం 2019లో భారత రాజ్యాంగాన్ని బలహీన పరిచిందని బీఎస్పీ ఛీఫ్ మాయావతి బుధవారం ఒక ప్రకటనలో ధ్వజమెత్తారు. సీఏఏ, ఎన్నార్సీ లకు వ్యతిరేకంగా శాంతియుతంగా ఆందోళనలు చేస్తున్న నిరసనకారులను ప్రభుత్వం హింసకు గురి చేసిందని ఆరోపించారు. ఈ నూతన సంవత్సరం గతంలా కాకుండా ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ మతపరమైన భావనలను విడిచి భారత దేశ లౌకిక తత్వాన్ని, భారతీయ సంస్కృతిని రక్షించుకోవాలని పిలుపునిచ్చారు.

ఇద్దరు సైనికుల వీరమరణం

జమ్మూ : జమ్మూకాశ్మీర్‌లోని రాజోరి జిల్లాలోని నియంత్రణా రేఖ దగ్గర విధులు నిర్వహిస్తున్న భద్రతా బలగాలపై పాక్ ఉగ్రవాదులు జరిగిన కాల్పుల్లో ఇద్దరు భారత సైనికులు వీరమరణం పొందినట్లు ఆర్మీ అధికారులు తెలిపారు. ఉగ్రవాదులుగా అనుమానిస్తున్న దుండగులు పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పీఓకే) దగ్గరున్న కరీ తరాయత్ అటవీప్రాంతం నుంచి భారత్‌తోకి చొరబడినట్లు ఆర్మీ పీఆర్ఓ కల్నల్ దేవేంద్ర ఆనంద్ చెప్పారు. నౌషిరా షెక్టార్‌లో ప్రాంతంలో ఉగ్రవాదుల కోసం గాలిస్తున్నట్లు పేర్కొన్నారు.

డీఆర్ఐ అడిషనల్ డీజీ అరెస్టు

న్యూఢిల్లీ : రూ 25 లక్షలు లంచం తీసుకున్నట్లు వచ్చిన అభియోగం మేరకు డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటిలిజెన్స్‌లో అదనపు డైరెక్టర్ జనరల్‌గా విధులు నిర్వహిస్తున్న చంద్ర శేఖర్ సహా ఒక మధ్యవర్తిని అరెస్టు చేసినల్లు సీబీఐ అధికారులు తెలిపారు. ఈ కేసుకు సంబంధించి ఢిల్లీ, నొయిడా, లుధియానా తదితర ప్రాంతాల్లో సోదాలు కొనసాగుతున్నాయని చెప్పారు. కాగా విచారణ సమయంలో అధికారులే లంచం డిమాండు మధ్యవర్తి పేర్కొన్నట్లు తెలిసింది.

రైల్వే బోర్డు చైర్మన్ పదవీకాలం పొడిగింపు

న్యూఢిల్లీ : భారతీయ రైల్వే బోర్డు చైర్మన్‌గా పనిచేస్తున్న వినోద్ కుమార్ యాదవ్ పదవీ కాలాన్ని మరో సంవత్సరం పాటు పొడిగించారు. గత సంవత్సరం పరిపాలన వికేంద్రీకరణలో భాగంగా కొత్తగా ఏర్పాటు చేసిన ఈ పదవిలో ఒక సంవత్సర కాలానికి గత జనవరి 1న ఆయన నియమించబడ్డారు. నేటితో పదవీ కాలం ముగియనుండగా మరో సంవత్సరం పాటు వినోద్ కుమార్‌ను ఆ పదవిలో కొనసాగించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఉత్తరప్రదేశ్‌కు చెందిన వినోద్ కేంద్ర స్థాయిల్లో వివిధ హోదాల్లో పని చేశారు. ఈయన రైల్వేబోర్డు చైర్మన్ పదవితో పాటు భారత ప్రభుత్వ ఎక్స్ అఫిషియో ప్రిన్సిపల్ సెక్రటరీగా పని చేస్తున్నారు.



కోరెగావ్ భీమా యుద్ధ వార్షికోత్సవం

విజయ స్తూపానికి అజిత్ పవార్, ప్రకాష్ అంబేద్కర్ నివాళి

పూనె : కోరెగావ్ భీమా యుద్ధం జరిగి 202 ఏళ్లయిన సందర్భంగా కోరెగావ్ గ్రామంలో ఏర్పాటు చేసిన విజయ స్థూపం వద్ద ప్రముఖులు బుధవారం ఘనంగా నివాళి అర్పించారు. మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి అజిత్ పవార్, వంచిత్ బహుజన్ అగాధి అధ్యక్షుడు ప్రకాష్ అంబేద్కర్ జయస్థంభం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. కోరెగావ్ భీమా సమీపంలో గల ఈ విజయస్థూపం వద్ద ప్రతిఏటా జరిగే ఉత్సవాలకు లక్షలాదిమంది హాజరవుతారు. బ్రిటీష్ ఈస్టిండియా కంపెనీ, మరాఠాకు చెందిన పెష్వా వర్గానికి మధ్య 1818 జనవరి 1న యుద్ధం జరిగింది. ఇందులో వేలాది మంది అమరులయ్యారు. అయినా బ్రిటీషర్లపై విజయం సాధించారు. నాటి నుంచి ఇక్కడ వార్షికోత్సవాలు జరుగుతాయి. ద్విశతాబ్ది ఉత్సవాల సందర్భంగా 2018 జనవరి 1న హింస చెలరేగిన విషయం విదితమే. ఇందులో ఒకరు చనిపోగా, అనేకమంది గాయపడ్డారు. విజయస్తంభం వద్ద జరిగే ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. మహారాష్ట్ర ప్రజల తరపున తాను ఇక్కడ శ్రద్ధాంజలి ఘటించడానికి వచ్చానని అజిత్ పవార్ చెప్పారు. ఈ స్తంభానికి చరిత్ర ఉంది. ప్రతి ఏడాది ఇక్కడికి లక్షలాదిమంది ప్రజలు వస్తారు. రెండేళ్ల క్రితం ఇక్కడ దురదృష్టకర ఘటనలు జరిగాయి. ప్రభుత్వం అప్రమత్తంగానే వ్యవహరించింది. భారీ పోలీసు బందోబస్తు నిర్వహించారని పవార్ అన్నారు. శాంతియుతంగా యుద్ధ స్మారక చిహ్నాన్ని సందర్శించాల్సిందిగా ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఊహాగానాలను నమ్మరాదని విన్నవించారు. ప్రకాష్ అంబేద్కర్ కూడా నివాళి అర్పించారు.

మోడీ సర్కారు న్యూ ఇయర్ గిఫ్ట్

రైల్వే చార్జీలు, గ్యాస్ ధరల పెంపుపై విపక్షాల ఆగ్రహం

న్యూఢిల్లీ : రైలు, గ్యాస్ ధరల పెంపుపై విపక్షాలు బుధవారం తీవ్ర ఆగ్రహం వెలిబుచ్చాయి. రైలు, గ్యాస్ వినియోగదారులకు మోడీ సర్కారు ఇచ్చిన నూతన సంవత్సర కానుక ఇదని వ్యాఖ్యానించాయి. కేంద్ర ప్రభుత్వం సామాన్యులను మరింత ఆర్థికసంక్షోభంలోకి నెట్టిందని విమర్శించాయి. ఇది ముమ్మాటికీ వాతల ప్రభుత్వమని, ప్రజలను పట్టించుకున్న దాఖలాలు ఏమాత్రం కనిపించడం లేదని కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, ఇతర ప్రతిపక్షాలు నిందించాయి. రైల్వే చార్జీలు, ఎల్పీజీ సిలిండర్ ధర పెంపును కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండించింది. సామాన్యులను ఆర్థిక సంక్షోభంలోకి నెట్టడమే మోడీ సర్కారు లక్ష్యంగా కనిపిస్తోందని విమర్శించింది. ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉన్న ఈ సమయంలో ఈ పెంచడ మేమిటని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సుస్మిత దేవ్ సూటిగా ప్రశ్నించింది. రైల్వే, గ్యాస్ ధర పెంపు పేద ప్రజలకు అన్యాయం చేయడమేనని వ్యాఖ్యానించారు. ఇదేనా సామాన్యులకు మోడా ప్రభుత్వం ఇచ్చిన నూతన సంవత్సర కానుక అని నిలదీశారు. గ్యాస్, ఆర్జీసీ చార్జీలు పెంచడాన్ని సీపీఐ, సీపీఎం తీవ్రంగా వ్యతిరేకించాయి. ఇది ప్రజలకు మోడీ సర్కారు ఇచ్చిన కొత్త సంవత్సర కానుకని ఎద్దేవా చేశాయి. రైల్వే చార్జీలు, గ్యాస్ ధరల పెంపుతో మోడీ సర్కారు ఈ ఏడాదిని ప్రారంభించిందని, నిరుద్యోగం, పెరిగిపోతున్న ఆహారధాన్యాల ధరలు, గ్రామీణ వేతనాలు పడిపోవడం వంటి సమస్యల నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికి మోడీ సర్కారు నానాతం టాలు పడుతోందని వామపక్షాలు విమర్శించాయి. రైలు చార్జీల పెంపును మోడీ ప్రభుత్వ కానుకగా అభివర్ణించాయి.

ఢిల్లీ సీఎం అభ్యర్థిని నిర్ణయించలేదు : బీజేపీ

న్యూఢిల్లీ : ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ తరపున సీఎం అభ్యర్థిగా ఎవ్వరినీ ఎంపిక చేయలేదని కేంద్ర మంత్రి ప్రకాష్ జవడేకర్ బుధవారం పేర్కొన్నారు. ఢిల్లీ రాష్ట్ర ఇన్‌చార్జ్‌గా ఉన్న జవడేకర్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇప్పటిదాకా సీఎం అభ్యర్థి ఎవరు అన్నదానిపై చర్చ జరుగలేదని చెప్పారు. సీఎం అభ్యర్థి ఎవరనేది జాతీయ నాయకత్వం నిర్ణయిస్తుందన్నారు. త్వరలో జరుగనున్న రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ దేశ వ్యాప్తంగా చేపట్టిన సంస్కరణల ఆధారంగా ఆశావాహ దృక్పథంతో పోటీ చేయనున్నట్లు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ చేపట్టిన సుపరిపాలన ఆధారంగా ఎన్నికల బరిలోకి దిగనున్నట్లు ప్రకటించారు. పౌరసత్వ సవరణ చట్టం విషయంలో ఏఏపీ, కాంగ్రెస్ పార్టీలు హింసను ప్రేరేపించాయని ఆరోపించారు.

ట్రిపుల్ తలాక్, జడ్జీల పెంపు..

- 2019లో న్యాయశాఖ కీలక నిర్ణయాలివే..
- ఆలిండియా జ్యుడిషియల్ సర్వీసెస్ ఏర్పాటుపై దృష్టి

న్యూఢిల్లీ : ట్రిపుల్ తలాక్ నిషేధం, జడ్జీల పెంపుతో న్యాయశాఖకు 2019 సంవత్సరం కీలకంగా నిలిచింది. ట్రిపుల్ తలాక్‌ను నిషేధించడాన్ని ఏకంగా చట్టాన్ని తీసుకొచ్చారు. ముస్లిం మహిళల (వివాహ హక్కుల పరిరక్షణ) బిల్లు, 2019నకు జూలైలో పార్లమెంటు ఆమోదం లభించింది. ఏకకాలంలో మూడుసార్లు తలాక్ చెప్పడం లేదా ఎస్ఎంఎస్, వాట్సాప్ లేదా ఇతర మాధ్యమాల ద్వారా తలాక్ చెబితే ఆ భర్తకు మూడేళ్ల వరకు జైలుశిక్ష లేదా జరిమానా, కొన్ని సందర్భాల్లో రెండింటిని విధించే అవకాశముంటుంది. ఈ ఏడాదిలోనే సుప్రీంకోర్టులో జడ్జిల సంఖ్య ఎన్నడూ లేని విధంగా 34కు పెరిగింది. హైకోర్టులు, కింది స్థాయి కోర్టుల్లో ఖాళీలూ పెరిగాయి. సబార్డినేట్ కోర్టుల్లో జడ్జిలను నియమించేందుకు 'ఆలిండియా జ్యుడిషియల్ సర్వీస్'ను ఏర్పాటు చేసేందుకు న్యాయశాఖ కసరత్తు చేస్తోంది. ఇందుకోసం అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలతో పాటు 25 హైకోర్టుల మధ్య ఏకాభిప్రాయానికి కృషిచేస్తోంది. దీనేనే 2020లో మొదటి పనిగా పెట్టుకుంది. హైకోర్టుల్లో ఖాళీల భర్తీపైనా ప్రధానంగా దృష్టిని సారించనుంది. ఈ ఏడాది సగటున 400కుపైగా ఖాళీలున్నట్లు అధికారిక సమాచారం. సబార్డినేట్ కోర్టుల్లో ఐదు వేలకుపైగా జ్యుడిషియల్ ఆఫీసర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అందుకోసమే ఆలిండియా జ్యుడిషియల్ సర్వీసెస్ ఏర్పాటునకు న్యాయశాఖ సంకల్పించింది. జిల్లాలో, సబార్డినేట్ కోర్టుల్లో నిర్దేశిత జ్యుడిషియల్ ఆఫీసర్లు సంఖ్య 22,644 కాగా ప్రస్తుతం 17,509 మంది ఉన్నారు. మరో 5,135 పోస్టులు భర్తీ చేయాల్సివుంది. జ్యుడిషియల్ ఆఫీసర్ల నియామకాన్ని రాష్ట్రాలు, హైకోర్టులు చూసుకుంటాయని, పాన్-ఇండియా ప్రవేశపరీక్షల బాధ్యతలను యూపీఎస్సీకి అప్పగించాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. దేశంలోని కిందిస్థాయి న్యాయస్థానాలకు వేరొక కేడర్ ఉండాలంటూ మోడీ ప్రభుత్వం కొత్త ప్రతిపాదన చేసింది. ఆలిండియా జ్యుడిషియల్ సర్వీస్ ఏర్పాటుపై రాష్ట్రాల ప్రభుత్వాలకు, సంబంధిత హైకోర్టులకు మధ్య ఏకాభిప్రాయం కుదరలేదు. కింది స్థాయి కోర్టుల్లో ఉత్తర్వులను రాసేందుకు ప్రాంతీయ భాషను వినియోగించేందుకుగాను కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రొసీజర్ (సీఆర్‌పీసీ), కోడ్ ఆఫ్ సివిల్ ప్రొసీజర్ (సీపీసీ) అధికారులను అనేక రాష్ట్రాలు వినియోగించడం సమస్యగా మారింది. ఇదే జరిగితే తమిళనాడుకు చెందిన వ్యక్తి ఉత్తరప్రదేశ్‌లో లేదా బీహార్‌లో కోర్టు కార్యకలాపాలను చేపట్టడం కష్టమవుతుంది. ఈ నేపథ్యంలో ఈ ప్రతిపాదన తిరస్కరణకు గురైంది. ఆలిండియా సర్వీస్ ఏర్పాటైతే రాష్ట్రాల జ్యుడిషియల్ సర్వీసెస్ ఆఫీసర్ల కెరీర్ దెబ్బతింటుందన్న వాదన కూడా తిరస్కృతికి మరో కారణంగా ఉంది.

ఎల్డీఎఫ్ హయాంలో కేరళ టాప్

- ఒకే వేదికపై అధికార, ప్రతిపక్షం నిరసన తెలిపిన అరుదైన ఘటన
- బీజేపీ, మితవాదశక్తులకు మింగుడుపడని ప్రభుత్వ చర్యలు



తిరువనంతపురం : కేరళలో 2019లో అరుదైన ఘటన చోటుచేసుకుంది. దేశంలో ఎక్కడా, ఎన్నడూ లేనివిధంగా అధికార, ప్రతిపక్షం కలిసి ఒకే వేదికపై నిరసన కార్యక్రమం చేపట్టాయి. 2019వ సంవత్సరంలో పాలక ఎల్డీఎఫ్‌కు కొన్ని చేదు ఘటనలు ఎదురైనప్పటికీ విజయాలే ఎక్కువగా నమోదయ్యాయి. అనేక రంగాలలో రాష్ట్రాన్ని దేశాన్ని అగ్రగామిగా ఎల్డీఎఫ్ ప్రభుత్వం నిలిపింది. శబరిమలలోని అయ్యప్ప ఆలయంలోకి అన్ని వయస్కుల మహిళలను అనుమతించాలన్న సుప్రీంకోర్టు ఆదేశాలను ఎల్డీఎఫ్ ప్రభుత్వం అమలు చేయడం బీజేపీ, ఇతర శక్తులకు మింగుడుపడలేదు. నిరసనలను లెక్కచేయకుండా ఇద్దరు యువ మహిళలు ఆలయంలోకి ప్రవేశించడం చర్చనీయాంశమైంది. లోక్‌సభ ఎన్నికలలో యూడీఎఫ్ ఘన విజయం సాధించింది. రాహుల్ గాంధీని రాష్ట్రం నుంచి పోటీకి నిలపాలన్న కాంగ్రెస్ పార్టీ నిర్ణయం అందరినీ ఆశ్చర్యంలో ముంచింది. రాష్ట్రంలోని వాయనాడ్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి రాహుల్ అత్యధిక మెజారిటీతో విజయం సాధించారు. వరుసగా రెండో సంవత్సరం కూడా వరదలు రాష్ట్రంలో విధ్వంసం సృష్టించాయి. భారీ వర్షాలు, వరదలలో వంద మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు.

కేంద్రంలో నరేంద్రమోడీ నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం తీసుకువచ్చిన పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ)ని నిరసిస్తూ పాలక లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ (ఎల్డీఎఫ్), ప్రతిపక్ష యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (యూడీఎఫ్), బీజేపీ ఏతర ఇతర పక్షాలు ఉమ్మడిగా తిరువనంతపురంలోని మృతవీరుల స్మారక కేంద్రం వెలుపల 'సత్యాగ్రహం' నిర్వహించాయి. ముఖ్యమంత్రి పినరాయి విజయన్, ప్రతిపక్ష నాయకుడు రమేష్ చెన్నితలా ఈ సత్యాగ్రహానికి నాయకత్వం వహించారు. ఈ వివాదాస్పద చట్టాన్ని వెంటనే ఉపసంహరించు కోవాలని ఈ సందర్భంగా వారు డిమాండు చేశారు. ఈ సత్యాగ్రహంలో డజన్ల కొలది ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్ నాయకులు, సినీ, నాటక, సాంస్కృతిక, సాహిత్య రంగాల నుంచి ప్రముఖులు పాల్గొన్నారు. సీఏఏని రద్దుచేయాలని కోరుతూ కేరళ అసెంబ్లీ తీర్మానాన్ని ఆమోదించింది. శాసనసభ ప్రత్యేక సమావేశం మంగళవారం జరిగింది. సీఏఏను రద్దుచేయాలని కోరుతూ ప్రవేశపెట్టిన తీర్మానానికి పాలక ఎల్డీఎఫ్, ప్రతిపక్ష యూడీఎఫ్ మద్దతు ప్రకటించాయి. బీజేపీ ఏకైక ఎమ్మెల్యే, కేంద్ర మాజీ మంత్రి ఒ. రాజగోపాల్ ఒక్కరే తీర్మానాన్ని వ్యతిరేకించారు. ముఖ్యమంత్రి పినరాయి విజయన్ ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని శాసనసభ ఆమోదించింది. పార్లమెంట్, అసెంబ్లీలో ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లు మరో దశాబ్దం పొడిగింపునకు ఆమోదం తెలిపేందుకు శాసనసభ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. అయితే, సీఏఏపై ప్రజలలో తీవ్రస్థాయిలో ఆందోళనలు వ్యక్తమౌతున్న దృష్ట్యా ఈ తీర్మానాన్ని కూడా సభ చేపట్టింది. వివాదాస్పద చట్టాన్ని తాము అమలుచేయబోమని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రకటించినప్పటికీ ఈ విధమైన తీర్మానాన్ని ఆమోదించిన మొట్టమొదటి రాష్ట్రంగా కేరళ నిలిచింది.

ఇకపై అన్ని రైళ్లలోనూ ఆ సేవలు..!

న్యూఢిల్లీ : ప్రయాణికుల ప్రయాణం ఇకపై మరింత సురక్షితంగా, సుఖవంతం చేసే క్రమంలో భారతీయ రైల్వే సేవలను మరింత విస్తృత పరచనుంది. 2022 మార్చి కల్లా ప్రతి రైల్వే స్టేషన్‌లోనూ, రైలులోని ప్రతి బోగీలోనూ సీసీ కెమెరాలను అమరుస్తామని రైల్వే బోర్డు చైర్మన్ వీకే యాదవ్ వెల్లడించారు. దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 530 రైల్వే స్టేషన్లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైల్వేబోర్డు చైర్మన్ వీకే యాదవ్ మాట్లాడుతూ.. రైల్వే స్టేషన్, రైళ్లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసేందుకు ఇప్పటికే టెండర్లను ఆహ్వానిస్తున్నామని తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న రైల్వే స్టేషన్ల పరిసరాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు రూ.500 కోట్ల నిర్భయ ఫండ్ నిధులు వచ్చాయన్నారు. 6,100 స్టేషన్లు, 58 వేలకు పైగా రైల్వే బోగిల్లో సీసీ టీవీ కెమెరాల ఏర్పాటుకు రైల్వేశాఖ రూ.2,000 కోట్లు కేటాయించిందని తెలిపారు. ఫేసియల్ రికగ్నేషన్, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో నిందితులను గుర్తిస్తాం. ప్యాసింజర్ల ప్రైవసీకి ఎలాంటి ఇబ్బందులు లేకుండా కెమెరాలను కామన్ ఏరియాల్లో ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు .

రాజకీయాలకు దూరంగా ఉంటాం



- సైనిక, వాయు, నౌకాదళాల మధ్య మరింత సమన్వయానికి కృషి
- ప్రభుత్వం చెప్పింది చేయడమే మా విధి
- సీడీఎస్ బిపిన్ రావత్

న్యూఢిల్లీ : త్రిదళాధిపతి(సీడీఎస్)గా నూతనంగా నియమితులైన జనరల్ బిపిన్ రావత్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు ఢిల్లీలోని జాతీయ యుద్ధ స్మారక చిహ్నం వద్ద అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం సైనిక గౌరవ వందనం స్వీకరించారు. సైనిక దళాల్లో రాజకీయజోక్యం పెరిగిపోతోందన్న ఆరోపణలపై ఈ సందర్భంగా ఆయన వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. తాము అధికారంలో ఉన్న ప్రభుత్వ ఆదేశాల మేరకే పనిచేస్తామని.. రాజకీయాలకు దూరంగా ఉంటామని వివరించారు. కేంద్రంలో ఎవరు అధికారంలో ఉన్న వారి సూచనల ప్రకారం పనిచేస్తామని తెలిపారు. ఆర్మీ, వాయు, నౌకాదళ సేనలు కలిసి ఒకే జట్టుగా పనిచేస్తాయని చెపుతూ ఈ మూడింటి మధ్య మరింత సమన్వయం కోసం కృషి చేయనున్నట్లు చెప్పారు. గతంలో పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ)పై చెలరేగిన ఆందోళనలు హింసాత్మకంగా మారడానికి నేతలే కారణమంటూ ఆర్మీ చీఫ్ జనరల్ బిపిన్ రావత్ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమైన విషయం తెలిసిందే. సీడీఎస్ విధులపైనా స్పష్టతనిచ్చారు. "సీడీఎస్‌కి స్పష్టమైన లక్ష్యాలు ఉన్నాయి. మూడు దళాలు సమన్వయంతో పనిచేసేలా చూడాలి. మేమంతా ఒక బృందంగా పనిచేస్తాం. మూడు దళాలు విడివిడిగా సాధించే ఫలితాల కంటే.. కలిసి పనిచేస్తే వచ్చే ఫలితం మరింత మెరుగ్గా ఉండాలి. దాన్ని సాధించేందుకు సమన్వయంతో ముందుకు సాగాల్సిన అవసరం ఉంది" అని రావత్ వివరించారు. వనరుల్ని సద్వినియోగపరచుకోవడం, సంయుక్త శిక్షణపైనా సీడీఎస్ దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. పాకిస్థాన్, చైనా సరిహద్దుల వెంబడి ఉత్పన్నమయ్యే భద్రతా సవాళ్లను ఎదుర్కొనేందుకు భారత సైన్యం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని మంగళవారం జనరల్ బిపిన్ రావత్ పేర్కొన్న విషయం తెలిసిందే. మంగళవారం ఆయన సైన్యాధిపతిగా పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా సైన్యం ఆయనకు గౌరవ వందనం సమర్పించింది. జాతీయ యుద్ధ స్మారకం వద్ద అమరజవాన్లకు ఆయన నివాళులర్పించి మాట్లాడారు. రక్షణశాఖ పరిధిలో కొత్తగా ఏర్పాటైన సైనిక వ్యవహారాల విభాగానికీ రావత్ నాయకత్వం వహిస్తారు. సైన్యాధిపతి మనోజ్ ముకుంద్ నరవాణే, వాయుసేన అధిపతి రాకేశ్ కుమార్ సింగ్ భదౌరియా, నౌకాదళ అధిపతి కరంబీర్ సింగ్‌తో పాటు పలువురు సీనియర్ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
స్పెషల్ కలెక్టరు వారి కార్యాలయము, శ్రీశైలం ప్రాజెక్టు, కర్నూలు

ఆర్‌సి.నెం.బి4/376/2018 తేది: 16.12.2019

ఫారము-7

(విభాగం 19(1) మరియు నియమము 25(1) మేరకు)

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్ట పరచిన అనంతపురము జిల్లా, బెలుగుప్ప మండలములో గల నర్సాపురం గ్రామము మరియు కనేకల్ మండలంలోని మాల్యం, హనకనహల్, సోల్లపురము మరియు యెన్.హనుమాపురం గ్రామములలో వున్న ఎకరములు 69.27 భూములను ప్రజా ప్రయోజనమునకై అనగా **హంద్రీనీవా సుజల ప్రవంతి ప్రాజెక్ట్ నందలి మాల్యం బ్రాంచి కెనాల్‌కు సంబంధించిన డిస్ట్రిబ్యూటరీలు మరియు మైనర్ కాలువల త్రవ్వకాల కొరకు** అవసరమైనట్లు స్పెషల్ కలెక్టర్, శ్రీశైలం ప్రాజెక్ట్, కర్నూలు వారు భావించివున్నారు. భూములు ప్రజా ప్రయోజనార్థం సేకరించుటలో ఆసక్తిగల వ్యక్తుల ఆక్షేపణలు మరియు వాటిని చట్టం 30 (కేంద్ర చట్టం) విభాగం 15 ప్రకారం విచారించిన పిమ్మట ఈ క్రింది షెడ్యూలులోని భూములు సేకరించుటకు స్పెషల్ కలెక్టర్, శ్రీశైలం ప్రాజెక్ట్, కర్నూలు వారు సంతృప్తి చెందివున్నారు మరియు భూసేకరణ కొరకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డివిజన్ నెం.5, గుంతకల్ వారు భూసేకరణకు కావలసిన మొత్తమును ఆన్‌లైన్ నందు డిపాజిట్ చేసివున్నందున, 2013వ సంవత్సరపు చట్టం 30 (కేంద్ర చట్టం) లోని విభాగము 19(1) మేరకు ఈ క్రింది డిక్లరేషన్ చేయుచున్నారు.

ఈ భూసముపార్జన వలన సంబంధిత రైతులు కేవలం కొద్ది భూమిని మాత్రమే కోల్పోవుచున్నారు. వ్యవసాయ కూలీలుగాని, వృత్తి కళాకారులు కాని ఈ భూసముపార్జన వలన వారి జీవనోపాధిని కోల్పోవడం లేదు. ఎటువంటి నివాస గృహాలు కోల్పోవడం లేదు కనుక కుటుంబాల పునరావాసం ఆవశ్యకత కలుగలేదు.

ఈ క్రింది షెడ్యూలు నందు కనపరచిన 69.27ఎ ల విస్తీర్ణం గల పట్టా భూములను అంతియే గాని కొంచం తక్కువ ఎక్కువ గాని ప్రజా ప్రయోజనమునకై అనగా హంద్రీనీవా సుజల ప్రవంతి ప్రాజెక్టుకు సంబంధించి హంద్రీనీవా సుజల ప్రవంతి ప్రాజెక్ట్ నందలి మాల్యం బ్రాంచి కెనాల్‌కు సంబంధించిన డిస్ట్రిబ్యూటరీలు మరియు మైనర్ కాలువల త్రవ్వకాల కొరకు అవసరము అయినట్లు 2013వ సంవత్సరపు 30వ చట్టం (కేంద్ర చట్టం 30/2013) లోని విభాగము 19(1) మేరకు స్పెషల్ కలెక్టర్, శ్రీశైలం ప్రాజెక్ట్, కర్నూలు వారు ప్రకటించు చున్నారు. సదరు భూములకు సంబంధించిన ప్లానును ప్రత్యేక ఉప కలెక్టరు, భూసేకరణ, హంద్రీనీవా సుజల ప్రవంతి కార్యాలయము యూనిట్-2, అనంతపురము వారి కార్యాలయము నందు కార్యాలయ పని వేళలలో పని దినములలో తనిఖీ చేసుకొనవచ్చును.

డిక్లరేషన్

జిల్లా: అనంతపురము

వరుస సంఖ్య	సర్వే నెంబరు	మొత్తం విస్తీర్ణం ఎకరాలు	సబ్ డివిజన్ నెం.	భూసేకరణ విస్తీర్ణం (ఎ.సెం.లలో)	పట్టాదారు పేరు మరియు అనుభవదారు పేరు	సరిహద్దులు ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	చెట్లు, కట్టడములు మరియు ఇతరములు
22L మైనర్ మాల్యం బ్రాంచ్ కెనాల్ - మాల్యం గ్రామము, కనేకల్ మండలము										
1	232	71.51	232-G2	0.22	ముల్లా మున్నా బీ భర్త యెమ్.పి ఆదామ్ సాబ్	223	గ్రామం కాలేకుర్తి	268	233, 234	సాగు భూమి
2				0.22	ముల్లా రసూల్ బీ భర్త దీవాన్ సాబ్					
3				0.22	యెమ్. యున్నుష్ తండ్రి యెమ్. చిన్న ఫక్రుద్దీన్					
4				0.22	యెం. ఖాజా భాని భర్త టైలర్ ఫక్రుద్దీన్					
5				0.22	యెమ్. ఆదామ్ సాబ్ తండ్రి యెమ్ హుస్సైన్ పీరా సాబ్					
	మొత్తం			1.10						
13R మైనర్ మాల్యం బ్రాంచ్ కెనాల్ - మాల్యం గ్రామము, కనేకల్ మండలము										
1	337	34.83	337-2	1.01	1. కె. చౌడప్ప తండ్రి కె. నాగప్ప	గ్రామ. సం.56 సోల్లా పురం	గ్రామ. సం.51 హనకనహల్	338	336	సాగు భూమి
2				1.84	2. కె. మల్లేశప్ప తండ్రి నాగప్ప					
	మొత్తం			2.85						
13R మైనర్ మాల్యం బ్రాంచ్ కెనాల్ - సొల్లాపురం గ్రామము, కనేకల్ మండలము										
1	45-B1	40.45	45-B1B	0.18	1. యెన్ కృష్ణ బాబు తండ్రి యెన్ వీరప్ప	V.No. 45	46-B2B	45-B1A	45-B1C	సాగు భూమి
2				0.40	2. జి. జగన్నాథ తండ్రి జారుట్లప్ప					
3				0.42	3. జి. వేమక్క భర్త జి. పెద్దరామన్న					
4	45-B2	1.63	45-B2B	0.12	యెన్ కృష్ణ బాబు తండ్రి ఎన్. వీరప్ప	46-B1B	46	46-B2A	46-B2C	సాగు భూమి
5	46-A	11.42	46-A2	1.12	డి. హుస్సైన్ పీరా తండ్రి డి వన్నూర్ స్వామీ	45	46-B2	46-A3	46-A1	సాగు భూమి
6	46-B	10.89	46-B2	0.57	టీ. కీర్తి తండ్రి టీ. వెంకటేశులు	46-B2	142	46-B3	46-B1	సాగు భూమి
				0.26	జి.కే. జయరాములు తండ్రి జి.కే. శ్రీరాములు					
				1.27	కే. మంగమ్మ భర్త కే. గోపాల్					
7	138-B	19.06	138-B2	0.03	జి. విజయలక్ష్మి భర్త జి. పెద్ద రామమూర్తి	144	145	138-B1	144	సాగు భూమి
8	140-B1	6.15	140-B1B	1.98	బి. జయలక్ష్మి భర్త బీ.రాంబాబు	140-B1C	142, 140-A2B	140-B1B	141	సాగు భూమి
9	140-B3	0.15	140-B3B	0.05	బి. జయలక్ష్మి భర్త బీ.రాంబాబు	140-A2B	144	140-B3C	140-B3A	సాగు భూమి
10	141-A	6.21	141-A2	0.31	కొంకా గోపాల్ తండ్రి కే. హనుమంతప్ప	142	145	140	141-A1	సాగు భూమి
11	142	8.27	142-2	0.40	టీ. చిన్న గోవిందప్ప తండ్రి టీ నారాయనప్ప	46	141, 140	142-3	142-1	సాగు భూమి
12	144	93.80	144-2	0.61	యెస్. చంద్రనాధ్ తండ్రి యెస్. పెద్దహనుమంతప్ప	140	138, 145	144-3	144-1	సాగు భూమి
13				0.63	యెస్. విజయకుమార్ తండ్రి యెస్. పెద్దహనుమంతప్ప					
14				0.60	యెస్. సంతోష్ తండ్రి యెస్. రఘురాముడు					
15				0.61	యెస్. భీమప్ప తండ్రి యెస్. పెద్దహనుమంతప్ప					
16				0.53	యెస్. అంజనేయులు తండ్రి యెస్. వీరప్ప					
17	145	13.40	145-2	1.64	జి. విజయలక్ష్మి భర్త జి.పెద్ద రామమూర్తి	138, 144	146	145-1	145-3	సాగు భూమి
18	146	25.24	146-2	0.81	కె. తిమ్మా రెడ్డి తండ్రి నారాయణ రెడ్డి	145, 156	157	146-3	146-1	సాగు భూమి
19				0.71	కె. విజయమ్మ భర్త కె. భాస్కర్ రెడ్డి					
20				0.90	యెస్. భాగ్యధా రెడ్డి తండ్రి యెస్. రామచంద్రారెడ్డి					
21				0.40	యెస్. రామమోహన్ రెడ్డి తండ్రి యెస్. రామచంద్రా రెడ్డి					
22	147	29.87	147-2	0.28	కె. గోపాల్ తండ్రి కె. నెట్టికల్లప్ప	146, 156	157	147-1	147-3	సాగు భూమి
23				1.28	కె. ప్రకాష్ తండ్రి కె. నెట్టికల్లప్ప					
24	156	24.27	156-2	0.09	యెస్. అంబమ్మ భర్త యెస్. భాగ్యధర్ రెడ్డి	146	147	147	156-1	సాగు భూమి
25	157	17.93	157-A2	1.09	శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం (దేవాదాయ భూములు)	147	158	157-A3	156-A1	సాగు భూమి
26	158	45.41	158-A2	0.73	1. కోరే మానెమ్మ భర్త కే. సిందెగేరి	157	159	158-A3	158-A1	సాగు భూమి
27				0.24	కే. సాగర్ రెడ్డి తండ్రి కే.మీనాక్షి రెడ్డి					
28				0.20	కే. పంపా రెడ్డి తండ్రి కే. వెంకటరెడ్డి					
29				0.25	హెచ్. తిప్పమ్మ భర్త హెచ్ నాగరాజు					
30				0.29	యెస్. రఘునాథ రెడ్డి తండ్రి యెస్. వేమా రెడ్డి					
31	159-D1	26.92	159-D1B	1.05	శ్రీ కన్యకాపరమేశ్వరి దేవస్థానం (దేవాదాయ భూములు)	158	159-D2B	159 D1C	159-D1A	సాగు భూమి
32	162-A2	6.46	162-A2B	1.44	జి. సరస్వతమ్మ భర్త జి. గుర్రప్ప లేట్	162-A2A, A1A	162-A1B	162-A2C	161	సాగు భూమి
33	163-A2	4.61	163-A2B	0.71	కే. మహాలక్ష్మి భర్త. కే. శేషప్ప	162	170	163-A2C	163 A2A	సాగు భూమి
34	167	46.32	167-2	0.59	యెస్. బలరామ రెడ్డి తండ్రి యెస్.రామచంద్రారెడ్డి	169	168	167-1	167-3	సాగు భూమి
35				0.21	కే. రవీంద్రా రెడ్డి తండ్రి కే. నారాయణ రెడ్డి					సాగు భూమి
36				0.43	జి. రామమ్మ భర్త జి. వెంకటరామి రెడ్డి					సాగు భూమి
37				0.42	కాపు లక్ష్మి దేవి భర్త కే. తిమ్మా రెడ్డి					సాగు భూమి
38				0.56	కే. శివరామి రెడ్డి తండ్రి కే. మాధవ రెడ్డి					సాగు భూమి
39	168-A	0.84	168-A2	0.11	యెస్. బలరామి రెడ్డి తండ్రి యెస్ రామచంద్రా రెడ్డి	167	168-B2	168 A3	168-A1	సాగు భూమి
40	168-B	14.58	168-B2	0.28	యెమ్. జయచంద్రారెడ్డి తండ్రి యెమ్. హనుమంత రెడ్డి	168-A2	168-C2	168-B3, A2	168-B1,A1	సాగు భూమి
41				0.45	యెస్. భార్గవి తండ్రి యెస్ రామమోహన్ రెడ్డి					
42	168-C	3.86	168-C2	0.96	జె.పి లాలూ స్వామి తండ్రి చిన్న కాశీమప్ప	168-B2	168-D2	168-C3	168-C1	సాగు భూమి
43	168-D	2.37	168-D2	0.66	పింజారి హుస్సైన్ బీ భర్త పీ. ఖాజా	168-C2	168-E1	168-D3	168-D1	సాగు భూమి
44	168-E	3.39	168-E1	0.15	యెస్. వెంకటేశ్వర్ రెడ్డి తండ్రి లక్ష్మీకాంత్ రెడ్డి	168-D2	174	168-E2	174	సాగు భూమి
45				0.19	యెస్. సంతోష్ కుమార్ రెడ్డి తండ్రి యెస్. సంజీవ రెడ్డి					సాగు భూమి
46	169	6.41	169-2	0.19	కే. శివరామి రెడ్డి తండ్రి కే మాధవ రెడ్డి	170	167	163-G	169-3	సాగు భూమి
47				0.34	కాపు లక్ష్మీ దేవి భర్త కే. తిమ్మా రెడ్డి					
48	170-A2	38.24	170-A2B	0.87	వై. రాజశేఖర్ రెడ్డి తండ్రి సీతారామిరెడ్డి	163	169	170-A2C	171-A2A	సాగు భూమి
49				0.65	వై సత్యనారాయణ రెడ్డి తండ్రి వై. శేషా రెడ్డి					
50	174-D	4.92	174-D2	0.33	యెస్. వెంకటేశ్వర్ రెడ్డి తండ్రి యెస్. లక్ష్మీకాంత్ రెడ్డి	168, D3	B1, 175	175, D3	D1C	సాగు భూమి
51				0.32	యెస్. సంతోష్ కుమార్ రెడ్డి తండ్రి యెస్. సంజీవ రెడ్డి					సాగు భూమి
52	175	34.88	175-2	2.09	గోణపత్తి సుధాకర్ రెడ్డి తండ్రి జి. ఈశ్వర్ రెడ్డి	176, 179, 180	No.52 Malyam	182	168, 174	సాగు భూమి
	మొత్తం			31.00						
13R మైనర్ మాల్యం బ్రాంచ్ కెనాల్ - హనకనహాళ్ గ్రామము, కనేకల్ మండలము										
1	289-1	22.66	289-1B	0.32	1. కుమ్మతి ప్రకాష్ రెడ్డి తండ్రి చెన్నా రెడ్డి	290	గ్రామ సం. 52 మాల్యమ్	288	291	సాగు భూమి
2				0.72	2. కే రాజేశ్వరి భర్త చెన్నా రెడ్డి					
3				0.41	3. కొప్పుల తిప్పెయ: తండ్రి కే. గోవిందప్ప					
4				0.30	4. కే. యుగంధర్ రెడ్డి తండ్రి శివా రెడ్డి					
5				0.30	5. కే. పవన్ కుమార్ రెడ్డి తండ్రి శివా రెడ్డి					
6				0.25	6. కే. శ్రీరాములు తండ్రి కే. యెర్రిస్వామి					
7				0.25	7. బి. అజయ్ కుమార్ తండ్రి అయ్యప్ప					
8				0.15	8. వెంకటేశ్వర్లు తండ్రి సంజీవ రెడ్డి					
9	290	10.63	290-2	0.53	1. కే. శ్రీరాములు తండ్రి చెన్నప్ప	గ్రామ సం. 52 మాల్యమ్	289	288	291	సాగు భూమి
10				0.57	2. కే. మంజునాధ రెడ్డి తండ్రి ప్రకాష్ రెడ్డి					
11				0.57	3. కుమ్మతి ప్రకాష్ తండ్రి చెన్నా రెడ్డి					
	మొత్తం			4.08						
13R మైనర్ మాల్యం బ్రాంచ్ కెనాల్ - ఎస్. హనుమాపురం గ్రామము, కనేకల్ మండలము										
1	99-A	9.56	99-A2	0.77	1. జి.యెస్. లలితా చౌదరి తండ్రి రామచంద్రప్ప	100	99-A3	99-A1	99-A1	సాగు భూమి
2				0.68	2. జి.యెస్. భాస్కర ప్రసాద్ తండ్రి తిమ్మప్ప					
3	99-B	12.24	99-B2	0.11	జి.యెస్. పెద్ద తిప్పెయ్య తండ్రి జి.సుబ్బారాయుడు	99-B1	99-B1	127-B2	99-A2	సాగు భూమి
4	100	13.63	100-2	0.31	1. జి.యెస్. లలితా చౌదరి తండ్రి రామచంద్రప్ప	100-1	100-1	99-A2 & B2	100-3	సాగు భూమి
5				0.61	2. జి.యెస్. భాస్కర ప్రసాద్ తండ్రి తిమ్మప్ప					
6				0.21	3. జి.యెస్. వెంకటమ్మ తండ్రి రామచంద్రప్ప					
7	101	15.60	101-2	0.01	శ్రీ ఆంజనేయ స్వామి మన్యం (దేవాదాయ భూములు)	101-1	101-1	100-2	126-2	సాగు భూమి
8	126	64.58	126-2	0.47	1. జి. సురేశ్ బాబు తండ్రి జగన్నాథ్	126-1	126-1 100-2 101-2	126-1	126-1	సాగు భూమి
9				0.74	2. మనోహర తండ్రి కేసన్న	126-1	126-1 100-2 101-2	126-1	126-1	సాగు భూమి
10	127-A	12.61	127-A2	0.18	జి.కే. రామలింగప్ప తండ్రి శ్రీరాములు	99-A2	99-B2	127-A1	127-A1	సాగు భూమి
11	127-B	1.75	127-B2	0.24	జి.సువర్ణమ్మ భర్త గోవిందప్ప	127-B1	128-2	127-B3	127-A2	సాగు భూమి
12				0.30	జి.కే. చంద్రన్న తండ్రి జారుట్లప్ప					
13	128	11.80	128-2	0.21	1.జి.కే. రమేశ్ తండ్రి జారుట్లప్ప	128-3	128-3	132-1	128-1	సాగు భూమి
14				0.31	2. జి.కేసన్న తండ్రి జారుట్లప్ప					
15				0.38	3. జి. పూర్ణిమ భర్త సురేశ్ బాబు					
16				0.14	4. జి.కే. చంద్రన్న తండ్రి జారుట్లప్ప					
17	129	24.40	129-2	1.03	1. యెస్. చంద్రకాంత్ తండ్రి శేషప్ప	129-1	129-1	129-3	132-1	సాగు భూమి
18				1.16	2. యెస్. సరేంద్ర బాబు తండ్రి శేషప్ప					
19				1.22	3. యెస్. ప్రసాద్ తండ్రి శేషప్ప					
20	132	23.20	132-1	0.37	జి. మధు తండ్రి లేట్ చంద్రన్న	128	129-1	132-2	132-2	సాగు భూమి
	మొత్తం			9.45						
హగరి బ్రాంచ్ కెనాల్ - నరసాపురం గ్రామము, బెలుగుప్ప మండలము										
1	146-6	16.12	146-6B	0.30	టి. వెంకటేసులు తండ్రి టి. గుర్రప్ప	144	Vill. No.2 Hullkallu	147	332	సాగు భూమి
2				1.55	టి. ఆంజనేయులు తండ్రి టి. గుర్రప్ప					
3	146-7	39.99	146-7B	2.16	టి. అక్కవతి భర్త హనుమంతరాయుడు	144	Vill. No.2 Hullkallu	147	332	సాగు భూమి
4				1.09	టి. బిందు భర్త లేట్ ఎర్రిస్వామి					
5	147-2	24.50	147-2B	2.00	టి. వెంకటేసులు తండ్రి రామప్ప	139, 148	Vill. No.2 Hullkallu	149, 151	146	సాగు భూమి
6				1.53	పి. దీప్తి భర్త ఎర్రిస్వామి					
7	147-7	11.59	147-7B	0.20	యు. అనంతమ్మ భర్త కృష్ణమూర్తి	139, 148	Vill. No.2 Hullkallu	149, 151	146	సాగు భూమి
8				0.19	కొండప్ప తండ్రి తిమ్మప్ప					
9				2.30	అనసూయమ్మ భర్త కొండప్ప					
10	147-8	23.20	147-8B	1.18	రామచంద్రప్ప తండ్రి మసలన్న	139, 148	Vill. No.2 Hullkallu	149, 151	146	సాగు భూమి
11				0.74	పి. భాగ్యమ్మ భర్త పి. మల్లేశప్ప					
12				0.77	పి. విరూపాక్షప్ప తండ్రి మసలన్న					
13				0.98	పి. సంజీవ రెడ్డి తండ్రి పి. ముసలన్న					
14	151-6	14.80	151-6B	0.12	పి. సంజీవ రెడ్డి తండ్రి పి. ముసలన్న	152	Vill. No.2 Hullkallu	174	147, 148	సాగు భూమి
15				1.72	పి. నవీన్ తండ్రి వెంకటేసులు					
16				2.32	పి. గోవిందరాజులు తండ్రి ముసలన్న					
17	332-1	4.69	332-1B	0.58	చిత్తయ్య తండ్రి గొలగిడ్డప్ప	331	Vill. No.2 Hullkallu	146	333	సాగు భూమి
18	332-2	4.12	332-2B	0.39	టి. ఆంజనేయులు తండ్రి టి. గుర్రప్ప	331	Vill. No.2 Hullkallu	146	333	సాగు భూమి
19	333	13.20	333-2	0.67	జి. తిమ్మప్ప తండ్రి ఉక్కిరప్ప	330	Vill. No.2 Hullkallu	332	Vill. No.63 Titkallu	సాగు భూమి
	మొత్తం			20.79						
	మొత్తంము విస్తీర్ణము			69.27						

సదరు భూమి సముపార్జన నందు కేవలము గ్రామము యొక్క మరియు రైతుల యొక్క కొద్ది భూ భాగములు మాత్రమే సముపార్జన కావించ బడినవి, మరియు సదరు భూమి సముపార్జన వలన భూముల యొక్క ఆసాములు కానీ, రైతు కూలి కానీ, వృత్తికారులు కానీ, వారి జీవనోపాధి కోల్పోలేదు, మరియు ఎటువంటి నివాస గృహములు కోల్పోవడం లేదు కావున సెక్షన్ 16 నుండి 18 మరియు సెక్షను 31(2)(ఎ) నుండి (కె), ఈ సదరు భూ సముపార్జనకు వర్తించబడవు.

సదరు పై తెలిపిన భూసేకరణకు సంబంధించిన భూముల యందు లభ్యమగు బొగ్గు గనులు, ఇనుప ఖనిజం, పలక లేక ఇతర ఖనిజములు ఏవేని సదరు భూమి యందు జరుపు త్రవ్వకం సమయములో బయల్పడిన పక్షంలో సదరు భూమిని తీసుకొన్న ఉద్దేశ్యము నెరవేరుటకు ఉపయోగయుక్తమైనంత మేరకు మాత్రమే సదరు ఖనిజములను త్రవ్వకం లేక తొలగించడం లేక ఉపయోగించబడును కానీ ఇతర భూభాగంలో గల గనులు మరియు ఖనిజములు అవసరంలేదు. ప్రభుత్వ ఉత్తర్వు నెం. రెవిన్యూ (భూ.సే.) శాఖ, తేది: 02.01.2015 మేరకు సంయుక్త కలెక్టర్, అనంతపురము గారిని ప్రాజెక్ట్ అడ్మినిస్ట్రేటర్‌గా నియమించింది. కావున భూసేకరణ చట్టం 30, 2013 సం॥ మేరకు సెక్షను 16 నుండి 18 మరియు సెక్షను 31(2)(ఎ) నుండి (కే) మేరకు **"నదారతు"** అవార్డును జారీ చేయడం జరిగినది.

సం/- శ్రీ యస్. రామస్వామి, M.A.
స్పెషల్ కలెక్టర్
శ్రీశైలం ప్రాజెక్టు, కర్నూలు



ఉక్కు పరిశ్రమ పురోగతికి సానుకూల సంకేతాలు

విశాలాంధ్ర - గాజువాక : మౌలిక, నిర్మాణ, ఆటో రంగాల్లో ప్రవేశపెట్టిన కొత్త ప్రోత్సాహికలతో ఉక్కు పరిశ్రమ పురోగతి సాధించే సంకేతాలు కనిపిస్తున్నాయని రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ (విశాఖ స్టీల్‌ప్లాంట్) సీఎండీ పీకే రథ్ అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ పురోగతికి, ఎదురవుతున్న సవాళ్లను అధిగమించడానికి స్టీల్ ప్లాంట్ అధికారులు, ఉద్యోగులు సమిష్టిగా కృషి చేయాలన్నారు. 2019 ఏప్రిల్ నుంచి డిసెంబరు వరకు రూ.12,700 కోట్లు సేల్స్ టర్నోవర్ సాధించినట్లు తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా ఉక్కు నగరంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 2019లో ప్రపంచంలోని అనేక స్టీల్ కంపెనీలు తీవ్రమైన ఒడిదుడుకులను ఎదుర్కొన్నాయని, కోకింగ్ కోల్, ఐరన్ ఓర్ వంటి ముడిసరుకుల ధరలు పెరగడంతో ఉక్కు పరిశ్రమపై తీవ్ర ప్రభావం పడిందని చెప్పారు.అనంతరం కార్పొరేట్ కమ్యూనికేషన్స్ విభాగం ఆధ్వర్యంలో 2020 కేలండర్‌తో పాటు డైరీని రథ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్టీల్‌ప్లాంట్ డైరెక్టర్లు కేసీ దాస్, వీవీ వేణుగోపాలరావు, డీకే మహంతి, కేకే ఘోష్, ఏకే సక్సేనా, సీబీఓ విజయకర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేవీ విద్యాసాగర్, జనరల్ మేనేజర్లు, విభాగ అధిపతులు, కార్మిక, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ ప్రతినిధులు పాల్గొన్నారు.

గిరిజనులకు పీవో క్షమాపణ చెప్పాలి

ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య డిమాండ్

విశాలాంధ్ర - పాడేరు : విజయనగరం జిల్లా పార్వతీపురం ఐటీడీఏ పరిధిలో ఉన్న గిరిజనుల సమస్యలపై శాంతియుతంగా ధర్నాచేస్తున్న గిరిజనులు, గిరిజన నాయకులపై దురుసుగా ప్రవర్తించిన పార్వతీపురం ఐటీడీఏ పీవో తక్షణమే క్షమాపణ చెప్పాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య విశాఖజిల్లా సహాయ కార్యదర్శి కూడా రాధాకృష్ణ డిమాండ్ చేశారు. గిరిజన సమస్యలు పట్టించుకోకుండా ఐదవ షెడ్యూల్ ఏరియాలో చట్టాలు పకడ్బందీగా అమలు చేయవలసిన బాధ్యత ఉన్నప్పటికీ కనీస అవగాహన లేకుండా బాధ్యతారాహిత్యంగా ప్రవర్తించి, దురుసుగా మాట్లాడిన పీవోపై ఉన్నతాధికారులు, ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గిరిజన ప్రాంతంలో గిరిజనుల భూములు అన్యాక్రాంతం అవుతాయని చెప్పి అమాయక ఆదివాసుల భూములను గిరిజనేతర బడాబాబులు లాక్కుంటూ చట్టాలు ఉల్లంఘిస్తున్నా వారిపై చర్య తీసుకోకుండా గిరిజనులపై దురుసుగా ప్రవర్తించడం ఏమిటని, అధికారులు ప్రజల పక్షాన ఉన్నారా? లేదా దోపిడీదారుల పక్షమో? తేల్చుకోవాలని డిమాండ్ చేశారు. దీనిపై ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని గిరిజనులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

విశాఖ రాజధానిపై నాయకులు మద్దతు తెలపాలి

ఉత్తరాంధ్ర రాష్ట్రీయ సమితి



విశాలాంధ్ర - విశాఖసిటీ : విశాఖను కార్యనిర్వాహక రాజధానిగా ఏర్పాటు చేసేందుకు ఉత్తరాంధ్ర జిల్లాలలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులు మద్దతు పలకాలని ఉత్తరాంధ్ర రాష్ట్రీయ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు రాజు గౌడ్ యాత డిమాండ్ చేశారు. బుధవారం విశాఖలోని జగదాంబ జంక్షన్ దరి తెన్నేటి విశ్వనాథం విగ్రహం వద్ద ఆ సమితి ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విశాఖను రాజధాని అంశంపై ఇప్పటి వరకు ప్రతిపక్షనేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌లు ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. ఎన్నో అర్హతలున్న విశాఖను కాదని, గ్రామ పంచాయితీ కూడా లేని అమరావతికు ఎందుకు నాయకులు మద్దతు తెలుపుతున్నారని ప్రశ్నించారు. ఉత్తరాంధ్ర జిల్లాల నాయకులు ఇప్పటికైనా విశాఖకు మద్దతుగా నిలవాలని లేకుంటే చరిత్ర హీనులుగా మిగిలిపోతారన్నారు. ఈ కార్యక్రమంలో నల్లజెండాలు పట్టుకుని పలువురు ఆ సమితి సభ్యులు నిరసన తెలిపారు.

తొలి రోజు మెట్రో రైలు రికార్డు

విశాలాంధ్ర - హైదరాబాద్ : నూతన సంవ త్సరం సందర్భంగా డిసెంబరు 31 అర్ధరాత్రి దాటే వరకూ హైదరాబాద్ మెట్రో రైలు సేవలను పొడిగించిన తరుణంలో రాత్రంతా మెట్రో బోగీలు ప్రయాణికులతో కిటకిటలా డాయి. దీంతో గత ఏడాది ఆఖరు రోజున మెట్రోలో 4.60 లక్షల మందికి పైగా మెట్రోలో ప్రయాణించారని, రోజువారీ ప్రయాణీకుల సంఖ్య 40 వేల మంది వరకూ అధికంగా ప్రయాణించినట్టు మెట్రో అధికారులు తెలిపా రు. అత్య ధికంగా రికార్డు స్థాయిలో అమీర్ పేట మెట్రో స్టేషన్‌కు 28,696 మంది ప్రయాణికులు రాగా, 25,548 మంది ఈ స్టేషన్ నుంచి బయటకు వెళ్లారని అధికారులు చెప్పారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాన్ని పటిష్ఠంగా అమలు పర్చడంతో అర్ధరాత్రి వరకూ న్యూఇయర్ జోష్‌లో మునిగి తేలిన నగర వాసులు మెట్రోకే జైకొట్టారు. దీనివల్ల డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు చాలా స్వల్పంగా నమోదైనట్లు పోలీసులు వెల్లడించారు. సొంత వాహనాలు ఉన్నవారు సైతం మెట్రోలో సురక్షితంగా ఇంటికి చేరినట్లు తెలిపారు.

రాజకీయాలను కలుషితం చేస్తున్న కేసీఆర్

విశాలాంధ్ర - హైదరాబాద్ : రాష్ట్రంలో రాజకీయాలను కేసీఆర్ కలుషితం చేస్తున్నారని టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి ధ్వజమెత్తారు. గతంలో కాంగ్రెస్‌లో నేంచి ఇతర పార్టీల్లోకి వెళ్లిన నేతలు తిరిగి కాంగ్రెస్‌లోకి రావాలని ఆహ్వానించారు.. మంగళవారం గాంధీభవన్‌లో వనపర్తి మాజీ ఎంపీపీ శంకర్ నాయక్, పలువురు టీఆర్ఎస్‌కు చెందిన నాయకులు ఉత్తమ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఉత్తమ్ వారికి పార్టీ కండువాలు కపి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు, మైనార్టీలకు ప్రాధాన్యత ఇచ్చే పార్టీ కాంగ్రెస్ మాత్రమే అన్నారు. మునిసిపల్ ఎన్నికల సందర్భంగా నిరుద్యోగ భృతి ఎక్కడ? రుణమాఫీ, రైతు బంధు తదితర హామీలు ఏమయ్యాయని నిలదీశారు. రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ బలగాలను ఉపయోగిస్తూ కాంగ్రెస్ కార్యకర్తలను అణిచి వేస్తున్నారని, అందుకు నిరసనగా త్వరలోనే జైల్ బరో నిర్వహిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి చిన్నా రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మల్లు రవి తదితరులు పాల్గొన్నారు.

చార్మినార్ వద్ద ఘనంగా శాంతి సమ్మేళనం

విశాలాంధ్ర - బషీర్‌బాగ్ : సర్వమత సమ్మేళనంగా హైదరాబాద్ ప్రపంచ నగరాలకు ఆదర్శంగా నిలుస్తున్నదని ఉస్మానియా యూనివర్సిటీ జియోగ్రఫీ డిపార్ట్మెంట్ హెచ్‌ఓడీ ప్రొఫెసర్ ఏ. బాలకిషన్ అన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో చార్మినార్ వద్ద నిర్వహించిన శాంతి సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. నూతన సంవత్సరం శాంతి అభివృద్ధి సంవత్సరంగా వర్ధిల్లాలని ఆకాంక్షించారు. సుధాపద్మిని చారిటబుల్ ఫౌండేషన్ అధ్యక్షురాలు కుమారి సుధాపద్మిని మాట్లాడుతూ కుల, మతాలకతీతంగా ప్రజలు ఐక్యం కావాలన్నారు. తదనంతరం విద్యార్థులచే శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ ఎంపవర్‌మెంట్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు ఆలయ్ మెహదీ, తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ అధ్యక్షుడు డాక్టర్ రాజ్ నారాయణ్ ముదిరాజ్, సయ్యద్ జాఫర్ హుస్సేన్, వివి. నాగలక్ష్మీ, నాగ్ శెట్టి బిడికానే, మహ్మద్ ముబషీర్, లెఫ్ట్ మెంట్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి తదతరులు పాల్గొని ప్రసంగించారు.

ఇంజనీర్ల సమస్యల పరిష్కారానికి చర్యలు

విశాలాంధ్ర - గూడూరు : పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి గోపాలకృష్ణ ద్వివేది అన్నారు. బుధవారం విజయవాడలోని పిఆర్ ప్రిన్సిపల్ సెక్రటరీ కార్యాలయంలో ఏపీ పంచాయతీ రాజ్ డిప్లొమా ఇంజనీర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ రియాజ్ అహ్మద్ రాష్ట్ర నాయకులతో కలిసి గోపాలక్రృష్ణ ద్వివేదికి పుష్పగుచ్ఛాలు సమర్పించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ రాజ్ ఇంజనీర్లు పారదర్శకంగా విధులు నిర్వహిస్తూ గ్రామీణాభివృద్ధికి దోహదపడుతున్నారని అభినందించారు. పీఆర్ ఇంజనీర్ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ పంచాయతీ రాజ్ డిప్లొమా ఇంజనీర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హనుమంతరావు, సెక్రటరీ జీ.కేశవులు, పలువురు సభ్యులు పాల్గొన్నారు.

గోదావరి డెల్టాకు సీలేరు నుంచి 6వేల క్యూసెక్కుల నీరు

విశాలాంధ్ర - సీలేరు (విశాఖపట్నం) : గోదావరి డెల్టాకు రబీ పంటలకు విశాఖ జిల్లా సీలేరు నుండి 6వేల క్యూసెక్కుల నీటిని బుధవారం నుంచి విడుదల చేస్తున్నామని ఏపీ జెన్‌కో సీలేరు కాంప్లెక్స్ ఎస్ఈ (సివిల్) రామకోటిలింగేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రతీ ఏటా గోదావరి డెల్టాకు రబీ పంటల కోసం నవంబర్ నుంచి సీలేరు నీటిని విడుదల చేయాలని ఇరిగేషన్ అధికారులు కోరేవారని అయితే ఈ ఏడాది రాష్ట్రమంతంటా విస్తారంగా వర్షాలు కురవడంతో గోదావరి బేసిన్‌లో పుష్కలంగా నీటి వనరులు ఉండడంతో డెల్టాకు సీలేరు జలాల అవసరం రాలేదు. అయితే ప్రస్తుతం గోదావరి డెల్టా ప్రాంతంలో క్రమంగా నీటి మట్టాలు తగ్గుతున్న నేపధ్యంలో సీలేరు నుంచి 6వేల క్యూసెక్‌ల నీరు విడుదల చేయాలని ఆదేశాలు రావడంతో బుధవారం నుంచి డొంకరాయి పవర్ కెనాల్ ద్వారా ,పొల్లూరులో విద్యుత్ ఉత్పత్తి అనంతరం 3500క్యూసెక్‌లు , డొంకరాయి జలాశయం ఫిల్‌వే నుంచి నేరుగా 2500క్యూసెక్‌లు మొత్తంగా 6వేల క్యూసెక్‌ల నీటిని గోదావరి డెల్టాకు విడుదల చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ నెల 15వరకు ఇదే క్రమంలో నీటి విడుదలను కొనసాగించాని తమకు ఆదేశాలు వచ్చాయని ఆయన తెలిపారు. సీలేరు కాంప్లెక్స్‌లో ప్రస్తుతం బలిమెలాలో ఆంధ్రా వాటాతో కలుపుకొని 60టీఎంసీలకు పైగా నీటి నిలువలు వున్నట్లుగా ఆయన తెలిపారు.

ఇళ్ల స్థలాలకు భూసేకరణ వేగవంతం చేయాలి

ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్



విశాలాంధ్ర బ్యూరో - విశాఖసిటీ : పేదలందరికీ ఇళ్ల పథకానికి భూసేకరణ వేగంగా, పక్కాగా చేయాలని ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. విశాఖలోని జెడ్పీ సమావేశ మందిరంలో భూసేకరణపై బుధవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వీలైనంత వరకూ ప్రభుత్వ భూమిని సేకరించాలని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వం వద్ద ఉన్న భూమితో సహా వివిధ సంస్థల వద్ద నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వం ఇచ్చిన భూమిని పరిగణనలోకి తీసుకోవాలన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు గృహ నిర్మాణానికి ప్రభుత్వం 1.5 సెంట్ల భూమిని ఉగాది రోజు పంపిణీ చేయనుందని తెలిపారు. గ్రామానికి దగ్గరగా సామాజిక, మౌలిక వసతులు అందుబాటులో ఉండే స్థలాలను గుర్తించాలన్నారు. భూసేకరణ చట్టంలో ఉన్న "ప్రజా ప్రయోజనాల కోసం" అనే అంశాన్ని దృష్టిలో పెట్టుకుని పేదలకు మేలు చేసే విధంగా వ్యవహరించాలన్నారు. ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన నవరత్నాలు పథకం బడుగు బలహీన వర్గాల ఆర్థిక పురోభివృద్ధికి, సామాజిక అభ్యున్నతికి దోహదం చేసేలా అధికారులు కృషి చేయాలన్నారు. తహశీల్దార్‌లు ప్రభుత్వ ప్రతినిధులుగా ప్రజా సంక్షేమం గురించి ఆలోచించాలన్నారు. విద్య, వైద్య సంస్థలు, దేవాలయ, మత సంస్థలకు చెందిన భూములను తప్ప మిగిలిన సంస్థలకు ఇదివరలో ఇచ్చిన భూములను తిరిగి తీసుకోవచ్చునని చెప్పారు. వివాదంలో ఉన్న స్థలాలను సేకరించవచ్చు నని అన్నారు. వలంటీర్లను సమర్థంగా పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలన్నారు. లబ్ధిదారుల గుర్తింపు, ప్రజాభిప్రాయ సేకరణతో పాటు ప్రభుత్వ పథకాల అమలు, ప్రభుత్వ చర్యలను గూర్చి అవగాహన కల్పించేందుకు వలంటీర్లను ఉపయోగించు కోవాలన్నారు. ఆ విషయంలో అధికారులు వ్యక్తిగత శ్రద్ధతో స్వయంగా పరిశీలించి నిర్ణయం తీసుకోవాలన్నారు.

కలెక్టర్ వి.వినయ్‌చంద్ మాట్లాడుతూ 22ఏ కి సంబంధించిన భూములలో సీ కేటగిరీ తప్ప ఏ బీ డీ ఈ కేటగిరీలలో ఇచ్చిన భూములను తిరిగి తీసుకోవచ్చని చెప్పారు. లఘు పరిశ్రమల నిమిత్తం ఇచ్చిన భూములు చాలా వరకూ నిరుపయోగంగా ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. తహశీల్దార్లకు తమ మండలంలో ఉన్న భూములు అన్నింటి గురించి తెలిసి ఉండాలన్నారు. వీలైనంతవరకు ప్రభుత్వ భూమిని సేకరించాలని ప్రభుత్వ భూమిలేని చోట్ల, అవసరాలకు తగ్గట్టుగా అందుబాటులో ఉన్న భూములనూ గుర్తించవచ్చున్నారు. ఈ సమావేశంలో జేసీ ఎం.వేణుగోపాలరెడ్డి, పాడేరు సబ్ కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్, అసిస్టెంట్ కలెక్టర్ ప్రతిష్ట, వీఆర్వో ఎం.శ్రీదేవి, ఆర్డీవోలు పెంచల కిషోర్, సీతారామారావు, శివజ్యోతి, డీఆర్డీఏ పీడీ వి.విశ్వేశ్వరరావు జిల్లాలో పిల్లర్లు డిప్యూటీ తహశీల్దారు సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయి పోటీలకు 'కాళికమ్మ జానపద నృత్యం'

విశాలాంధ్ర - కవిటి : శ్రీకాకుళం జిల్లా కవిటి మండలానికి చెందిన ప్రముఖ నృత్య శిక్షణా సంస్థ ఉన్నతి డ్యాన్స్ అకాడమీ బృందం ప్రతి సంవత్సరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే యువజనోత్సవాలలో భాగంగా జానపద నృత్యం, జానపద గీతం విభాగాలలో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైంది. గత సంవత్సరం నవంబర్‌లో జరిగిన టెక్కలి డివిజన్ స్థాయి యువజనోత్సవాల్లోను, డిసెంబర్‌లో జరిగిన శ్రీకాకుళం జిల్లాస్థాయి యువజనోత్సవాల్లో ప్రథమస్థానం సాధించి ఉన్నతి డ్యాన్స్‌అకాడమీ రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించిందనీ సంస్థ డైరెక్టర్ పిబికె శర్మ తెలిపారు. జానపద నృత్యంలో భాగంగా కవిటి ఉద్దానం ప్రాంతానికి చెందిన 'కాళికమ్మ జానపద నృత్య' రూపకాన్ని అంశంగా ఎన్నుకున్నామని, జానపద గీతం విభాగంలో గిరిజన సాంప్రదాయ జానపద గీతాల్ని అంశంగా ఎన్నుకున్నామని ఆయన తెలిపారు.

వ్యక్తిగత విభాగంలో మోడ్రన్‌డాన్స్‌లో ఉన్నతి డ్యాన్స్ అకాడమీకి చెందిన త్రినాథ్ బెహెరా, వెంట్రిలాక్విజం,ఫ్యాన్సీడ్రెస్ విభాగాలలో శర్మ, తబల విభాగంలో నారాయణ ఎంపికయ్యారనీ తెలిపారు. ఈ పోటీలు ఈనెల 2,3 తేదీలలో విశాఖపట్నంలో జరుగుతాయనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో పిబికె.శర్మ, పిబిఎల్‌కే ప్రసాద్, సిహెచ్ రవికుమార్, సిహెచ్.వినోద్ కుమార్, బత్తుల గోవిందరావు, వై.వంశీ, జె.ఈశ్వర్,ఎన్.పాపారావు పాల్గొంటారు.

గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేద్దాం

వడ్డే, కేవీవీ పిలుపు



విశాలాంధ్ర - ఉయ్యూరు : మోడీ సర్కారు రైతు వ్యతిరేక విధానాలపై తిరగబడాలని అఖిల భారత కిసాన్ సంఘర్ష్ కో-ఆర్డినేషన్ నాయకులు పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా జనవరి 8న నిర్వహించ తలపెట్టిన గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక ఆర్ అండ్ బీ బంగ్లాలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు ప్రసంగించారు. దేశ వ్యాప్తంగా 240 రైతుసంఘాలు, 11 కేంద్రకార్మిక సంఘాల పిలుపు మేరకు ఈ బంద్‌ను జయప్రదం చేయాలని రైతులకు సూచించారు. అఖిలభారత కిసాన్ సంఘర్ష్ కో-ఆర్డినేషన్ ఏపీ కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు సమావేశానికి అధ్యక్షత వహించగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్, అఖిలభారత కిసాన్ సభ ఉపాధ్యక్షులు వై.కేశవరావు, కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జమలయ్య, రైతుసంఘం నాయకులు వెలగపూడి ఆజాద్, ఏపీ రైతు కూలీ సంఘం నాయకులు ఎన్.బ్రహ్మయ్య, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శివనాగేంద్రం తదితరులు ప్రసంగించారు. రైతుల పట్ల కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును నాయకులు ఎండగట్టారు. గ్రామీణ భారత్ బంద్‌ను విజయవంతం చేయడం ద్వారా మోడీ సర్కారు కళ్లు తెరిపించాలన్నారు. రైతుల రుణ విముక్తికి కేరళ తరహా చట్టం తేవాలన్నారు. కౌలు రైతులకు గుర్తింపుకార్డులు ఇచ్చి ప్రభుత్వ పథకాలు, రుణాలు ఇవ్వాలని, స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం నుంచి వ్యవసాయాన్ని మినహాయించాలని, 2013 భూసేకరణ చట్టం ప్రకారం రైతులకు పరిహారం చెల్లించాలని, రాష్ట్ర ప్రభుత్వాలు తెచ్చిన సవరణ చట్టాలను రద్దుచేయాలని, అటవీ హక్కుల చట్టం 2006ను అమలు చేయాలని తదితర డిమాండ్లతో ఆలిండియా కిసాన్ సంఘర్ష్ కో-ఆర్డినేషన్ కమిటీ గ్రామీణ భారత్ బంద్‌కు పిలుపునిచ్చింది. సమావేశంలో రైతుసంఘం జిల్లా నాయకులు మాగంటి హరిబాబు, నాయకులు నిమ్మాది కొండా, కేవైకే రెడ్డి, కట్టా శివరామకృష్ణ, సీడీసీ చైర్మన్ పిచ్చిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గీతం ఎంబీఏ, బీబీఏ కోర్సులలో ప్రవేశాలు

25న జాతీయస్థాయి ఆన్‌లైన్ పరీక్ష

విశాలాంధ్ర - మధురవాడ (విశాఖపట్నం) : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ద్వారా నిర్వహిస్తున్న ఎంబీఏ, బీబీఏ, బీకామ్, ఇంటిగ్రేటెడ్ ఎంబీఏ కోర్సులలో 2020 విద్యాసంవత్సరం ప్రవేశాలకుగాను జనవరి 25న ఆన్‌లైన్ ప్రవేశ పరీక్ష జాతీయ స్థాయిలో నిర్వహించనున్నట్లు ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ ప్రొఫెసర్ వై.గౌతమ్ రావు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొంటూ గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ద్వారా ఎంబీఏలో మార్కెటింగ్, ఫైనాన్స్, సిస్టమ్స్, ఆపరేషన్స్, బిజినెస్ ఎనలిటిక్స్ స్పెషలైజేషన్స్‌తో పాటు ఎంబీఏ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్, ఎంబీఏ ఫిన్‌టెక్, ఎంబీఏ ఇంటర్నేషనల్ బిజినెస్, ఎంబీఏ ఇంటర్నేషనల్ బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్, ఎంబీఏ గ్లోబల్ లాజిస్టిక్స్ అండ్ సప్లై చైన్ మేనేజ్‌మెంట్ కోర్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది నుంచి కొత్తగా ఎంబీఏ హస్పటల్ మేనేజ్‌మెంట్, ఎగ్జిక్యూటివ్ ఎంబీఏ కోర్సులను ప్రారంభిస్తున్నామని డైరెక్టర్ తెలిపారు. ఎగ్జిక్యూటివ్ ఎంబీఏ కోర్సును వివిధ పరిశ్రమలలో పనిచేస్తున్న వారికి ఈ కోర్సు నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు.

అండర్ గ్రాడ్యుయేట్ స్థాయిలో బీబీఏ మేనేజ్‌మెంట్ అకౌంటింగ్, బీబీఏ ఫిన్‌టెక్, బీబీఏ లాగిస్టిక్స్, బీబీఏ ఫైనాన్షియల్ మార్కెట్, బీబీఏ బిజినెస్ అనలటిక్స్, బిబిఏ ఎంటర్‌ప్రెన్యూర్ కోర్సులను, అంతర్జాతీయ అకౌంటింగ్ సంస్థలు సీమా, ఏసిసిఏలతో కలసి బ్యాచులర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్, బీకాం(ఆనర్స్) కోర్సును నిర్వహిస్తున్నామని డైరెక్టర్ తెలిపారు. వివిధ రాష్ట్రాల నుంచి విద్యార్థులు పెద్ద ఎత్తున దరఖాస్తు చేసుకోవడంతో పోస్ట్ గ్రాడ్యుయేట్, అండర్ గ్రాడ్యుయేట్ ప్రవేశాలకు వేరు, వేరుగా ఆన్‌లైన్ ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. యుజి, పీజీ కోర్సులకు జనవరి 25వ తేదీన ఆన్‌లైన్‌లో ప్రవేశపరీక్ష ఉంటుందని దీనికి ఈ నెల 18వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాల న్నారు. గీతం మేనేజ్‌మెంట్ కోర్సులలో ప్రవేశానికి సంబంధించి అర్హతలు, ఫీజుల వివరాలు, ఆన్‌లైన్ దరఖాస్తులకు వెబ్ సైట్ www.gim.gitam.edu ను పరిశీలించవలసిందిగా సూచించారు.

నిర్భయను గుర్తుచేసిన దిశ

- మిన్నంటిన ఉరిశిక్ష డిమాండు - నిందితుల ఎన్‌కౌంటర్‌పై సర్వత్రా హర్షం
- తప్పుపట్టిన మానవహక్కుల సంఘాలు - విచారణకు సుప్రీం ఆదేశం
- ఫెడరల్ ఫ్రంట్ ఏర్పాటులో కేసీఆర్‌కు భంగపాటు
- తెలుగు రాష్ట్రాల మధ్య పెరిగిన సఖ్యత



విశాలాంధ్ర - హైదరాబాద్ : దేశంలో మహిళలకు భద్రత లేకుండా పోయింది. రోజురోజుకూ అత్యాచారాలు, లైంగిక వేధింపుల ఘటనలు పెరిగిపోతున్నాయి. ఈ ఏడాది తెలంగాణలో జరిగిన 'దిశ' హత్యాచారం ఘటన 2012లో ఢిల్లీలో పారామెడిక్ 'నిర్భయ'ను తలపించింది. 'దిశ' ఘటన యావత్తు దేశాన్ని కలచివేసింది. వెటర్నరీ డాక్టర్‌పై విరుచుకుపడి ఆమె మాన, ప్రాణాలను హరించి మృతదేహాన్ని తగలబెట్టేసిన నలుగురిని అదుపులోకి తీసుకున్న కొద్దిగంటల్లోనే పోలీసులు ఎన్‌కౌంటర్ చేయడంపై సర్వత్రా హర్షం వ్యక్తమైంది. లారీ వర్కర్లైన ఈ నిందితులను ఉరి తీయాలన్న డిమాండు మిన్నంటింది. అన్ని వర్గాల వారు నిరసనలు, ప్రదర్శనలు నిర్వహించారు. ఘటనాస్థలం వద్దనే నిందితులను ఎన్‌కౌంటర్ చేసిన పోలీసులను ప్రజలు మెచ్చుకున్నారు. దిశకు న్యాయం జరిగిందన్నారు. సీన్ రీక్రియేట్ చేసేందుకు ఘటనాస్థలికి తీసుకెళ్లగా నిందితులు పారిపోయేందుకు ప్రయత్నించడంతో వారిపై కాల్పులు జరిపినట్లు పోలీసులు తెలిపారు. దీనిని మానవహక్కుల సంఘాలు వ్యతిరేకించాయి. ఇది ఎక్స్‌ట్రా జ్యుడిషియల్ కిల్లింగ్ అన్న వాదన వినిపించింది. ఎన్‌కౌంటర్‌పై విచారణకు న్యాయస్థానం రిటైర్డ్ జడ్జి వీఎస్ సిర్పూర్కర్ నేతృత్వంలో ముగ్గురు సభ్యుల దర్యాప్తు కమిషన్‌ను సుప్రీంకోర్టు నియమించింది. ఈ ఎన్‌కౌంటర్‌ను దిశ, నిర్భయ కుటుంబాలు స్వాగతించాయి. ఇదిలావుండగా, ఈ ఏడాదిలోనే ఫెడరల్ ఫ్రంట్ ఏర్పాటునకు తెలంగాణ సీఎం, అధికార పార్టీ అధ్యక్షుడు కె.చంద్రశేఖరరావు కార్యాచరణను సిద్ధంచేశారు. అనేక రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సంప్రదింపులు జరిపారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాలు ఆయన ఆశలను అడియాశలు చేశాయి. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన టీఆర్ఎస్ లోక్‌సభ ఎన్నికలనూ స్వీప్ చేయాలనుకుందిగానీ 17కుగాను తొమ్మిది స్థానాలకే పరిమితమైంది. నిజామాబాద్ సిట్టింగ్ ఎంపీ, కేసీఆర్ తనయ కవిత ఓటమి టీఆర్ఎస్‌కు ఎదురుదెబ్బ అయింది. నిజామాబాద్‌లో మొత్తం 185 మంది పోటీచేయగా వారిలో 177 రైతులు ఉండటం కొసమెరుపు. అయితే జిల్లా పరిషత్ ఎన్నికల్లో టీఆర్ఎస్ పుంజుకుంది. స్థానిక పోరులో హుజూరానగర్‌ను గెలుచుకుంది. ఈ స్థానం నుంచి ఎమ్మెల్యేగా ఉన్న కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.ఉత్తమ్ కుమార్ రెడ్డి లోక్‌సభకు ఎన్నికకావడంతో హుజూరానగర్ స్థానానికి ఎన్నికలు వచ్చాయి. టీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా కేసీఆర్ తనయుడు కేటీఆర్ కొనసాగుతుండటంతో రాజకీయ వారసుడిపై ఓ స్పష్టత వచ్చేసింది. అధికరణ 370 వంటి నిర్ణయాల్లో ఎన్డీయేకు మద్దతిచ్చిన టీఆర్ఎస్.. పౌరసత్వ సవరణ బిల్లు (సీఏబీ)కు మాత్రం మద్దతును నిరాకరించింది. మరోవైపు రాష్ట్రంలో కాంగ్రెస్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. 12మంది ఎమ్మెల్యేలు పార్టీని వీడి టీఆర్ఎస్‌లో చేరారు. దీంతో అసెంబ్లీలో ప్రధాన ప్రతిపక్షం హోదాను కాంగ్రెస్ కోల్పోయింది. అయినప్పటికీ ధైర్యాన్ని కోల్పోకుండా తిరిగి పుంజుకునేందుకు కసరత్తు చేస్తోంది. పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌తో తెలంగాణకు సఖ్యత పెరిగింది. నది జలాల పంపిణీతో పాటు రెండు రాష్ట్రాల సమస్యల పరిష్కారానికి కలిసికట్టుగా ముందుకెళ్లాలని ఇరువురు ముఖ్యమంత్రులు నిర్ణయించారు. ఏపీలో నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని టీడీపీ హయాంలో చెడిన ఈ రెండు రాష్ట్రాల మధ్య సంబంధాలు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైసీపీ ఘన విజయంతో మెరుగయ్యాయి. ఇదిలావుండగా, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ) ఉద్యోగులు, కార్మికులు రెండు నెలల పాటు సమ్మె చేశారు. టీఎస్ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని డిమాండు చేశారు. ప్రభుత్వం దిగిరావాలంటూ మంకుపట్టు పట్టారు. అందుకు ససేమిరా అన్న సీఎం కేసీఆర్ తర్వాత మెత్తపడి కొన్ని వరాలివ్వడంతో కార్మికులు తిరిగి విధులకు హాజరయ్యారు.



నూతన సంవత్సర వేడుకల్లో విషాదం

ముగ్గురు మృతి

విశాలాంధ్ర - వాకాడు : నూతన సంవత్సరం ప్రారంభంలో వాకాడు మండలం తుపిలిపాలెంలో విషాదం చోటుచేసుకుంది. సముద్రంలో ఈతకు వెళ్లిన నలుగురిలో ముగ్గురు మృతి చెందగా, మరొకరు ప్రాణాపాయ స్థితిలో ఉన్నారు. ప్రమాదాన్ని గుర్తించిన స్థానిక మత్స్యకారులు మృతదేహాలను వెలికితీసి, కొనఊపిరితో ఉన్న మరొకరిని ఆసుపత్రికి తరలించారు. వీరు చిత్తూరు జిల్లా, తిరుపతి ప్రాంతానికి చెందిన వారుగా తెలుస్తోంది. నూతన సంవత్సరం సందర్భంగా ఆనందంగా గడిపేందుకు వీరు నిన్న రాత్రి ఇక్కడకు వచ్చి రాత్రి సముద్రం వద్దనే ఉండి, ఉదయాన్నే సముద్ర స్నానం చేస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు స్థానికులు చెబుతున్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
స్పెషల్ కలెక్టరు వారి కార్యాలయము, శ్రీశైలం ప్రాజెక్టు, కర్నూలు

ఆర్‌సి.నెం.బి4/376/2018 తేది: 16.12.2019

ఫారము-7

(విభాగం 19(1) మరియు నియమము 25(1) మేరకు)

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్ట పరచిన అనంతపురము జిల్లా, బెలుగుప్ప మండలములో గల నర్సాపురం గ్రామము మరియు కనేకల్ మండలంలోని మాల్యం, హనకనహల్, సోల్లపురము మరియు యెన్.హనుమాపురం గ్రామములలో వున్న ఎకరములు 69.27 భూములను ప్రజా ప్రయోజనమునకై అనగా **హంద్రీనీవా సుజల ప్రవంతి ప్రాజెక్ట్ నందలి మాల్యం బ్రాంచి కెనాల్‌కు సంబంధించిన డిస్ట్రిబ్యూటరీలు మరియు మైనర్ కాలువల త్రవ్వకాల కొరకు** అవసరమైనట్లు స్పెషల్ కలెక్టర్, శ్రీశైలం ప్రాజెక్ట్, కర్నూలు వారు భావించివున్నారు. భూములు ప్రజా ప్రయోజనార్థం సేకరించుటలో ఆసక్తిగల వ్యక్తుల ఆక్షేపణలు మరియు వాటిని చట్టం 30 (కేంద్ర చట్టం) విభాగం 15 ప్రకారం విచారించిన పిమ్మట ఈ క్రింది షెడ్యూలులోని భూములు సేకరించుటకు స్పెషల్ కలెక్టర్, శ్రీశైలం ప్రాజెక్ట్, కర్నూలు వారు సంతృప్తి చెందివున్నారు మరియు భూసేకరణ కొరకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డివిజన్ నెం.5, గుంతకల్ వారు భూసేకరణకు కావలసిన మొత్తమును ఆన్‌లైన్ నందు డిపాజిట్ చేసివున్నందున, 2013వ సంవత్సరపు చట్టం 30 (కేంద్ర చట్టం) లోని విభాగము 19(1) మేరకు ఈ క్రింది డిక్లరేషన్ చేయుచున్నారు.

ఈ భూసముపార్జన వలన సంబంధిత రైతులు కేవలం కొద్ది భూమిని మాత్రమే కోల్పోవుచున్నారు. వ్యవసాయ కూలీలుగాని, వృత్తి కళాకారులు కాని ఈ భూసముపార్జన వలన వారి జీవనోపాధిని కోల్పోవడం లేదు. ఎటువంటి నివాస గృహాలు కోల్పోవడం లేదు కనుక కుటుంబాల పునరావాసం ఆవశ్యకత కలుగలేదు.

ఈ క్రింది షెడ్యూలు నందు కనపరచిన 69.27ఎ ల విస్తీర్ణం గల పట్టా భూములను అంతియే గాని కొంచం తక్కువ ఎక్కువ గాని ప్రజా ప్రయోజనమునకై అనగా హంద్రీనీవా సుజల ప్రవంతి ప్రాజెక్ట్‌కు సంబంధించి హంద్రీనీవా సుజల ప్రవంతి ప్రాజెక్ట్ నందలి మాల్యం బ్రాంచి కెనాల్‌కు సంబంధించిన డిస్ట్రిబ్యూటరీలు మరియు మైనర్ కాలువల త్రవ్వకాల కొరకు అవసరము అయినట్లు 2013వ సంవత్సరపు 30వ చట్టం (కేంద్ర చట్టం 30/2013) లోని విభాగము 19(1) మేరకు స్పెషల్ కలెక్టర్, శ్రీశైలం ప్రాజెక్ట్, కర్నూలు వారు ప్రకటించు చున్నారు. సదరు భూములకు సంబంధించిన ప్లానును ప్రత్యేక ఉప కలెక్టరు, భూసేకరణ, హంద్రీనీవా సుజల ప్రవంతి కార్యాలయము యూనిట్-2, అనంతపురము వారి కార్యాలయము నందు కార్యాలయ పని వేళలలో పని దినములలో తనిఖీ చేసుకొనవచ్చును.

డిక్లరేషన్

జిల్లా: అనంతపురము

వరుస సంఖ్య	సర్వే నెంబరు	మొత్తం విస్తీర్ణం (ఎ)	సబ్ డివిజన్ నెం.	భూసేకరణ విస్తీర్ణం (ఎ.సెం.లలో)	పట్టాదారు పేరు మరియు అనుభవదారు పేరు	సరిహద్దులు				చెట్లు, కట్టడములు మరియు ఇతరములు
						ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	
22L మైనర్ మాల్యం బ్రాంచ్ కెనాల్ - మాల్యం గ్రామము, కనేకల్ మండలము										
1	232	71.51	232-G2	0.22	ముల్లా మున్నా బీ భర్త యెమ్.పి ఆదామ్ సాబ్	223	గ్రామం కాలేకుర్తి	268	233, 234	సాగు భూమి
2				0.22	ముల్లా రసూల్ బీ భర్త దీవాన్ సాబ్					
3				0.22	యెమ్. యున్సుఫ్ తండ్రి యెమ్. చిన్న ఫక్రుద్దీన్					
4				0.22	యెం. ఖాజా భాని భర్త టైలర్ ఫక్రుద్దీన్					
5				0.22	యెమ్. ఆదామ్ సాబ్ తండ్రి యెమ్ హుస్సైన్ పీరా సాబ్					
మొత్తం				1.10						
13R మైనర్ మాల్యం బ్రాంచ్ కెనాల్ - మాల్యం గ్రామము, కనేకల్ మండలము										
1	337	34.83	337-2	1.01	1. కె. చౌడప్ప తండ్రి కె. నాగప్ప	గ్రామ. సం.56 సోల్లా పురం	గ్రామ. సం.51 హనకనహల్	338	336	సాగు భూమి
2				1.84	2. కె. మల్లెశప్ప తండ్రి నాగప్ప					
మొత్తం				2.85						
13R మైనర్ మాల్యం బ్రాంచ్ కెనాల్ - సొల్లాపురం గ్రామము, కనేకల్ మండలము										
1	45-B1	40.45	45-B1B	0.18	1. యెన్ కృష్ణ బాబు తండ్రి యెన్ వీరప్ప	V.No. 45	46-B2B	45-B1A	45-B1C	సాగు భూమి
2				0.40	2. జి. జగన్నాథ తండ్రి జారుట్లప్ప					
3				0.42	3. జి. వేమక్క భర్త జి. పెద్దరామన్న					
4	45-B2	1.63	45-B2B	0.12	యెన్ కృష్ణ బాబు తండ్రి ఎన్. వీరప్ప	46-B1B	46	46-B2A	46-B2C	సాగు భూమి
5	46-A	11.42	46-A2	1.12	డి. హుస్సైన్ పీరా తండ్రి డి వన్నూర్ స్వామీ	45	46-B2	46-A3	46-A1	సాగు భూమి
6	46-B	10.89	46-B2	0.57	టీ. కీర్తి తండ్రి టీ. వెంకటేశులు	46-B2	142	46-B3	46-B1	సాగు భూమి
				0.26	జి.కే. జయరాములు తండ్రి జి.కే. శ్రీరాములు					
				1.27	కే. మంగమ్మ భర్త కే. గోపాల్					
7	138-B	19.06	138-B2	0.03	జి. విజయలక్ష్మి భర్త జి. పెద్ద రామమూర్తి	144	145	138-B1	144	సాగు భూమి
8	140-B1	6.15	140-B1B	1.98	బి. జయలక్ష్మి భర్త బీ.రాంబాబు	140-B1C	142, 140-A2B	140-B1B	141	సాగు భూమి
9	140-B3	0.15	140-B3B	0.05	బి. జయలక్ష్మి భర్త బీ.రాంబాబు	140-A2B	144	140-B3C	140-B3A	సాగు భూమి
10	141-A	6.21	141-A2	0.31	కొంకా గోపాల్ తండ్రి కే. హనుమంతప్ప	142	145	140	141-A1	సాగు భూమి
11	142	8.27	142-2	0.40	టీ. చిన్న గోవిందప్ప తండ్రి టీ నారాయనప్ప	46	141, 140	142-3	142-1	సాగు భూమి
12	144	93.80	144-2	0.61	యెస్. చంద్రనాథ్ తండ్రి యెస్. పెద్దహనుమంతప్ప	140	138, 145	144-3	144-1	సాగు భూమి
13				0.63	యెస్. విజయకుమార్ తండ్రి యెస్. పెద్దహనుమంతప్ప					
14				0.60	యెస్. సంతోష్ తండ్రి యెస్. రఘురాముడు					
15				0.61	యెస్. భీమప్ప తండ్రి యెస్. పెద్దహనుమంతప్ప					
16				0.53	యెస్. అంజనేయులు తండ్రి యెస్. వీరప్ప					
17	145	13.40	145-2	1.64	జి. విజయలక్ష్మి భర్త జి.పెద్ద రామమూర్తి	138, 144	146	145-1	145-3	సాగు భూమి
18	146	25.24	146-2	0.81	కె. తిమ్మా రెడ్డి తండ్రి నారాయణ రెడ్డి	145, 156	157	146-3	146-1	సాగు భూమి
19				0.71	కె. విజయమ్మ భర్త కె. భాస్కర్ రెడ్డి					
20				0.90	యెస్. భాగ్యధా రెడ్డి తండ్రి యెస్. రామచంద్రారెడ్డి					
21				0.40	యెస్. రామమోహన్ రెడ్డి తండ్రి యెస్. రామచంద్రా రెడ్డి					
22	147	29.87	147-2	0.28	కె. గోపాల్ తండ్రి కె. నెట్టికల్లప్ప	146, 156	157	147-1	147-3	సాగు భూమి
23				1.28	కె. ప్రకాష్ తండ్రి కె. నెట్టికల్లప్ప					
24	156	24.27	156-2	0.09	యెస్. అంబమ్మ భర్త యెస్. భాగ్యధర్ రెడ్డి	146	147	147	156-1	సాగు భూమి
25	157	17.93	157-A2	1.09	శ్రీ అంజనేయస్వామి దేవస్థానం (దేవాదాయ భూములు)	147	158	157-A3	156-A1	సాగు భూమి
26	158	45.41	158-A2	0.73	1. కోరే మానెమ్మ భర్త కే. సిందెగేరి	157	159	158-A3	158-A1	సాగు భూమి
27				0.24	కే. సాగర్ రెడ్డి తండ్రి కే.మీనాక్షి రెడ్డి					
28				0.20	కే. పంపా రెడ్డి తండ్రి కే. వెంకటరెడ్డి					
29				0.25	హెచ్. తిప్పమ్మ భర్త హెచ్ నాగరాజు					
30				0.29	యెస్. రఘునాథ రెడ్డి తండ్రి యెస్. వేమా రెడ్డి					
31	159-D1	26.92	159-D1B	1.05	శ్రీ కన్యకాపరమేశ్వరి దేవస్థానం (దేవాదాయ భూములు)	158	159-D2B	159 D1C	159-D1A	సాగు భూమి
32	162-A2	6.46	162-A2B	1.44	జి. సరస్వతమ్మ భర్త జి. గుర్రప్ప లేట్	162-A2A, A1A	162-A1B	162-A2C	161	సాగు భూమి
33	163-A2	4.61	163-A2B	0.71	కే. మహాలక్ష్మి భర్త. కే. శేషప్ప	162	170	163-A2C	163 A2A	సాగు భూమి
34	167	46.32	167-2	0.59	యెస్. బలరామ రెడ్డి తండ్రి యెస్.రామచంద్రారెడ్డి	169	168	167-1	167-3	సాగు భూమి
35				0.21	కే. రవీంద్రా రెడ్డి తండ్రి కే. నారాయణ రెడ్డి					సాగు భూమి
36				0.43	జి. రామమ్మ భర్త జి. వెంకటరామి రెడ్డి					సాగు భూమి
37				0.42	కాపు లక్ష్మి దేవి భర్త కే. తిమ్మా రెడ్డి					సాగు భూమి
38				0.56	కే. శివరామి రెడ్డి తండ్రి కే. మాధవ రెడ్డి					సాగు భూమి
39	168-A	0.84	168-A2	0.11	యెస్. బలరామి రెడ్డి తండ్రి యెస్ రామచంద్రా రెడ్డి	167	168-B2	168 A3	168-A1	సాగు భూమి
40	168-B	14.58	168-B2	0.28	యెమ్. జయచంద్రారెడ్డి తండ్రి యెమ్. హనుమంత రెడ్డి	168-A2	168-C2	168-B3, A2	168-B1,A1	సాగు భూమి
41				0.45	యెస్. భార్గవి తండ్రి యెస్ రామమోహన్ రెడ్డి					
42	168-C	3.86	168-C2	0.96	జె.పి లాలూ స్వామి తండ్రి చిన్న కాశీమప్ప	168-B2	168-D2	168-C3	168-C1	సాగు భూమి
43	168-D	2.37	168-D2	0.66	పింజారి హుస్సైన్ బీ భర్త పీ. ఖాజా	168-C2	168-E1	168-D3	168-D1	సాగు భూమి
44	168-E	3.39	168-E1	0.15	యెస్. వెంకటేశ్వర్ రెడ్డి తండ్రి లక్ష్మీకాంత్ రెడ్డి	168-D2	174	168-E2	174	సాగు భూమి
45				0.19	యెస్. సంతోష్ కుమార్ రెడ్డి తండ్రి యెస్. సంజీవ రెడ్డి					సాగు భూమి
46	169	6.41	169-2	0.19	కే. శివరామి రెడ్డి తండ్రి కే మాధవ రెడ్డి	170	167	163-G	169-3	సాగు భూమి
47				0.34	కాపు లక్ష్మీ దేవి భర్త కే. తిమ్మా రెడ్డి					
48	170-A2	38.24	170-A2B	0.87	వై. రాజశేఖర్ రెడ్డి తండ్రి సీతారామిరెడ్డి	163	169	170-A2C	171-A2A	సాగు భూమి
49				0.65	వై సత్యనారాయణ రెడ్డి తండ్రి వై. శేషా రెడ్డి					
50	174-D	4.92	174-D2	0.33	యెస్. వెంకటేశ్వర్ రెడ్డి తండ్రి యెస్. లక్ష్మీకాంత్ రెడ్డి	168, D3	B1, 175	175, D3	D1C	సాగు భూమి
51				0.32	యెస్. సంతోష్ కుమార్ రెడ్డి తండ్రి యెస్. సంజీవ రెడ్డి					సాగు భూమి
52	175	34.88	175-2	2.09	గోణపత్తి సుధాకర్ రెడ్డి తండ్రి జి. ఈశ్వర్ రెడ్డి	176, 179, 180	No.52 Malyam	182	168, 174	సాగు భూమి
మొత్తం				31.00						
13R మైనర్ మాల్యం బ్రాంచ్ కెనాల్ - హనకనహాళ్ గ్రామము, కనేకల్ మండలము										
1	289-1	22.66	289-1B	0.32	1. కుమ్మతి ప్రకాష్ రెడ్డి తండ్రి చెన్నా రెడ్డి	290	గ్రామ సం. 52 మాల్యమ్	288	291	సాగు భూమి
2				0.72	2. కే రాజేశ్వరి భర్త చెన్నా రెడ్డి					
3				0.41	3. కొప్పుల తిప్పెయ: తండ్రి కే. గోవిందప్ప					
4				0.30	4. కే. యుగంధర్ రెడ్డి తండ్రి శివా రెడ్డి					
5				0.30	5. కే. పవన్ కుమార్ రెడ్డి తండ్రి శివా రెడ్డి					
6				0.25	6. కే. శ్రీరాములు తండ్రి కే. యెర్రిస్వామి					
7				0.25	7. బి. అజయ్ కుమార్ తండ్రి అయ్యప్ప					
8				0.15	8. వెంకటేశ్వర్లు తండ్రి సంజీవ రెడ్డి					
9	290	10.63	290-2	0.53	1. కే. శ్రీరాములు తండ్రి చెన్నప్ప	గ్రామ సం. 52 మాల్యమ్	289	288	291	సాగు భూమి
10				0.57	2. కే. మంజునాధ రెడ్డి తండ్రి ప్రకాష్ రెడ్డి					
11				0.57	3. కుమ్మతి ప్రకాష్ తండ్రి చెన్నా రెడ్డి					
మొత్తం				4.08						
13R మైనర్ మాల్యం బ్రాంచ్ కెనాల్ - ఎస్. హనుమాపురం గ్రామము, కనేకల్ మండలము										
1	99-A	9.56	99-A2	0.77	1. జి.యెస్. లలితా చౌదరి తండ్రి రామచంద్రప్ప	100	99-A3	99-A1	99-A1	సాగు భూమి
2				0.68	2. జి.యెస్. భాస్కర ప్రసాద్ తండ్రి తిమ్మప్ప					
3	99-B	12.24	99-B2	0.11	జి.యెస్. పెద్ద తిప్పెయ్య తండ్రి జి.సుబ్బారాయుడు	99-B1	99-B1	127-B2	99-A2	సాగు భూమి
4	100	13.63	100-2	0.31	1. జి.యెస్. లలితా చౌదరి తండ్రి రామచంద్రప్ప	100-1	100-1	99-A2 & B2	100-3	సాగు భూమి
5				0.61	2. జి.యెస్. భాస్కర ప్రసాద్ తండ్రి తిమ్మప్ప					
6				0.21	3. జి.యెస్. వెంకటమ్మ తండ్రి రామచంద్రప్ప					
7	101	15.60	101-2	0.01	శ్రీ ఆంజనేయ స్వామి మన్యం (దేవాదాయ భూములు)	101-1	101-1	100-2	126-2	సాగు భూమి
8	126	64.58	126-2	0.47	1. జి. సురేశ్ బాబు తండ్రి జగన్నాథ్	126-1	126-1 100-2 101-2	126-1	126-1	సాగు భూమి
9				0.74	2. మనోహర తండ్రి కేసన్న	126-1	126-1 100-2 101-2	126-1	126-1	సాగు భూమి
10	127-A	12.61	127-A2	0.18	జి.కే. రామలింగప్ప తండ్రి శ్రీరాములు	99-A2	99-B2	127-A1	127-A1	సాగు భూమి
11	127-B	1.75	127-B2	0.24	జి.సువర్ణమ్మ భర్త గోవిందప్ప	127-B1	128-2	127-B3	127-A2	సాగు భూమి
12				0.30	జి.కే. చంద్రన్న తండ్రి జారుట్లప్ప					
13	128	11.80	128-2	0.21	1.జి.కే. రమేశ్ తండ్రి జారుట్లప్ప	128-3	128-3	132-1	128-1	సాగు భూమి
14				0.31	2. జి.కేసన్న తండ్రి జారుట్లప్ప					
15				0.38	3. జి. పూర్ణిమ భర్త సురేశ్ బాబు					
16				0.14	4. జి.కే. చంద్రన్న తండ్రి జారుట్లప్ప					
17	129	24.40	129-2	1.03	1. యెస్. చంద్రకాంత్ తండ్రి శేషప్ప	129-1	129-1	129-3	132-1	సాగు భూమి
18				1.16	2. యెస్. సరేంద్ర బాబు తండ్రి శేషప్ప					
19				1.22	3. యెస్. ప్రసాద్ తండ్రి శేషప్ప					
20	132	23.20	132-1	0.37	జి. మధు తండ్రి లేట్ చంద్రన్న	128	129-1	132-2	132-2	సాగు భూమి
మొత్తం				9.45						
హగరి బ్రాంచ్ కెనాల్ - నరసాపురం గ్రామము, బెలుగుప్ప మండలము										
1	146-6	16.12	146-6B	0.30	టి. వెంకటేసులు తండ్రి టి. గుర్రప్ప	144	Vill. No.2 Hullkallu	147	332	సాగు భూమి
2				1.55	టి. ఆంజనేయులు తండ్రి టి. గుర్రప్ప					
3	146-7	39.99	146-7B	2.16	టి. అక్కవతి భర్త హనుమంతరాయుడు	144	Vill. No.2 Hullkallu	147	332	సాగు భూమి
4				1.09	టి. బిందు భర్త లేట్ ఎర్రిస్వామి					
5	147-2	24.50	147-2B	2.00	టి. వెంకటేసులు తండ్రి రామప్ప	139, 148	Vill. No.2 Hullkallu	149, 151	146	సాగు భూమి
6				1.53	పి. దీప్తి భర్త ఎర్రిస్వామి					
7	147-7	11.59	147-7B	0.20	యు. అనంతమ్మ భర్త కృష్ణమూర్తి	139, 148	Vill. No.2 Hullkallu	149, 151	146	సాగు భూమి
8				0.19	కొండప్ప తండ్రి తిమ్మప్ప					
9				2.30	అనసూయమ్మ భర్త కొండప్ప					
10	147-8	23.20	147-8B	1.18	రామచంద్రప్ప తండ్రి మసలన్న	139, 148	Vill. No.2 Hullkallu	149, 151	146	సాగు భూమి
11				0.74	పి. భాగ్యమ్మ భర్త పి. మల్లేశప్ప					
12				0.77	పి. విరూపాక్షప్ప తండ్రి మసలన్న					
13				0.98	పి. సంజీవ రెడ్డి తండ్రి పి. ముసలన్న					
14	151-6	14.80	151-6B	0.12	పి. సంజీవ రెడ్డి తండ్రి పి. ముసలన్న	152	Vill. No.2 Hullkallu	174	147, 148	సాగు భూమి
15				1.72	పి. నవీన్ తండ్రి వెంకటేసులు					
16				2.32	పి. గోవిందరాజులు తండ్రి ముసలన్న					
17	332-1	4.69	332-1B	0.58	చిత్తయ్య తండ్రి గొలగిడ్డప్ప	331	Vill. No.2 Hullkallu	146	333	సాగు భూమి
18	332-2	4.12	332-2B	0.39	టి. ఆంజనేయులు తండ్రి టి. గుర్రప్ప	331	Vill. No.2 Hullkallu	146	333	సాగు భూమి
19	333	13.20	333-2	0.67	జి. తిమ్మప్ప తండ్రి ఉక్కిరప్ప	330	Vill. No.2 Hullkallu	332	Vill. No.63 Titkallu	సాగు భూమి
మొత్తం				20.79						
మొత్తంము విస్తీర్ణము				69.27						

సదరు భూమి సముపార్జన నందు కేవలము గ్రామము యొక్క మరియు రైతుల యొక్క కొద్ది భూ భాగములు మాత్రమే సముపార్జన కావించ బడినవి, మరియు సదరు భూమి సముపార్జన వలన భూముల యొక్క ఆసాములు కానీ, రైతు కూలి కానీ, వృత్తికారులు కానీ, వారి జీవనోపాధి కోల్పోలేదు, మరియు ఎటువంటి నివాస గృహములు కోల్పోవడం లేదు కావున సెక్షన్ 16 నుండి 18 మరియు సెక్షను 31(2)(ఎ) నుండి (కె), ఈ సదరు భూ సముపార్జనకు వర్తించబడవు.

సదరు పై తెలిపిన భూసేకరణకు సంబంధించిన భూముల యందు లభ్యమగు బొగ్గు గనులు, ఇనుప ఖనిజం, పలక లేక ఇతర ఖనిజములు ఏవేని సదరు భూమి యందు జరుపు త్రవ్వకం సమయములో బయల్పడిన పక్షంలో సదరు భూమిని తీసుకొన్న ఉద్దేశ్యము నెరవేరుటకు ఉపయోగయుక్తమైనంత మేరకు మాత్రమే సదరు ఖనిజములను త్రవ్వకం లేక తొలగించడం లేక ఉపయోగించబడును కానీ ఇతర భూభాగంలో గల గనులు మరియు ఖనిజములు అవసరంలేదు.

ప్రభుత్వ ఉత్తర్వు నెం. రెవిన్యూ (భూ.సే.) శాఖ, తేది: 02.01.2015 మేరకు సంయుక్త కలెక్టర్, అనంతపురము గారిని ప్రాజెక్ట్ అడ్మినిస్ట్రేటర్‌గా నియమించింది. కావున భూసేకరణ చట్టం 30, 2013 సం॥ మేరకు సెక్షను 16 నుండి 18 మరియు సెక్షను 31(2)(ఎ) నుండి (కే) మేరకు **"నదారతు"** అవార్డును జారీ చేయడం జరిగినది.

సం/- శ్రీ యస్. రామస్వామి, M.A.
స్పెషల్ కలెక్టర్
శ్రీశైలం ప్రాజెక్టు, కర్నూలు



ఉక్కు పరిశ్రమ పురోగతికి సానుకూల సంకేతాలు

విశాలాంధ్ర - గాజువాక : మౌలిక, నిర్మాణ, ఆటో రంగాల్లో ప్రవేశపెట్టిన కొత్త ప్రోత్సాహికలతో ఉక్కు పరిశ్రమ పురోగతి సాధించే సంకేతాలు కనిపిస్తున్నాయని రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ (విశాఖ స్టీల్‌ప్లాంట్) సీఎండీ పీకే రథ్ అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ పురోగతికి, ఎదురవుతున్న సవాళ్లను అధిగమించడానికి స్టీల్ ప్లాంట్ అధికారులు, ఉద్యోగులు సమిష్టిగా కృషి చేయాలన్నారు. 2019 ఏప్రిల్ నుంచి డిసెంబరు వరకు రూ.12,700 కోట్లు సేల్స్ టర్నోవర్ సాధించినట్లు తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా ఉక్కు నగరంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 2019లో ప్రపంచంలోని అనేక స్టీల్ కంపెనీలు తీవ్రమైన ఒడిదుడుకులను ఎదుర్కొన్నాయని, కోకింగ్ కోల్, ఐరన్ ఓర్ వంటి ముడిసరుకుల ధరలు పెరగడంతో ఉక్కు పరిశ్రమపై తీవ్ర ప్రభావం పడిందని చెప్పారు.అనంతరం కార్పొరేట్ కమ్యూనికేషన్స్ విభాగం ఆధ్వర్యంలో 2020 కేలండర్‌తో పాటు డైరీని రథ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్టీల్‌ప్లాంట్ డైరెక్టర్లు కేసీ దాస్, వీవీ వేణుగోపాలరావు, డీకే మహంతి, కేకే ఘోష్, ఏకే సక్సేనా, సీబీఓ విజయకర్, ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ కేవీ విద్యాసాగర్, జనరల్ మేనేజర్లు, విభాగ అధిపతులు, కార్మిక, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ ప్రతినిధులు పాల్గొన్నారు.

గిరిజనులకు పీవో క్షమాపణ చెప్పాలి

ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య డిమాండ్

విశాలాంధ్ర - పాడేరు : విజయనగరం జిల్లా పార్వతీపురం ఐటీడీఏ పరిధిలో ఉన్న గిరిజనుల సమస్యలపై శాంతియుతంగా ధర్నాచేస్తున్న గిరిజనులు, గిరిజన నాయకులపై దురుసుగా ప్రవర్తించిన పార్వతీపురం ఐటీడీఏ పీవో తక్షణమే క్షమాపణ చెప్పాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య విశాఖజిల్లా సహాయ కార్యదర్శి కూడా రాధాకృష్ణ డిమాండ్ చేశారు. గిరిజన సమస్యలు పట్టించుకోకుండా ఐదవ షెడ్యూల్ ఏరియాలో చట్టాలు పకడ్బందీగా అమలు చేయవలసిన బాధ్యత ఉన్నప్పటికీ కనీస అవగాహన లేకుండా బాధ్యతారాహిత్యంగా ప్రవర్తించి, దురుసుగా మాట్లాడిన పీవోపై ఉన్నతాధికారులు, ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గిరిజన ప్రాంతంలో గిరిజనుల భూములు అన్యాక్రాంతం అవుతాయని చెప్పి అమాయక ఆదివాసుల భూములను గిరిజనేతర బడాబాబులు లాక్కుంటూ చట్టాలు ఉల్లంఘిస్తున్నా వారిపై చర్య తీసుకోకుండా గిరిజనులపై దురుసుగా ప్రవర్తించడం ఏమిటని, అధికారులు ప్రజల పక్షాన ఉన్నారా? లేదా దోపిడీదారుల పక్షమో? తేల్చుకోవాలని డిమాండ్ చేశారు. దీనిపై ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని గిరిజనులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

విశాఖ రాజధానిపై నాయకులు మద్దతు తెలపాలి

ఉత్తరాంధ్ర రాష్ట్రీయ సమితి



విశాలాంధ్ర - విశాఖసిటీ : విశాఖను కార్యనిర్వాహక రాజధానిగా ఏర్పాటు చేసేందుకు ఉత్తరాంధ్ర జిల్లాలలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులు మద్దతు పలకాలని ఉత్తరాంధ్ర రాష్ట్రీయ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు రాజు గౌడ్ యాత డిమాండ్ చేశారు. బుధవారం విశాఖలోని జగదాంబ జంక్షన్ దరి తెన్నేటి విశ్వనాథం విగ్రహం వద్ద ఆ సమితి ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విశాఖను రాజధాని అంశంపై ఇప్పటి వరకు ప్రతిపక్షనేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌లు ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. ఎన్నో అర్హతలున్న విశాఖను కాదని, గ్రామ పంచాయితీ కూడా లేని అమరావతికు ఎందుకు నాయకులు మద్దతు తెలుపుతున్నారని ప్రశ్నించారు. ఉత్తరాంధ్ర జిల్లాల నాయకులు ఇప్పటికైనా విశాఖకు మద్దతుగా నిలవాలని లేకుంటే చరిత్ర హీనులుగా మిగిలిపోతారన్నారు. ఈ కార్యక్రమంలో నల్లజెండాలు పట్టుకుని పలువురు ఆ సమితి సభ్యులు నిరసన తెలిపారు.

తొలి రోజు మెట్రో రైలు రికార్డు

విశాలాంధ్ర - హైదరాబాద్ : నూతన సంవ త్సరం సందర్భంగా డిసెంబరు 31 అర్ధరాత్రి దాటే వరకూ హైదరాబాద్ మెట్రో రైలు సేవలను పొడిగించిన తరుణంలో రాత్రంతా మెట్రో బోగీలు ప్రయాణికులతో కిటకిటలా డాయి. దీంతో గత ఏడాది ఆఖరు రోజున మెట్రోలో 4.60 లక్షల మందికి పైగా మెట్రోలో ప్రయాణించారని, రోజువారీ ప్రయాణీకుల సంఖ్య 40 వేల మంది వరకూ అధికంగా ప్రయాణించినట్టు మెట్రో అధికారులు తెలిపా రు. అత్య ధికంగా రికార్డు స్థాయిలో అమీర్ పేట మెట్రో స్టేషన్‌కు 28,696 మంది ప్రయాణికులు రాగా, 25,548 మంది ఈ స్టేషన్ నుంచి బయటకు వెళ్లారని అధికారులు చెప్పారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాన్ని పటిష్ఠంగా అమలు పర్చడంతో అర్ధరాత్రి వరకూ న్యూఇయర్ జోష్‌లో మునిగి తేలిన నగర వాసులు మెట్రోకే జైకొట్టారు. దీనివల్ల డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు చాలా స్వల్పంగా నమోదైనట్లు పోలీసులు వెల్లడించారు. సొంత వాహనాలు ఉన్నవారు సైతం మెట్రోలో సురక్షితంగా ఇంటికి చేరినట్లు తెలిపారు.

రాజకీయాలను కలుషితం చేస్తున్న కేసీఆర్

విశాలాంధ్ర - హైదరాబాద్ : రాష్ట్రంలో రాజకీయాలను కేసీఆర్ కలుషితం చేస్తున్నారని టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి ధ్వజమెత్తారు. గతంలో కాంగ్రెస్‌లో నేంచి ఇతర పార్టీల్లోకి వెళ్లిన నేతలు తిరిగి కాంగ్రెస్‌లోకి రావాలని ఆహ్వానించారు.. మంగళవారం గాంధీభవన్‌లో వనపర్తి మాజీ ఎంపీపీ శంకర్ నాయక్, పలువురు టీఆర్ఎస్‌కు చెందిన నాయకులు ఉత్తమ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఉత్తమ్ వారికి పార్టీ కండువాలు కపి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు, మైనార్టీలకు ప్రాధాన్యత ఇచ్చే పార్టీ కాంగ్రెస్ మాత్రమే అన్నారు. మునిసిపల్ ఎన్నికల సందర్భంగా నిరుద్యోగ భృతి ఎక్కడ? రుణమాఫీ, రైతు బంధు తదితర హామీలు ఏమయ్యాయని నిలదీశారు. రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ బలగాలను ఉపయోగిస్తూ కాంగ్రెస్ కార్యకర్తలను అణిచి వేస్తున్నారని, అందుకు నిరసనగా త్వరలోనే జైల్ బరో నిర్వహిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి చిన్నా రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మల్లు రవి తదితరులు పాల్గొన్నారు.

ఇంజనీర్ల సమస్యల పరిష్కారానికి చర్యలు

విశాలాంధ్ర - గూడూరు : పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి గోపాలకృష్ణ ద్వివేది అన్నారు. బుధవారం విజయవాడలోని పిఆర్ ప్రిన్సిపల్ సెక్రటరీ కార్యాలయంలో ఏపీ పంచాయతీ రాజ్ డిప్లొమా ఇంజనీర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ రియాజ్ అహ్మద్ రాష్ట్ర నాయకులతో కలిసి గోపాలక ృష్ణ ద్వివేదికి పుష్పగుచ్ఛాలు సమర్పించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ రాజ్ ఇంజనీర్లు పారదర్శకంగా విధులు నిర్వహిస్తూ గ్రామీణాభివృద్ధికి దోహదపడుతున్నారని అభినందించారు. పీఆర్ ఇంజనీర్ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ పంచాయతీ రాజ్ డిప్లొమా ఇంజనీర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హనుమంతరావు, సెక్రటరీ జీ.కేశవులు, పలువురు సభ్యులు పాల్గొన్నారు.

గోదావరి డెల్టాకు సీలేరు నుంచి 6వేల క్యూసెక్కుల నీరు

విశాలాంధ్ర - సీలేరు (విశాఖపట్నం) : గోదావరి డెల్టాకు రబీ పంటలకు విశాఖ జిల్లా సీలేరు నుండి 6వేల క్యూసెక్కుల నీటిని బుధవారం నుంచి విడుదల చేస్తున్నామని ఏపీ జెన్‌కో సీలేరు కాంప్లెక్స్ ఎస్ఈ (సివిల్) రామకోటిలింగేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రతీ ఏటా గోదావరి డెల్టాకు రబీ పంటల కోసం నవంబర్ నుంచి సీలేరు నీటిని విడుదల చేయాలని ఇరిగేషన్ అధికారులు కోరేవారని అయితే ఈ ఏడాది రాష్ట్రమంతంటా విస్తారంగా వర్షాలు కురవడంతో గోదావరి బేషిన్‌లో పుష్కలంగా నీటి వనరులు ఉండడంతో డెల్టాకు సీలేరు జలాల అవసరం రాలేదు. అయితే ప్రస్తుతం గోదావరి డెల్టా ప్రాంతంలో క్రమంగా నీటి మట్టాలు తగ్గుతున్న నేపధ్యంలో సీలేరు నుంచి 6వేల క్యూసెక్‌ల నీరు విడుదల చేయాలని ఆదేశాలు రావడంతో బుధవారం నుంచి డొంకరాయి పవర్ కెనాల్ ద్వారా ,పొల్లూరులో విద్యుత్ ఉత్పత్తి అనంతరం 3500క్యూసెక్‌లు , డొంకరాయి జలాశయం ఫిల్‌వే నుంచి నేరుగా 2500క్యూసెక్‌లు మొత్తంగా 6వేల క్యూసెక్‌ల నీటిని గోదావరి డెల్టాకు విడుదల చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ నెల 15వరకు ఇదే క్రమంలో నీటి విడుదలను కొనసాగించాని తమకు ఆదేశాలు వచ్చాయని ఆయన తెలిపారు. సీలేరు కాంప్లెక్స్‌లో ప్రస్తుతం బలిమెలాలో ఆంధ్రా వాటాతో కలుపుకొని 60టీఎంసీలకు పైగా నీటి నిలువలు వున్నట్లుగా ఆయన తెలిపారు.

ఇళ్ల స్థలాలకు భూసేకరణ వేగవంతం చేయాలి

ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖసిటీ : పేదలందరికీ ఇళ్ల పథకానికి భూసేకరణ వేగంగా, పక్కాగా చేయాలని ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. విశాఖలోని జెడ్పీ సమావేశ మందిరంలో భూసేకరణపై బుధవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వీలైనంత వరకూ ప్రభుత్వ భూమిని సేకరించాలని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వం వద్ద ఉన్న భూమితో సహా వివిధ సంస్థల వద్ద నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వం ఇచ్చిన భూమిని పరిగణనలోకి తీసుకోవాలన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు గృహ నిర్మాణానికి ప్రభుత్వం 1.5 సెంట్ల భూమిని ఉగాది రోజు పంపిణీ చేయనుందని తెలిపారు. గ్రామానికి దగ్గరగా సామాజిక, మౌలిక వసతులు అందుబాటులో ఉండే స్థలాలను గుర్తించాలన్నారు. భూసేకరణ చట్టంలో ఉన్న "ప్రజా ప్రయోజనాల కోసం" అనే అంశాన్ని దృష్టిలో పెట్టుకుని పేదలకు మేలు చేసే విధంగా వ్యవహరించాలన్నారు. ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన నవరత్నాలు పథకం బడుగు బలహీన వర్గాల ఆర్థిక పురోభివృద్ధికి, సామాజిక అభ్యున్నతికి దోహదం చేసేలా అధికారులు కృషి చేయాలన్నారు. తహశీల్దార్‌లు ప్రభుత్వ ప్రతినిధులుగా ప్రజా సంక్షేమం



గురించి ఆలోచించాలన్నారు. విద్య, వైద్య సంస్థలు, దేవాలయ, మత సంస్థలకు చెందిన భూములను తప్ప మిగిలిన సంస్థలకు ఇదివరలో ఇచ్చిన భూములను తిరిగి తీసుకోవచ్చునని చెప్పారు. వివాదంలో ఉన్న స్థలాలను సేకరించవచ్చు నని అన్నారు. వలంటీర్లను సమర్థంగా పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలన్నారు. లబ్ధిదారుల గుర్తింపు, ప్రజాభిప్రాయ సేకరణతో పాటు ప్రభుత్వ పథకాల అమలు, ప్రభుత్వ చర్యలను గూర్చి అవగాహన కల్పించేందుకు వలంటీర్లను ఉపయోగించు కోవాలన్నారు. ఆ విషయంలో అధికారులు వ్యక్తిగత శ్రద్ధతో స్వయంగా పరిశీలించి నిర్ణయం తీసుకోవాలన్నారు.

కలెక్టర్ వి.వినయ్‌చంద్ మాట్లాడుతూ 22ఏ కి సంబంధించిన భూములలో సీ కేటగిరీ తప్ప ఏ బీ డీ ఈ కేటగిరీలలో ఇచ్చిన భూములను తిరిగి తీసుకోవచ్చని చెప్పారు. లఘు పరిశ్రమల నిమిత్తం ఇచ్చిన భూములు చాలా వరకూ నిరుపయోగంగా ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. తహశీల్దార్లకు తమ మండలంలో ఉన్న భూములు అన్నింటి గురించి తెలిసి ఉండాలన్నారు. వీలైనంతవరకు ప్రభుత్వ భూమిని సేకరించాలని ప్రభుత్వ భూమిలేని చోట్ల, అవసరాలకు తగ్గట్టుగా అందుబాటులో ఉన్న భూములనూ గుర్తించవచ్చన్నారు. ఈ సమావేశంలో జేసీ ఎం.వేణుగోపాలరెడ్డి, పాడేరు సబ్ కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్, అసిస్టెంట్ కలెక్టర్ ప్రతిష్ట, వీఆర్వో ఎం.శ్రీదేవి, ఆర్డీవోలు పెంచల కిషోర్, సీతారామారావు, శివజ్యోతి, డీఆర్డీఏ పీడీ వి.విశ్వేశ్వరరావు జిల్లాలో పిల్లర్లు డిప్యూటీ తహశీల్దారు సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయి పోటీలకు 'కాళికమ్మ జానపద నృత్యం'

విశాలాంధ్ర - కవిటి : శ్రీకాకుళం జిల్లా కవిటి మండలానికి చెందిన ప్రముఖ నృత్య శిక్షణా సంస్థ ఉన్నతి డ్యాన్స్ అకాడమీ బృందం ప్రతి సంవత్సరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే యువజనోత్సవాలలో భాగంగా జానపద నృత్యం, జానపద గీతం విభాగాలలో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైంది. గత సంవత్సరం నవంబర్‌లో జరిగిన టెక్కలి డివిజన్ స్థాయి యువజనోత్సవాల్లోను, డిసెంబర్‌లో జరిగిన శ్రీకాకుళం జిల్లాస్థాయి యువజనోత్సవాల్లో ప్రథమస్థానం సాధించి ఉన్నతి డ్యాన్స్‌అకాడమీ రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించిందనీ సంస్థ డైరెక్టర్ పిబికె శర్మ తెలిపారు. జానపద నృత్యంలో భాగంగా కవిటి ఉద్దానం ప్రాంతానికి చెందిన 'కాళికమ్మ జానపద నృత్య' రూపకాన్ని అంశంగా ఎన్నుకున్నామని, జానపద గీతం విభాగంలో గిరిజన సాంప్రదాయ జానపద గీతాల్ని అంశంగా ఎన్నుకున్నామని ఆయన తెలిపారు.

వ్యక్తిగత విభాగంలో మోడ్రన్‌డాన్స్‌లో ఉన్నతి డ్యాన్స్ అకాడమీకి చెందిన త్రినాథ్ బెహెరా, వెంట్రిలాక్విజం,ఫ్యాన్సీడ్రెస్ విభాగాలలో శర్మ, తబల విభాగంలో నారాయణ ఎంపికయ్యారనీ తెలిపారు. ఈ పోటీలు ఈనెల 2,3 తేదీలలో విశాఖపట్నంలో జరుగుతాయనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో పిబికె.శర్మ, పిబిఎల్‌కే ప్రసాద్, సిహెచ్ రవికుమార్, సిహెచ్.వినోద్ కుమార్, బత్తుల గోవిందరావు, వై.వంశీ, జె.ఈశ్వర్,ఎన్.పాపారావు పాల్గొంటారు.

గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేద్దాం

వడ్డే, కేవీవీ పిలుపు

విశాలాంధ్ర - ఉయ్యూరు : మోడీ సర్కారు రైతు వ్యతిరేక విధానాలపై తిరగబడాలని అఖిల భారత కిసాన్ సంఘర్ష్ కో-ఆర్డినేషన్ నాయకులు పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా జనవరి 8న నిర్వహించ తలపెట్టిన గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక ఆర్ అండ్ బీ బంగ్లాలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు ప్రసంగించారు. దేశ వ్యాప్తంగా 240 రైతుసంఘాలు, 11 కేంద్రకార్మిక సంఘాల పిలుపు మేరకు ఈ బంద్‌ను జయప్రదం చేయాలని రైతులకు సూచించారు. అఖిలభారత కిసాన్ సంఘర్ష్ కో-ఆర్డినేషన్ ఏపీ కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు సమావేశానికి అధ్యక్షత వహించగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్, అఖిలభారత కిసాన్ సభ ఉపాధ్యక్షులు వై.కేశవరావు, కౌలు రైతు సంఘం



రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జమలయ్య, రైతుసంఘం నాయకులు వెలగపూడి ఆజాద్, ఏపీ రైతు కూలీ సంఘం నాయకులు ఎన్.బ్రహ్మయ్య, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శివనాగేంద్రం తదితరులు ప్రసంగించారు. రైతుల పట్ల కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును నాయకులు ఎండగట్టారు. గ్రామీణ భారత్ బంద్‌ను విజయవంతం చేయడం ద్వారా మోడీ సర్కారు కళ్లు తెరిపించాలన్నారు. రైతుల రుణ విముక్తికి కేరళ తరహా చట్టం తేవాలన్నారు. కౌలు రైతులకు గుర్తింపుకార్డులు ఇచ్చి ప్రభుత్వ పథకాలు, రుణాలు ఇవ్వాలని, స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం నుంచి వ్యవసాయాన్ని మినహాయించాలని, 2013 భూసేకరణ చట్టం ప్రకారం రైతులకు పరిహారం చెల్లించాలని, రాష్ట్ర ప్రభుత్వాలు తెచ్చిన సవరణ చట్టాలను రద్దుచేయాలని, అటవీ హక్కుల చట్టం 2006ను అమలు చేయాలని తదితర డిమాండ్లతో ఆలిండియా కిసాన్ సంఘర్ష్ కో-ఆర్డినేషన్ కమిటీ గ్రామీణ భారత్ బంద్‌కు పిలుపునిచ్చింది. సమావేశంలో రైతుసంఘం జిల్లా నాయకులు మాగంటి హరిబాబు, నాయకులు నిమ్మాది కొండా, కేవైకే రెడ్డి, కట్టా శివరామకృష్ణ, సీడీసీ చైర్మన్ పిచ్చిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గీతం ఎంబీఏ, బీబీఏ కోర్సులలో ప్రవేశాలు

25న జాతీయస్థాయి ఆన్‌లైన్ పరీక్ష

విశాలాంధ్ర - మధురవాడ (విశాఖపట్నం) : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ద్వారా నిర్వహిస్తున్న ఎంబీఏ, బీబీఏ, బీకామ్, ఇంటిగ్రేటెడ్ ఎంబీఏ కోర్సులలో 2020 విద్యాసంవత్సరం ప్రవేశాలకుగాను జనవరి 25న ఆన్‌లైన్ ప్రవేశ పరీక్ష జాతీయ స్థాయిలో నిర్వహించనున్నట్లు ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ ప్రొఫెసర్ వై.గౌతమ్ రావు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొంటూ గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ద్వారా ఎంబీఏలో మార్కెటింగ్, ఫైనాన్స్, సిస్టమ్స్, ఆపరేషన్స్, బిజినెస్ ఎనలిటిక్స్ స్పెషలైజేషన్స్‌తో పాటు ఎంబీఏ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్, ఎంబీఏ ఫిన్‌టెక్, ఎంబీఏ ఇంటర్నేషనల్ బిజినెస్, ఎంబీఏ ఇంటర్నేషనల్ బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్, ఎంబీఏ గ్లోబల్ లాజిస్టిక్స్ అండ్ సప్లై చైన్ మేనేజ్‌మెంట్ కోర్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది నుంచి కొత్తగా ఎంబీఏ హస్పటల్ మేనేజ్‌మెంట్, ఎగ్జిక్యూటివ్ ఎంబీఏ కోర్సులను ప్రారంభిస్తున్నామని డైరెక్టర్ తెలిపారు. ఎగ్జిక్యూటివ్ ఎంబీఏ కోర్సును వివిధ పరిశ్రమలలో పనిచేస్తున్న వారికి ఈ కోర్సు నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు.

అండర్ గ్రాడ్యుయేట్ స్థాయిలో బీబీఏ మేనేజ్‌మెంట్ అకౌంటింగ్, బీబీఏ ఫిన్‌టెక్, బీబీఏ లాగిస్టిక్స్, బీబీఏ ఫైనాన్షియల్ మార్కెట్, బీబీఏ బిజినెస్ అనలటిక్స్, బిబిఏ ఎంటర్‌ప్రెన్యూర్ కోర్సులను, అంతర్జాతీయ అకౌంటింగ్ సంస్థలు సీమా, ఏసిసిఏలతో కలసి బ్యాచులర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్, బీకాం(ఆనర్స్) కోర్సును నిర్వహిస్తున్నామని డైరక్టర్ తెలిపారు. వివిధ రాష్ట్రాల నుంచి విద్యార్థులు పెద్ద ఎత్తున దరఖాస్తు చేసుకోవడంతో పోస్ట్ గ్రాడ్యుయేట్, అండర్ గ్రాడ్యుయేట్ ప్రవేశాలకు వేరు, వేరుగా ఆన్‌లైన్ ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. యుజి, పీజీ కోర్సులకు జనవరి 25వ తేదీన ఆన్‌లైన్‌లో ప్రవేశపరీక్ష ఉంటుందని దీనికి ఈ నెల 18వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాల న్నారు. గీతం మేనేజ్‌మెంట్ కోర్సులలో ప్రవేశానికి సంబంధించి అర్హతలు, ఫీజుల వివరాలు, ఆన్‌లైన్ ధరఖాస్తులకు వెబ్ సైట్ www.gim.gitam.edu ను పరిశీలించవలసిందిగా సూచించారు.

నిర్భయను గుర్తుచేసిన దిశ

- మిన్నంటిన ఉరిశిక్ష డిమాండు - నిందితుల ఎన్‌కౌంటర్‌పై సర్వత్రా హర్షం
- తప్పుపట్టిన మానవహక్కుల సంఘాలు - విచారణకు సుప్రీం ఆదేశం
- ఫెడరల్ ఫ్రంట్ ఏర్పాటులో కేసీఆర్‌కు భంగపాటు
- తెలుగు రాష్ట్రాల మధ్య పెరిగిన సఖ్యత

విశాలాంధ్ర - హైదరాబాద్ : దేశంలో మహిళలకు భద్రత లేకుండా పోయింది. రోజురోజుకూ అత్యాచారాలు, లైంగిక వేధింపుల ఘటనలు పెరిగిపోతున్నాయి. ఈ ఏడాది తెలంగాణలో జరిగిన 'దిశ' హత్యాచారం ఘటన 2012లో ఢిల్లీలో పారామెడిక్ 'నిర్భయ'ను తలపించింది. 'దిశ' ఘటన యావత్తు దేశాన్ని కలచివేసింది. వెటర్నరీ డాక్టర్‌పై విరుచుకుపడి ఆమె మాన, ప్రాణాలను హరించి మృతదేహాన్ని తగలబెట్టేసిన నలుగురిని అదుపులోకి తీసుకున్న కొద్దిగంటల్లోనే పోలీసులు ఎన్‌కౌంటర్ చేయడంపై సర్వత్రా హర్షం వ్యక్తమైంది. లారీ వర్కర్లైన ఈ నిందితులను ఉరి తీయాలన్న డిమాండు మిన్నంటింది. అన్ని వర్గాల వారు నిరసనలు, ప్రదర్శనలు నిర్వహించారు. ఘటనాస్థలం వద్దనే నిందితులను ఎన్‌కౌంటర్ చేసిన పోలీసులను ప్రజలు మెచ్చుకున్నారు. దిశకు న్యాయం జరిగిందన్నారు. సీన్ రీక్రియేట్ చేసేందుకు ఘటనాస్థలికి తీసుకెళ్లగా నిందితులు పారిపోయేందుకు ప్రయత్నించడంతో వారిపై కాల్పులు జరిపినట్లు పోలీసులు తెలిపారు. దీనిని మావనహక్కుల సంఘాలు వ్యతిరేకించాయి. ఇది ఎక్స్‌ట్రా జ్యుడిషియల్ కిల్లింగ్ అన్న వాదన వినిపించింది. ఎన్‌కౌంటర్‌పై విచారణకు న్యాయస్థానం రిటైర్డ్ జడ్జి వీఎస్ సిర్పూర్కర్ నేతృత్వంలో ముగ్గురు సభ్యుల దర్యాప్తు కమిషన్‌ను సుప్రీంకోర్టు నియమించింది. ఈ ఎన్‌కౌంటర్‌ను దిశ, నిర్భయ కుటుంబాలు స్వాగతించాయి. ఇదిలావుండగా, ఈ ఏడాదిలోనే ఫెడరల్ ఫ్రంట్ ఏర్పాటునకు తెలంగాణ సీఎం, అధికార పార్టీ అధ్యక్షుడు కె.చంద్రశేఖరరావు కార్యాచరణను సిద్ధంచేశారు. అనేక రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సంప్రదింపులు జరిపారు. లోక్‌సభ



ఎన్నికల ఫలితాలు ఆయన ఆశలను అడియాశలు చేశాయి. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన టీఆర్ఎస్ లోక్‌సభ ఎన్నికలనూ స్వీప్ చేయాలనుకుందిగానీ 17కుగాను తొమ్మిది స్థానాలకే పరిమితమైంది. నిజామాబాద్ సిట్టింగ్ ఎంపీ, కేసీఆర్ తనయ కవిత ఓటమి టీఆర్ఎస్‌కు ఎదురుదెబ్బ అయింది. నిజామాబాద్‌లో మొత్తం 185 మంది పోటీచేయగా వారిలో 177 రైతులు ఉండటం కొసమెరుపు. అయితే జిల్లా పరిషత్ ఎన్నికల్లో టీఆర్ఎస్ పుంజుకుంది. స్థానిక పోరులో హుజూరానగర్‌ను గెలుచుకుంది. ఈ స్థానం నుంచి ఎమ్మెల్యేగా ఉన్న కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి లోక్‌సభకు ఎన్నికకావడంతో హుజూరానగర్ స్థానానికి ఎన్నికలు వచ్చాయి. టీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా కేసీఆర్ తనయుడు కేటీఆర్ కొనసాగుతుండటంతో రాజకీయ వారసుడిపై ఓ స్పష్టత వచ్చేసింది. అధికరణ 370 వంటి నిర్ణయాల్లో ఎన్డీయేకు మద్దతిచ్చిన టీఆర్ఎస్.. పౌరసత్వ సవరణ బిల్లు (సీఏబీ)కు మాత్రం మద్దతును నిరాకరించింది. మరోవైపు రాష్ట్రంలో కాంగ్రెస్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. 12మంది ఎమ్మెల్యేలు పార్టీని వీడి టీఆర్ఎస్‌లో చేరారు. దీంతో అసెంబ్లీలో ప్రధాన ప్రతిపక్షం హోదాను కాంగ్రెస్ కోల్పోయింది. అయినప్పటికీ ధైర్యాన్ని కోల్పోకుండా తిరిగి పుంజుకునేందుకు కసరత్తు చేస్తోంది. పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌తో తెలంగాణకు సఖ్యత పెరిగింది. నది జలాల పంపిణీతో పాటు రెండు రాష్ట్రాల సమస్యల పరిష్కారానికి కలిసికట్టుగా ముందుకెళ్లాలని ఇరువురు ముఖ్యమంత్రులు నిర్ణయించారు. ఏపీలో నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని టీడీపీ హయాంలో చెడిన ఈ రెండు రాష్ట్రాల మధ్య సంబంధాలు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైసీపీ ఘన విజయంతో మెరుగయ్యాయి. ఇదిలా వుండగా, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ) ఉద్యోగులు, కార్మికులు రెండు నెలల పాటు సమ్మె చేశారు. టీఎస్ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని డిమాండు చేశారు. ప్రభుత్వం దిగిరావాలంటూ మంకుపట్టు పట్టారు. అందుకు ససేమిరా అన్న సీఎం కేసీఆర్ తర్వాత మెత్తపడి కొన్ని వరాలివ్వడంతో కార్మికులు తిరిగి విధులకు హాజరయ్యారు.



నూతన సంవత్సర వేడుకల్లో విషాదం

ముగ్గురు మృతి


విశాలాంధ్ర - వాకాడు : నూతన సంవత్సరం ప్రారంభంలో వాకాడు మండలం తుపిలిపాలెంలో విషాదం చోటుచేసుకుంది. సముద్రంలో ఈతకు వెళ్లిన నలుగురిలో ముగ్గురు మృతి చెందగా, మరొకరు ప్రాణాపాయ స్థితిలో ఉన్నారు. ప్రమాదాన్ని గుర్తించిన స్థానిక మత్స్యకారులు మృతదేహాలను వెలికితీసి, కొనఊపిరితో ఉన్న మరొకరిని ఆసుపత్రికి తరలించారు. వీరు చిత్తూరు జిల్లా, తిరుపతి ప్రాంతానికి చెందిన వారుగా తెలుస్తోంది. నూతన సంవత్సరం సందర్భంగా ఆనందంగా గడిపేందుకు వీరు నిన్న రాత్రి ఇక్కడకు వచ్చి రాత్రి సముద్రం వద్దనే ఉండి, ఉదయాన్నే సముద్ర స్నానం చేస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు స్థానికులు చెబుతున్నారు.

విశాలాంధ్ర
బతుకు
The Life
గురువారం
02-01-2020




ఏమి హాయిలే ఇలా...

శీతాకాలం అనగానే శీతలప్రాంతాల్లో కురిసే మంచు, విపరీతమైన చలే గుర్తుకువస్తుంది అందరికి. అయితే జపాన్‌లో మకాక్విస్ అని పిలువబడే ఈ మంచు కోతులు మాత్రం ఎంచక్కా వేడి నీటిబుగ్గల వద్ద సేదతీరుతూ, జలకాలాడుతూ అటు వేడినీటినీ, పై నుంచి పడుతున్న మంచునూ ఆస్వాదిస్తున్నాయి. ఈ దృశ్యం జపాన్, నాగానోలోని జిగొకుదని యైన్-కొయిన్‌లోనిది.



బాల్యం నుంచే స్వీయ క్రమశిక్షణ



'విజయం' అనేది ఒక్కరోజులో లభించేది కాదు. ఒక్కనాటి ప్రక్రియ కూడా కాదు. ఏ రోజుకారోజు కొనసాగుతూ వెళ్ళే నిరంతర సాధన. విజయానికి కావాల్సిన సాధనాలు ఎన్నో ఉంటాయి. వాటిలో స్వీయ క్రమశిక్షణ ఒకటి.ఎంతో ముఖ్యమైనదీ, అత్యవసరమైనదీనూ! అది బాల్యం నుంచే అలవడాలి..ఎందుకు.. ఏమిటనేది ఇప్పుడు తెల్సుకుందాం.

పిల్లలను క్రమశిక్షణతో పెంచడం ఒక క్రమబద్ధమైన ప్రక్రియ. క్రమశిక్షణ వల్ల పిల్లలు మంచి చెడు ప్రవర్తనల తేడాలను తెలుసు కుంటారు. పెరిగే కొద్దీ క్రమశిక్షణతో పెరుగుతారు, సమాజంలో మంచి వ్యక్తిగా తీర్చిదిద్దబడతారు. "మొక్కయై వంగనిది మ్రానై వంగదు" అనే సామెత ప్రకారం చిన్న వయసులోనే మంచి అలవాట్లు నేర్పితే పెరిగేకొద్దీ మంచి పౌరులుగా తీర్చిదిద్దబడతారు.

ఇక్కడో విషయాన్ని ముందుగా తప్పనిసరిగా ఉదహరించుకోవాలి. టీనేజ్‌లోని కొడుకును బరువు తగ్గాలని తల్లి పదే పదే కోరుతుంటుంది. ఆమె సాధింపు భరించలేక కొడుకు జిమ్‌లో చేరతాడు. కొన్ని నెలలు జిమ్‌లో ఉన్నా ఏ తేడా రాదు. ఇదో దశ. ఇక రెండో దశకు వెళ్తే...ఎప్పటి లాగానే కొనసాగే అమ్మసాధింపు.. అదే జిమ్.. అయితే ఈసారి విజయం వరించింది. కొద్ది నెలల్లో బరువు తగ్గి, అద్భుతంగా కనిపిస్తున్నాడు.

ఈ రెండు దశలకు ప్రధాన తేడా ఏమిటంటే.. స్వీయ క్రమశిక్షణ! మొదటిసారి అది కొరవడింది. రెండో దశలో హార్డ్‌వర్క్ చేసి సన్నబడి, జీవితాంతం ఆరోగ్యంగా ఉండొచ్చునని అర్ధం చేసు కున్నాడు. ఊరికే టైమ్‌పాస్ కోసం అన్నట్లు కాకుండా చేసే పనిమీద దృష్టి పెట్టి, రెగ్యులర్‌గా జిమ్‌కి వెళ్ళాడు.

ఒకరు చెప్పారనో, ఇంకొకరు ఏమైనా అనుకుంటారనో బలవంతంగా పనులను సాగించడానికి, ఇష్టంతో, తనదైన క్రమశిక్షణతో చేయడానికి ఎంతో తేడా ఉంటుంది. జీవితంలో సంతోషానికి, విజయానికి ఈ రకమైన క్రమశిక్షణ కావాలి.

స్వీయ ప్రవర్తన ముఖ్యం :

స్వీయ క్రమశిక్షణ విజయానికి మాత్రమే దారి తీయదు. సంతోషానికి మార్గాన్ని సుగమం చేస్తుంది. తమను తాము నియంత్రించుకోగల శక్తి సామర్థ్యాలు అత్యుత్తమంగా ఉన్నవారు అవి లేనివారితో పోల్చితే జీవితంలో చాలా సంతోషంగా ఉంటారు. కాలం గడిచే కొద్దీ మార్పులు వస్తాయి. ముఖ్యంగా మూడు నుంచి ఏడు సంవత్సరాల వయసు నడుమ ఎంతో పరిణామం కనబడుతుంది. ఈ దశలో పిల్లలకు మంచి అలవాట్లు నేర్పించాల్సిన అవసరం ఉంది. క్రమశిక్షణ ఇక్కడనుంచే అలవడాలి. స్వీయ క్రమశిక్షణ అనేది అభ్యాసం మీద అలవడే ప్రవర్తన. తన భావోద్వేగాలను, ఆలోచనలను, చర్యలను నియంత్రించుకోగల సామర్థ్యం అలవడు తుంది. ఈ రకం క్రమశిక్షణ గలవారు నైపుణ్యాన్ని అలవరచుకోగలరు. వర్తమానంపై కాకుండా వారికి భవిష్యత్తుపై చక్కని అవగాహన ఉంటుంది. తమ ప్రవర్తనను నియంత్రించుకోగలగడం, శిక్షణలకు సంబంధించినదే. విజయానికి, క్రమశిక్షణకు నడుమ విడదీయరాని సంబంధం ఉందని మానసిక నిపుణులు చెబుతున్నారు. వ్యక్తిగత నియంత్రణ అనేది ఏ వ్యక్తికైనా కీలకం. జీవితంలో విజయానికి ఇది అత్యంత అవసరం.



విద్యలో ముందంజ :

స్వీయ క్రమశిక్షణ గల పిల్లల్లో విద్యా సంబంధిత ప్రతిభ బాగుంటుందని అధ్యయనాలు పేర్కొంటున్నాయి. క్రమశిక్షణగా వ్యవహరించే టీనేజర్లు తమ సమ వయస్కుల కంటే చదువులో ముందుంటారు. వారి గ్రేడ్స్, టెస్ట్ స్కోర్సు బావుంటాయి. ఎందుకంటే ఇటు వంటి పిల్లలు తాత్కాలికంగా వచ్చే ఆహ్లాదాల కంటే దీర్ఘకాలిక ప్రయోజనాలపైనే ఎక్కువ దృష్టి సారిస్తారు. ఉదాహరణకు పరీక్షలు దగ్గర పడుతున్నప్పుడు క్రమశిక్షణగల పిల్లలు సరదా పార్టీలకు సన్నిహితులంతా వెళ్ళినప్పటికీ తాము దూరంగానే ఉంటారు. పిల్లలు చదువుకునే దశలో ఇవి కీలకం. స్వీయ క్రమశిక్షణ ఉన్నప్పుడు ఎదిగే కొద్దీ పిల్లల క్యారెక్టర్ ఓ ఆకృతికి రావటమే కాదు. ఎన్నో భావి విజయాలను అందుకోగలరు. తనకు తాను క్రమశిక్షణగా మెలగాలన్న ఆలోచన పిల్లల్లో కలిగినప్పుడు వారి విజయసాధనలకు ఇక ఏ అడ్డంకీ ఉండదని గుర్తుంచుకోవాలి. స్వీయ క్రమశిక్షణ నెమ్మదిగానే అలవడినా దీర్ఘకాలంలో దాని ఫలాలు అనంతంగా ఉంటాయి.

విజయ పరంపర :

పి.వి. సింధు విజయాన్నే ఉదహరించుకుందాం. ఆమె విజయం తాలూకు గొప్పతనమంతా తన స్వీయ క్రమశిక్షణ వల్లే సాధ్యమైంది. ఆమె కోచ్ పుల్లల గోపీచంద్ తన గురించి చెప్పిన మాటలు ఓ సారి గుర్తు చేసుకుందాం. 'ఇరవై ఒక్క సంవత్సరాల సింధు హార్డ్ వర్క్‌కు, క్రమశిక్షణకు మారుపేరు. తన పని నిబద్ధత ఎవరికైనా స్ఫూర్తిదాయకమే. తొలి ట్రెనింగ్ సెషన్ తెల్లవారు జామున 4.15కి మొదలవుతుంది. రెండో ట్రెనింగ్ సెషన్ ఉదయం ఏడుగంటలకు, ఒక్క నిముషం కూడా ఆలస్యమయ్యేది కాదు. తనకు అత్యంత ప్రీతిపాత్రమైన ఐస్‌క్రీమ్‌లు మానేసింది. ఎన్నో నెలలు మొబైల్ ఫోన్‌ని దూరంగా ఉంచింది' అన్నారు. ఇటువంటి క్రమశిక్షణ ఉన్నప్పుడు సాధించలేని సక్సెస్ అంటూ ఏదీ ఉండదు. పిల్లలకు ఇటువంటి స్ఫూర్తిదాయక విషయాలు ఎప్పటికప్పుడు తెలియజేస్తుండాలి.

అలవాటు చేయాలి :

పిల్లలు క్రమశిక్షణను అలవరచుకోలేకపోవడానికి అనేక కారణాలుంటాయి. తల్లిదండ్రులు కూడా అవసరానికి మించి అతిగా రక్షణ కవచంలా ఉంటుంటారు. దీనివల్ల పిల్లలు ఎటువంటి బాధ్యతలూ స్వీకరించక క్రమశిక్షణకు దూరంగా ఉండిపోతుంటారు. పిల్లలకు స్వీయ క్రమశిక్షణ అలవరచడం వినడానికి, అమలుచేయడానికి కష్టంగా అనిపించినప్పటికీ, కొన్ని రకాల చర్యల ద్వారా సాధించే వీలుంది. పిల్లలకు నీతులు చెబుతున్నప్పుడు ముందుగా పెద్దవాళ్ళు అవి ఆచరిస్తూ రోల్‌మోడల్‌గా ఉండాలనేది నిపుణుల అభిప్రాయం. పిల్లలకు బోధించే పెద్దవాళ్ళు స్వీయ క్రమశిక్షణతో కొనసాగుతుంటే అదే నైజం, దానంతట అదే పిల్లలకు అలవడుతుంది.

క్రమశిక్షణ ఆవశ్యకతను పిల్లలు తెలుసుకోవడం కోసం స్ఫూర్తిని ఇవ్వగల కథలు చెప్పడం గొప్పమార్గం. అంకితభావం, హార్డ్‌వర్క్, నిబద్ధత, క్రమశిక్షణ గలవారు, తమ కలల సాఫల్యానికి కృషి చేస్తారు. అటువంటి వాళ్ళ కథలు పిల్లలకు తెలియజెప్పాలి. ఒక్కసారి క్రమశిక్షణకు అలవాటుపడితే ఇక వారికి ఏదో చెప్పాల్సిన అవసరం, పదే పదే ఇది చెయ్యి, అది వద్దు అంటూ వారి వెంట పడాల్సిన పని ఉండదు.

-పి.ఎం. సుందరరావు

పిల్లల్లో స్వీయ క్రమశిక్షణ అలవడడానికి తగిన సూత్రాలు :

- ✦ పిల్లల పట్ల ప్రేమానురాగాలతో ఉండాలి.
- ✦ పిల్లల గురించి క్షుణ్ణంగా గమనించాలి, తెలుసుకోవాలి.
- ✦ పిల్లలకు ఇతరులను గౌరవించడం నేర్పించాలి.
- ✦ పిల్లలుచెప్పేవి సరిగా విని, వారికి తగిన సమాధానాలు చెప్పాలి,వారితో మాట్లాడేందుకు తగిన సమయం కేటాయించాలి. ✦ తల్లిదండ్రులు పిల్లలకు ఆదర్శంగా ఉండాలి.
- ✦ పిల్లలను కఠినంగా శిక్షించకూడదు. ✦ పిల్లలను దగ్గరచేసుకునే తత్వం అలవరచుకోవాలి.



నీరు, విద్యుత్తుల ఆదాకు మార్గాలు

ఈసారి కరెంటు బిల్లు ఇంత వచ్చిందేమిటి? ఇకపై ఇంత అవ్వకుండా చూసుకోవాలనుకుంటారు. కానీ నాలుగు రోజుల తర్వాత షరామామూలే. పక్క గదిలోకి వెళుతున్నప్పుడు కూడా ఫ్యాన్‌ను ఆపకపోవడం, టీవీని చూడకపోయినా దాన్ని ఆపకపోవడం వంటి కొన్ని అలవాట్లు కొందరికి అంత త్వరగా వదలవు. నీటి వినియోగంలోనూ చాలామంది ఇంతే వ్యవహరిస్తుంటారు. అయితే రోజువారీ అలవాట్లలో స్వల్ప మార్పులు చేసుకోవడంలో గట్టిగా నిర్ణయం తీసుకుంటే, మీ ఇంటిలో నీటిని, విద్యుత్తును ఆదా చెయ్యొచ్చు. అప్పుడు ఇంటి ఖర్చులను తగ్గించడంతో పాటు పర్యావరణాన్ని పరిరక్షించగలుగుతారు. కాబట్టి మనం నీటిని, విద్యుత్తును పొదుపు చేసే మార్గాలేమిటో తెల్సుకుందాం.



ఎయిర్ కండీషనర్ : ఎయిర్ కండీషనర్‌ను సర్వీసింగ్ చేయించుకుంటూ శుభ్రంగా ఉంచితే విద్యుత్ ఆదా అవుతుంది.అలాగే దాని థర్మోస్టాట్‌ను 24 డిగ్రీల సెల్సియస్‌లో సెట్ చేయండి. అంతకు మించి ప్రతి ఒక్క డిగ్రీ సెల్సియస్ తక్కువ టెంపరేచర్లో మీరు ఏసీని వినియోగించటం వల్ల మీ బిల్లుకు తొమ్మిది శాతం అదనపు భారాన్ని జతచేస్తుంది.

వాషింగ్ మెషీన్స్ డ్రయర్స్ : బాగా అవసరమైతేనే తప్ప డ్రయర్స్ వాడొద్దు. వాషింగ్ మెషీన్ పనితనాన్ని ఎప్పటికప్పుడు గమనిస్తుండాలి.శుభ్రంగా ఉంచుకోవాలి. అలాగే వాషింగ్‌మెషీన్‌తోపాటు ఐరన్ బాక్స్,ఓవెన్స్ వంటి కొన్ని ఎలక్ట్రానిక్ ఉపకరణాల వినియోగమును మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు, అలానే రాత్రి 8 గంటల నుంచి 11 గంటల వరకు మానివేయడం మంచిది.

వాటర్ హీటర్లు : వాటర్ హీటర్లకు ఏవైనా లీకేజీలు ఉన్నాయేమో గుర్తించడానికి నిర్దేశించిన ప్రామాణిక సమయంలో సరైన నిర్వహణలను చేపట్టడం మంచిది. ఈ పరికరం థర్మోస్టాట్ టెంపరేచర్ 60 డిగ్రీల సెల్సియస్‌లో ఉంటుంది. వేసవిలో అవసరం లేనప్పుడు దాన్ని ఆపివేస్తే ఇంకా మంచిది.



ఎలక్ట్రిక్ కుక్కర్లు : విద్యుత్తు వినియోగంపై పనిచేసే ఎలక్ట్రిక్ కుక్కర్లు స్థానంలో గ్యాస్ మీద పనిచేసే కుక్కర్లను వాడండి. అలా వంట చేసేటప్పుడు ఒకటి కంటే ఎక్కువ పదార్థాలను వండాలని గుర్తుంచుకోండి.

రిమోట్‌తో వద్దు.. స్విచ్ బోర్డు వద్దనే ఆపండి : మీరు రిమోట్ కంట్రోల్‌తో టెలివిజన్‌ను (లేదా) సెటప్ రిసీవర్‌ను ఆపివేసినప్పటికీ కూడా, మీ టెలివిజన్ ప్లగ్గిన్ అయినా విద్యుత్ మూలానికే కనెక్ట్ అయి ఉంటుంది. కాబట్టి మీ టెలివిజన్ పరికరాలకు ప్రధాన విద్యుత్ వనరును అందించే స్విచ్ బోర్డును ఆపివేయడం ఉత్తమం.

ఫ్లోరోసెంట్ బల్బుల వాడకంతో.. : ఫ్లోరోసెంట్ బల్బులు ప్రకాశవంతంగా ఉంటూ మరింత సమర్థమంతంగా పనిచేస్తాయి. మనం రెగ్యులర్‌గా వాడే బల్బులు వినియోగించుకునే విద్యుత్తు కన్నా ఇవి తక్కువ ఎనర్జీని ఉపయోగిస్తాయి.

ఎడాప్టర్లను కుళాయిలకు అమర్చండి : నీటిని పరిరక్షించే ఎడాప్టర్లను మీ కుళాయిలకు అమర్చండి, అది ట్యాప్ ద్వారా ప్రసరించే నీటి ప్రవాహాన్ని దాదాపు సగం వరకు తగ్గిస్తుంది.

కుళాయిని ఉపయోగించేటప్పుడు : వంట పాత్రలను కడుక్కోవటానికి పూర్తిగా తెరచి ఉన్న కుళాయిని ఉపయోగించడానికి బదులుగా, సగం వరకు నీటితో నింపిన తొట్టెను ఉపయోగించడంవల్ల ప్రతి 15నిమిషాలకు 30లీటర్ల నీటిని ఆదా చేయవచ్చు. అలాగే మీరు పళ్ళు కడిగేటప్పుడు, షేవింగ్ చేసేటప్పుడు కుళాయిని ఆపివేయడం వల్ల మీరు ఒక రోజుకు 19 లీటర్ల నీటిని ఆదా చేయవచ్చు.

లీకేజీలు లేకుండా.. : లీకేజీలు లేకుండా తరచూ తనిఖీ చేస్తుండాలి. లీకేజీ ఉంటే వెంటనే రిపేరు చేయించాలి. దీనివల్ల ఒక రోజుకు దాదాపు 30 లీటర్ల నీటిని వ్యర్థం కాకుండా ఆదా చేయగలరు.

బాత్‌టబ్ కంటే షవర్‌బాత్‌నే మిన్న : స్నానానికి బాత్‌టబ్‌ను ఉపయోగించడం వల్ల మీకు 140 లీటర్ల నీరు అవసరమైతే, షవర్‌ను ఉపయోగించడం వల్ల మీకు కేవలం 30 లీటర్ల నీరు మాత్రమే అవసరమవుతుంది. కాబట్టి ఈ రెండింటిలో మీరు షవర్‌బాత్‌నే ఎంచుకోవడం మంచిది.

ఫిట్‌గా ఉండాలంటే..

కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టాం. చాలామంది తీర్మానాలు చేసుకొని ఉంటారు. వాటిల్లో ఫిట్‌నెస్‌గా ఉండటం పైనే ఎక్కువమంది తీర్మానం చేసుకొని ఉంటారు. అందుకే ఈ అంశంపై కొన్ని వివరాలు..

శరీరం ఫిట్‌నెస్ కోరుకునే పురుషులు అల్పాహారం అస్సలు మానకూడదు. ఉదయాన్నే అల్పాహారం తినడం వల్ల చురుగ్గా ఉన్నట్లు శరీరానికి అంటే మెదడుకు సూచన అందుతుంది. ఏ రకమైన ఆహారం కొవ్వుగా మారుతుంది.. ఏ పదార్థాలు కొవ్వును కరిగిస్తాయి అన్న అవగాహన అవసరం. చిరుతిండ్ల విషయంలో టెంప్ట్ అవ్వకూడదు. సమయపాలన చాలా అవసరం. ఆకలి వేయలేదు కదా అని ఆగకుండా ప్రతి మూడుగంటలకు ఆహారం తీసుకుంటుండాలి. ఆకలిగా ఉందని చిరుతిండ్లు తినకూడదు.



బయటకు వెళ్లేముందే ఏదోఒకటి తిని వెళితే బజారులో చిరుతిండిపై ఉత్సాహం తగ్గుతుంది. పీచు పదార్థాలు వీలై నంత ఎక్కువగా తింటుండాలి. ఇవి త్వరగా కడుపు నింపుతాయి. ఎక్కువసేపు ఆకలి కానివ్వవు. చక్కెర పదార్థాలు తగ్గించాలి. కాఫీ, టీలలో వేసుకునే చక్కెర విషయంలో జాగ్రత్తగా ఉండాలి. బ్రెడ్, కెచప్, సలాడ్ డ్రెస్సింగ్, క్యాన్డ్ ఫ్రూట్, పీనట్ బట్టర్, సూప్స్ వంటి వాటిల్లో కనిపించకుండా ఉండే చక్కెర శాతాన్ని పరిగణించుకోవాలి.

కండలను పెంచుకోవాలనుకునేవారికి ప్రొటీన్లు తప్పనిసరి. ప్రతిరోజూ ఎనిమిదిగ్లాసుల మంచినీరు తాగు తుండాలి. ప్రతి భోజనానికి ముందు రెండు గ్లాసుల నీరు తాగడం వల్ల కడుపు నిండినట్లుండి, ఆహారం తగ్గిస్తారు. కానీ భోజనం మానేయకూడదు. రోజంతా ఐదుసార్లు తింటుండాలి. ఐతే ఆరోగ్యవంతమైన పదార్థాలు మాత్రమే తీసుకోవాలి. కొంచెం కొంచెం తినడం వల్ల రోజంతా ఆకలిగా ఉన్న భావన రాదు. బ్లడ్‌షుగర్ క్రమబద్ధీకృతంగా ఉంటుంది. శారీరక కొవ్వును తొలగించుకోవడానికి గ్రీన్‌టీ కూడా చక్కని మార్గం. కొవ్వును కరిగించడంతో పాటు క్యాన్సర్, గుండె జబ్బులు రాకుండా పరిరక్షిస్తుంది. అన్నింటి కంటే ముఖ్యంగా ఆల్కహాల్‌ను తగ్గించడం వల్ల కొలెస్ట్రాల్ తగ్గుతుంది.



పరిపూర్ణ ఆరోగ్యం కావాలనుకునేవారు తగిన ఆహార, పానీయ విధానాలను తప్పనిసరిగా అనుసరించాలి. ఆహారంలో కొవ్వు, తీపి పదార్థాలు తగ్గించాలి. ఏవో ఒక పదార్థానికే పరిమితం కాకూడదు. భిన్నమైన పదార్థాలను కొద్దికొద్దిగా ఎక్కువసార్లు తింటుండాలి. రోజు మొత్తంలో మూడుసార్లు భోజనానికే పరిమితం కాకుండా కొద్దికొద్దిగా ఐదుసార్లు తినాలి. అన్ని రకాల కాయగూరలు, పండ్లు, పప్పుధాన్యాలు ఉండాలి. విటమిన్ 'సి' ఎక్కువగా ఉండే నిమ్మ, నారింజ, స్ట్రాబెర్రీ, కాలిఫ్లవర్, 'ఎ' విటమిన్ అధికంగా ఉండే క్యారెట్, గుమ్మడి లాంటివి తప్పని సరిగా తీసుకోవాలి. మంచినీళ్లు ఎక్కువగా తాగాలి. కోడిగుడ్డులోని పచ్చసొన, రెడ్ మీట్ వంటివి అధికంగా తీసుకుంటే రక్తంలో కొలెస్ట్రాల్ పెరుగుతుంది. ఆహార పదార్థాలను చక్కగా ఎంచు కోవడం మాత్రమే కాదు.. వాటిని తినే పద్ధతీ బాగుండాలి. స్థిమితంగా ఒకచోట కూర్చుని బాగా నమిలి మింగాలి. హడావిడిగా ముగించేయకూడదు.

కొవ్వుకు చెక్.. చూడ్డానికి నాజూగ్గా ఉన్నా బరువు ఎందుకు ఎక్కువ ఉన్నాము అని ప్రశ్నించుకుంటే, నడుము వద్ద, పిరుదుల భాగంలో కొవ్వు పేరుకుపోవడమే కారణం. ఇది మహిళల్లో అధికం. చాలాసేపు కూర్చుని ఉండేవారిలో ఇలాగే కొవ్వు పేరుకునిపోతుంది. ఒత్తిడికి గురవుతున్నా, డిప్రెషన్ సమస్యఉన్నా కొవ్వు పేరుకుపోతుంది. ఇలాంటివారు స్కిప్పింగ్, యోగాసనాలు చేయడంవల్ల ఈ ప్రదేశాల్లోని కొవ్వు కరుగు తుంది. అలాగే పొట్ట దగ్గర, మోచేతిపైన కొవ్వు ఉన్నట్లయితే చేతుల వ్యాయామాలు, బరువులు ఎత్తడం, యోగాసనాల వల్ల ఫలితం ఎంతో ఉంటుంది. ఛాతీ భాగంలో ఫ్యాట్ ఉంటే బ్రిస్క్ వాకింగ్ ఉత్తమ పరిష్కార మార్గం. ఇవన్నీ ఓ నెలరోజులపాటు చేస్తూ ఆహార నియమాలు పాటిస్తే తేడా వెంటనే తెలుస్తుంది.

జరిగిన కథ

"నేటికి రెండు మాసాలు బాబూ! ఇందాకా సాగు చెయ్యనేలేకపోయాను."

ఒక చిన్న పిల్లవచ్చి, గనోరీ తివారీకి పచ్చి మిరప కాయలు కొన్ని ఇచ్చి వెళ్ళింది. అతడు పచ్చి మినుప పిండి, ఉప్పు, మిరపకాయలూ తింటున్నాడు. పిండి ముద్దలు అంతంత పెద్దవి, ఈ బక్క తివారీ పొట్టలో ఎలా ఇముడుతాయో తెలియడం కష్టం. గనోరీ సిసలైన సంచారి అని చెప్పాలి. అతడు తిండికి కూర్చున్న చోటనే ఒక పక్క ఒక మాసిన బట్టలమూట, గలీబులా సన్నపడి పోయిన ఒక సన్న రజాయి చూసి, అవి అతడివేనని గ్రహించాను. ఇదే అతడి ఇహలోక సంపద. "ఏమీ తోచడంలేదోయ్! నువ్వు కచేరీకి రాకూడదూ?" అన్నాను గనోరీతో.

సాయంకాలంవేళ గనోరీ కచేరీకి వచ్చాడు.

"ఎక్కడుంటున్నావోయ్ గనోరీ?" అని అడిగాను.

"ముంగేర్ జిల్లా గ్రామాలలో ఉంటున్నాను బాబూ! అనేక పల్లెటూళ్ళు తిరుగుతూ ఉంటాను."

"తిరుగుతూ ఏం చేస్తూ ఉంటావు?"

"బళ్ళో పంతులుగిరీ! పిల్లలకి చదువు చెపుతాను."

"ఏ బడీ చిక్కలేదా?"

"రెండు మూడు నెల్లకంటె పని ఉండటం లేదు. బాబుగారూ! పిల్లలు నెల జీతాలు ఇవ్వరండి."

"పెళ్ళీ గట్రా అయిందా? వయసెంత నీకు?"

బిభూతిభూషణ్ బంధోపాధ్యాయ

వనవాసి

72

అనువాదం : సూరంపూడి సీతారాం



"నా పొట్ట పోషించుకోలేను బాబుగారూ! పెళ్లికూడానా? వయసు ముప్పై నాలుగు, ముప్పై అయిదు వచ్చింది."

గనోరీ తివారీ వంటి గర్భ దరిద్రులు ఈ ప్రాంతంలో కూడా ఆట్టేమంది కనబడరు. నేను ఇక్కడకు వచ్చిన మొదటి రోజుల్లో, ఒకసారి, అతడు ఆహ్వానం లేకుండానే అన్నం తినడం కోసం కచేరి వచ్చిన సంగతి గుర్తుకు వచ్చింది. ఇప్పుడు కూడా అతడు అన్నం తిని చాలా రోజులు అయినట్లుంది. గంగోతాల ఇళ్ళలో అతిథిగా పచ్చిపిండి తింటూ రోజులు గడుపుతున్నాడు.

గనోరీ! ఈరాత్రి భోజనానికి రావోయ్! కంటూ మిశ్ర వంటచేస్తాడు. అతని చేతివంట తినడానికి అభ్యంతరం లేదుగా?" అన్నాను.

"గనోరీ మొగం ఇంతయింది. ఒక్కనవ్వు నవ్వేసి "కంటూ మా బ్రాహ్మడేనండి, అతని చేతివంట ఇదివరలో తిన్నానండి, అభ్యంతరం ఏముంది?" అన్నాడు.

తరవాత ఇలా అన్నాడు: "మీరు పెళ్ళిసంగతి ఎత్తారు కాబట్టి చెపుతున్నాను. పోయిన యేడు శ్రావణంలో, ఒక వూళ్ళో మా బ్రాహ్మలదే ఒక ఇల్లుంది. వాళ్ళ యింట్లోనే ఉన్నాను. వాళ్ళ పిల్లతో నా పెళ్ళి ఏర్పాటు అంతా పూర్తి అయిందండి. చివరకి ముంగేర్ నుంచి ఒక బనీను కూడా కొని తెచ్చుకున్నానండి. తరవాత ఊళ్ళో వాళ్ళు చెడగొట్టేశారండి. అన్నారు కదా- వాడు ఒట్టి బీద స్కూల్ మాష్టరు, తిండికిలేదు, ఇల్లూ లేదు, వాడికి పిల్ల నివ్వద్దు, అని. అందువల్ల ఆ పెళ్ళి భగ్నమైపోయిందండి. నేనూ ఆవూరు విడిచిపెట్టి వచ్చేశాను." .

"పిల్లని చూశావా? చూడ్డానికి బాగుంటుందా?"

"చూళ్ళేదామరి! చక్కగా ఉంటుంది బాబుగారూ! ఆ పిల్లని నాకెందుకిస్తారండి? నిజమే కదా మరి? నాకేముంది చెప్పండి?"

గనోరీ పెళ్లి విషయంలో చాలా ఖేదపడుతున్నాడు. ఆ పిల్ల అతడి హృదయంలో హత్తుకుపోయింది.

ఆ తరవాత చాల సేపటి దాకా కూర్చుని కబుర్లు చెప్పాడు. అదంతా విన్నాక, జీవితంలో అతడికి ఏ సౌఖ్యమూ లభ్యం కాదనిపించింది. గ్రామ గ్రామంతరాలు తిరుగుతాడు, పొట్టకి రెండు మెతుకులకోసం! అయినా అదీ దొరకదు. గంగోతాల ఇళ్ళచుట్టూ తిరిగి జీవనం సాగిస్తున్నాడు.

"అందుకనే చాలా రోజులకు మళ్ళీ లవటులియా వచ్చానండి. ఇక్కడ అనేక పల్లెలు వెలిశాయని విన్నానండి. అప్పటి అడవీ అవ్వీ లేవింక. ఇక్కడ ఏదైనా ఒకబడి తెరుద్దామని. అందుకు వచ్చానండి. జరుగుబాటు ఉంటుంది కదా బాబు? ఏమంటారు?"

ఆ క్షణమే మనసులో నిశ్చయించుకున్నాను- ఇక్కడే ఒక పాఠశాల కట్టించి ఇచ్చి గనోరీ తివారీని ఉంచాలని. ఇంతమంది కొత్తజనం మా ఎస్టేటులో చేరారు. వీళ్ళ పిల్లల చదువుకి సదుపాయం చెయ్యవలసిన బాధ్యత మాదే. చూద్దాం, ఏం చెయ్యవచ్చునో.

3

అపూర్వమైన వెన్నెలరాత్రి. యుగళ ప్రసాద్, రాజూపాండేలు కాలక్షేపంకోసం వచ్చారు. కచేరికి కొద్ది దూరంలోనే ఒక చిన్న గూడెం వెలిసింది. అక్కడ నుంచి కూడా ఒక మనిషి వచ్చాడు. అతడు ఛాపరాన్ జిల్లానుంచి వచ్చి ఇక్కడ మకాం వేసుకుని నాలుగు రోజులే అయింది.

అతడు తన జీవితగాథ చెపుతున్నాడు. భార్యా పుత్రులను వెంటబెట్టుకుని ఎన్ని ప్రాంతాలు తిరిగాడో, ఎన్ని మైదానాలూ అడవులూ నడిచాడో, ఎన్నిసార్లు ఇల్లు కట్టుకుని మళ్ళీ లేచిపోయాడో, అంతా చెపుతున్నాడు. ఒకచోట మూడేళ్ళు, ఇంకో చోట అయిదేళ్ళు, కుశీనది ఒడ్డున ఒకచోట పదేళ్ళు ఉన్నాడు. ఎక్కడా ఉన్నతి సాధించలేకపోయాడు. ఈ మాటు లవటులియా అడవికి వచ్చాడు, ఉన్నతి కోసం.

ఈ సంచార కుటుంబాల గృహస్థ జీవనం చాలా చిత్రంగా ఉంటుంది. వాళ్ళతో మాట్లాడి చూశాను. వాళ్ళ జీవనం బొత్తిగా హీనం, కట్టుబాట్లు ఉండవు, సమాజం లేదు, సంస్కారం లేదు, ఇల్లూ జన్మభూమీ అనే వ్యామోహం లేదు. నీల ఆకాశం క్రిందనే కుటుంబ జీవనం గడుపుతూ, అడవులలోనూ, కొండలమధ్య లోయల్లోనూ, పెద్దపెద్ద నదుల తీరాల పచ్చని మైదాన ప్రాంతాలలోనూ నివసిస్తూ ఉంటారు. ఇవాళ ఇక్కడ, రేపు మరొకచోట.

వీరి ప్రేమ విరహాలూ, జీవన మృత్యువులూ అన్నీ నాకు కొత్తగా విచిత్రంగా కనబడ్డాయి. కాని అన్నిటికంటె విచిత్రంగా కనబడినది, ఇప్పుడు వీరు వ్యక్తపరుస్తున్న ఉన్నతిని గురించిన ఆశ.

ఈ లవటులియా అడవిలో అయిదో పదో బిఘాలనేల ఊడ్చి గోధుమ సాగు చేసినంతలో, ఉన్నతి ఎలా సాధించగలరని ఆశ పడుతున్నారో, అర్థం చేసుకోడం కష్టం. అతడి వయసు ఏభైకి మించింది. పేరు బలభద్ర సెంగాయీ. కలూజాతి, అంటే పొలం కాపులన్నమాట. అతడు ఈ వయసులో కూడా జీవితంలో ఉన్నతి సాధించాలనే ఆశతోనే ఉన్నాడు.

"ఇంతకు ముందు ఎక్కడుండే వాడవోయ్?" అని బలభద్రుణ్ణి అడిగాను.

"ముంగేర్ జిల్లాలో ఒక పచ్చిక మైదానం ప్రాంతంలో ఉండేవాణ్ని బాబూ! ఆరేళ్ళున్నానక్కడ. ఆ తరవాత పంటలు నాశనమైపోయాయి, జొన్నపంట పూర్తిగా పాడైపోయింది. ఇంక అక్కడ ఉన్నతి సాధించే ఆశ కనబడలేదండి. బాబుగారూ! లోకంలో అందరూ ఉన్నతి కోసమే ప్రయత్నం చేస్తారు కదా! ఈ పర్యాయం చూస్తున్నాను, బాబుగారి ఆశ్రయంలో-"

రాజూపాండే అందుకున్నాడు: "నేనిక్కడికి వచ్చిన మొదటి రోజుల్లో నాకు ఆరు గేదెలుండేవి. ఇప్పుడవి పది అయినాయి. లవటులియా అంటే ఉన్నతి ఒనగూడే జాగా"

"ఒక జోడు గేదెలు కొని ఇప్పించండి పాండేజీ! ఈమాటు పంట రాగానే డబ్బెట్టి గేదెలు కొనాలండి-అవి లేకపోతే ఉన్నతి లేదండి" అన్నాడు బలభద్రుడు.

గనోరీ వీళ్ళ మాటలు వింటున్నాడు. అతడూ అన్నాడు: "నిజమండి నాకూ కోరిక ఉంది, గేదెలు ఒకటి రెండు కొనాలని, ఒకచోట ఎక్కడైనా స్థిరపడగలిగానూ అంటే

మహాలిఖారూప పర్వతం మీద చెట్లూ చేమల పైనా, వాటి వెనుక ధన్‌ఝరి పర్వతాలపైనా గుడ్డి వెన్నెల వెలుగు వ్యాపించింది. కొద్దిగా చలి ఆరంభించిందని,

ఈ లవటులియా అడవిలో అయిదో పదో బిఘాలనేల ఊడ్చి గోధుమ సాగు చేసినంతలో, ఉన్నతి ఎలా సాధించగలరని ఆశ పడుతున్నారో, అర్థం చేసుకోడం కష్టం.అతడి వయసు ఏభైకి మించింది. పేరు బలభద్ర సెంగాయీ. కలూజాతి, అంటే పొలం కాపులన్నమాట. అతడు ఈ వయసులో కూడా జీవితంలో ఉన్నతి సాధించాలనే ఆశతోనే ఉన్నాడు.

"ఇంతకు ముందు ఎక్కడుండే వాడవోయ్?" అని బలభద్రుణ్ణి అడిగాను.

"ముంగేర్ జిల్లాలో ఒక పచ్చిక మైదానం ప్రాంతంలో ఉండేవాణ్ని బాబూ! ఆరేళ్ళున్నానక్కడ. ఆ తరవాత పంటలు నాశనమైపోయాయి, జొన్నపంట పూర్తిగా పాడైపోయింది. ఇంక అక్కడ ఉన్నతి సాధించే ఆశ కనబడలేదండి. బాబుగారూ! లోకంలో అందరూ ఉన్నతికోసమే ప్రయత్నం చేస్తారు కదా! ఈ పర్యాయం చూస్తున్నాను, బాబుగారి ఆశ్రయంలో-"

రాజూపాండే అందుకున్నాడు: "నేనిక్కడికి వచ్చిన మొదటి రోజుల్లో నాకు ఆరు గేదెలుండేవి. ఇప్పుడవి పది అయినాయి. లవటులియా అంటే ఉన్నతి ఒనగూడే జాగా"

చిన్న మంట వేశారు. ఒకపక్క రాజూపాండే, యుగళ ప్రసాద్, ఇంకో పక్క బల భద్రుడూ మరో ముగ్గురు నలుగురు కొత్తగా చేరిన జనమూ కూర్చున్నారు.

ఉన్నతిని గురించిన వీరి ఆలోచనలు, అందుకోలేని అడియాసలు కావు. ఆరు గేదెలకు బదులు పది గేదెలు, కాకపోతే పన్నెండు గేదెలు ఎక్కడో పర్వతాల మధ్య ఉన్న ఈ దుర్గమారణ్యంలో, ఈ మనుషులలో ఆశలేమిటో ఆకాంక్షలేమిటో, తెలుసుకునే అద ృష్టం కలిగినందువల్ల, ఈ వెన్నెలరాత్రి నా ద ృష్టికి అపూర్వమైనదిగా, రహస్యమయమైనదిగా కనబడుతోంది. కేవలం వెన్నెలరాత్రి మాత్రమే కాదు, ఈ మహాలిఖారూప పర్వతం, దూరాన ధన్‌ఝరి శైలశ్రేణీ, పర్వతాల పైనున్న అడవులూ అన్నీ అపూర్వంగానే కనబడుతున్నాయి.

యుగళ ప్రసాద్ ఒక్కడు మాత్రం ఈ ఇహిక విషయాలలో చొరబడలేదు. అతడు మరొక రకం సంప్రదాయ విరుద్ధమైన మనసుతో ఈ భూమికి వచ్చాడు. భూములు ఆస్తులు, ఆవులు గేదెలు మొదలైన వాటిని గురించి ఆలోచించడం అతడికి ఇష్టం ఉండదు, అసలు పట్టించుకోడు.

యుగళ ప్రసాద్ అన్నాడు: "సరస్వతీ కుండీకి తూర్పు ఒడ్డున అడవిలో హంసలతలు ఎన్ని వేశాననుకున్నారు, అన్నీ అలుముకుపోయి అదో పెద్ద తోట అయిపోయిందండి అక్కడ, మీరు చూశారా?

(ఇంకా ఉంది)

స్టెమ్‌కు దీటుగా.. డీ-ఆర్ట్

250 కోర్సులు.. 40 సంస్థలు.. ఒకే ఎంట్రన్స్

ఇంటర్మీడియట్ తర్వాత.. ఎక్కువమంది విద్యార్థుల చూపు స్టెమ్ (సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథ్స్) కోర్సులపైనే. వీరికి భిన్నంగా వైవిధ్యభరితమైన క్రియేటివ్, లిబరల్ ఆర్ట్స్ కోర్సులు చేయాలనుకునే వారి సంగతేమిటి? రకరకాల ఎంట్రన్సులు రాయాల్సిందేనా? ఇలాంటి వారి కోసమే డీఏఎల్‌హెచ్‌ఏఎం ఫౌండేషన్ 'డీ-ఆర్ట్' అనే ఒక ఉమ్మడి ప్రవేశపరీక్షను నిర్వహిస్తోంది. రెండు విభాగాలుగా జరిగే ఈ పరీక్షలో ప్రశ్నలు వైవిధ్యంతో ఉండి, విద్యార్థులు తమకు దేనిలో ఆసక్తి ఉందో తెలుసుకునే వీలు కల్పిస్తాయి. ఒక్కపరీక్ష ద్వారా స్టెమ్ మినహా అన్ని కోర్సుల్లోకి ప్రవేశం పొందవచ్చు.

ఇంజినీరింగ్ అభ్యర్థులకు జేఈఈ, ఎంసెట్. వైద్యవిద్యకు నీట్. ఇలా సైన్స్, టెక్నాలజీ కోర్సులు చదవాలంటే ప్రవేశపరీక్షలు ఉన్నాయి. కానీ స ృజనాత్మక, లిబరల్ ఆర్ట్స్ లాంటి కోర్సుల విషయానికొస్తే.. చాలావరకూ ప్రతి సంస్థ ప్రత్యేక ప్రవేశపరీక్ష నిర్వహిస్తోంది. దీని వల్ల విద్యార్థికి డబ్బు, సమయం వ ృథా అవుతోంది. ఈ నేపథ్యంలో నాన్-స్టెమ్ (సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, మ్యాథ్స్‌యేతర) కోర్సులకు డీఏఎల్‌హెచ్‌ఏఎం ఫౌండేషన్ ఒక కామన్ ప్రవేశ పరీక్షను నిర్వహిస్తోంది.

ఏమిటీ పరీక్ష?

డీఏఎల్‌హెచ్‌ఏఎం అసెస్‌మెంట్ అండ్ రేటింగ్ టూల్ (డీ-ఆర్ట్) పేరుతో నిర్వహించే ఈ ప్రవేశపరీక్ష ద్వారా కొన్ని ప్రముఖ కళాశాలలు, విశ్వవిద్యాలయాలు పలు రకాల అండర్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్‌ల్లోకి ప్రవేశాలు కల్పిస్తున్నాయి. దీన్ని నిర్వహించే డీఏఎల్‌హెచ్‌ఏఎం స్వతంత్రమైన, లాభాపేక్ష లేని సంస్థ. నాన్ స్టెమ్ కోర్సులు- క్రియేటివ్, లిబరల్ ఎడ్యుకేషన్‌కు ప్రాచుర్యం కల్పించడం దీని ప్రధాన ఉద్దేశం. పరీక్ష ద్వారా 40కి పైగా ప్రముఖ విద్యాసంస్థల్లో 250కి పైగా విభిన్నమైన కోర్సుల్లోకి ప్రవేశాలు నిర్వహిస్తారు.

విద్యార్థులు తమ ఆసక్తి ఎందులో ఉందో తెలుసుకునే విధంగా ప్రవేశపరీక్షను రూపొందించారు. ఇది జీవితానికి సంబంధించిన జ్ఞానాన్నీ పరిశీలించేలా ఉంటుంది. పరీక్షలో భాగంగా డీఏఎల్‌హెచ్‌ఏఎం పేరులోని ఆరు విభాగాలు- డిజైన్, ఆర్ట్స్, లిబరల్ స్టడీస్, హ్యూమానిటీస్, ఆర్కిటెక్చర్, మీడియా కింద వచ్చే అన్ని సబ్జెక్టులపైనా ద ృష్టిసారిస్తారు. 2020లో ఇంటర్ పూర్తయ్యేవారు/ ఇంటర్మీడియట్ రెండో ఏడాది చదువుతున్నవారూ దరఖాస్తు చేసుకోవచ్చు మొదటి సంవత్సరం చదువుతున్నవారు అనర్హులు. వయసు 16 నుంచి 26 ఏళ్లలోపు ఉండాలి.

నమోదు ప్రక్రియ

ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. రిజిస్ట్రేషన్ ఫీజు రూ.4,999. అప్లై చేసుకున్న 10 రోజులకు అడ్మిట్ కార్డులు అందజేస్తారు.

దరఖాస్తు చేసుకోవడానికి చివరితేదీ: డిసెంబరు 30, 2019

హ్యూమన్ ఫ్యాక్టర్ పరీక్ష తేదీ: జనవరి 5, 2020



నాలెడ్జ్ వాలిడేషన్ పరీక్ష తేదీ: జనవరి 19, 2020

పరీక్ష పూర్తయిన నెలరోజులకు ఫలితాలను ఈ-మెయిల్ ద్వారా తెలియజేస్తారు.

వెబ్‌సైట్: https://www.dalhamfoundation.org/

ఏమేం సిద్ధమవ్వాలి?

ఇంటర్‌లో చదివిన అంశాలు ఇందుకు సాయపడతాయి. వాటిని నిత్యజీవితంలో ఎంతవరకూ అన్వయించుకోగలుగుతున్నారనేది ప్రధానంగా పరీక్షిస్తారు. వెబ్‌సైట్‌లో నమూనా పరీక్షలు అందుబాటులో ఉన్నాయి. మాదిరి ప్రశ్నపత్రాలనూ డౌన్‌లోడ్ చేసుకునే వీలుంది.

పరీక్ష విధానం

ఇది ఆన్‌లైన్ పరీక్ష. డిజైన్, ఆర్కిటెక్చర్ విభాగాలవారికి పెన్, పేపర్ ఆధారిత ప్రశ్నలు ఉంటాయి. పరీక్షలో హ్యూమన్ ఫాక్టర్ (మానవీయ అంశాలు), నాలెడ్జ్ వాలిడేషన్ (పరిజ్ఞాన ధ్రువీకరణ) అనే రెండు విభాగాలుంటాయి.

పార్ట్-ఎ:

హ్యూమన్ ఫ్యాక్టర్: దీనిలో మళ్లీ నాలుగు సెక్షన్లు ఉంటాయి. 300 మార్కులకు ఉంటుంది. సమయ పరిమితిని సూచించలేదు. దీన్ని ఇంటి నుంచీ రాసే వీలు ఉంది.

సెక్షన్-1:

అప్లికేషన్ రేటింగ్: వంద మార్కులకు పది ప్రశ్నలుంటాయి. ఇవి విద్యార్థి, విద్యానేపథ్యం గురించి క్షుణ్ణంగా తెలుసుకోడానికి తోడ్పడతాయి. విద్యానేపథ్యం, ఎక్స్‌ట్రా కరిక్యులర్ అంశాలు, విద్యార్జన సమయంలో నిర్వహించిన బాధ్యతలు, ప్రాజెక్టులు, సర్టిఫికేషన్లు, సాధించిన విజయాలు, సోషల్ యాక్టివిటీస్/ కమ్యూనిటీ సర్వీస్, నాయకత్వం వహించిన సందర్భాలు వంటి వాటిని ప్రమాణాలుగా తీసుకుంటారు.

డీ-ఆర్ట్ స్కోరును పరిగణనలోకి తీసుకుంటున్న ప్రముఖ విద్యాసంస్థల్లో- పెరల్ అకాడమీ, జీడీ గొయెంకా యూనివర్సిటీ, జేడీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ అండ్ టెక్నాలజీ, ఎన్ఎస్‌హెచ్ఎం, చిత్కర యూనివర్సిటీ, కోడ్-వీజీయూ, యూఐడీ, శ్రీశ్రీ యూనివర్సిటీ, జాగరన్ లేక్‌సిటీ యూనివర్సిటీ, మోదీ యూనివర్సిటీ వంటివి ఉన్నాయి.

(మిగతా రేపటి సంచికలో)

విద్య, ఉద్యోగావకాశాలు

షార్‌లో సైంటిస్టులు

శ్రీహరికోటలోని ఇండియన్ స్పేస్ రిసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో) పరిధిలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ (షార్)లో కింది పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది.

పోస్టులు: సైంటిస్ట్/ఇంజినీర్, మెడికల్ ఆఫీసర్

పేస్కేల్: సైంటిస్ట్/ఇంజినీర్, మెడికల్ ఆఫీసర్ ఎస్‌సీ పోస్టులకు రూ.56,100-1,77,500/-

మెడికల్ ఆఫీసర్ ఎస్‌డీ పోస్టుకు రూ. 67,700-2,08,700/-

మొత్తం ఖాళీలు: 21.

పోస్టులు: సైంటిస్ట్/ ఇంజినీర్-19

విభాగాలు: కెమికల్ ఇంజినీరింగ్, ఇండస్ట్రియల్ ఇంజినీరింగ్, పవర్ సిస్టమ్స్ ఇండస్ట్రియల్ సేఫ్టీ, మెషిన్ డిజైన్/ఇంజినీరింగ్ డిజైన్, స్ట్రక్చరల్ ఇంజినీరింగ్

అర్హత: సంబంధిత సబ్జెక్టుల్లో బీఈ/ బీటెక్, ఎంఈ/ఎంటెక్ లేదా తత్సమాన అర్హత.

పోస్టు:మెడికల్ ఆఫీసర్-2

అర్హతలు: ఎంబీబీఎస్ ఉత్తీర్ణత, స్పెషలైజేషన్‌లో ఎండీ/ఎంఎస్ లేదా డీఎన్‌బీ

వయస్సు: పై రెండు పోస్టులకు 2020, జనవరి 17 నాటికి 18-35 ఏండ్ల మధ్య ఉండాలి.

దరఖాస్తు: ఆఫ్‌లైన్‌లో

చివరితేదీ: 2020, జనవరి 17

ఎంపిక విధానం: షార్ట్‌లిస్టింగ్, రాతపరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా

వెబ్‌సైట్: https://apps.shar.gov.in

ఈసీహెచ్‌లో 114 ఖాళీలు

తెలంగాణ అండ్ ఆంధ్రా సబ్ ఏరియా ఎక్స్‌సర్వీస్‌మెన్ కంట్రిబ్యూటరీ హెల్త్ స్కీమ్ (ఈసీహెచ్) కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదల చేసింది.

మొత్తం ఖాళీలు: 114

పోస్టులు: ఆఫీసర్ ఇన్‌చార్జ్ పాలీక్లినిక్, మెడికల్ స్పెషలిస్ట్, మెడికల్ ఆఫీసర్, రేడియాలజిస్ట్, డెంటల్ ఆఫీసర్, నర్సింగ్ అసిస్టెంట్, ఫార్మసిస్ట్, డ్రైవర్, క్లర్క్‌ల్యాబొరేటరీ అసిస్టెంట్, ఫార్మసిస్ట్, ఫిమేల్ అటెండెంట్, ప్యూన్, సఫాయివాలా, చౌకీదార్, డాటా ఎంట్రీ ఆపరేటర్, రిసెప్షనిస్ట్, ఐటీ నెట్ టెక్ ఉన్నాయి.

అర్హతలు: పోస్టుని బట్టి సంబంధిత సబ్జెక్టుల్లో డిప్లొమా, బీఎస్సీ, బీడీఎస్, బీఫార్మసీ, ఎంబీబీఎస్, ఎండీ/ ఎంఎస్/ డీఎన్‌బీ ఉత్తీర్ణత, అనుభవం.

ఎంపిక విధానం: ఇంటర్వ్యూ ద్వారా

ఇంటర్వ్యూ తేదీలు: 2020 జనవరి 28 నుంచి ఫిబ్రవరి 5 వరకు

దరఖాస్తు: ఆఫ్‌లైన్‌లో

చివరితేదీ: 2020, జనవరి 8

వెబ్‌సైట్: https://tasaechs.telangana.gov.in

ఎన్‌బీసీసీలో

న్యూఢిల్లీలోని నేషనల్ బిల్డింగ్స్ కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎన్‌బీసీసీ) కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది.

మొత్తం ఖాళీలు: 14

పోస్టులవారీగా ఖాళీలు: మేనేజ్‌మెంట్ ట్రెయినీ-10, సీనియర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్-2, సీజీఎం-2.

అర్హతలు: సివిల్ ఇంజినీరింగ్ విభాగంలో గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణత, గేట్ స్కోర్, అనుభవం ఉండాలి.

విశాలాంధ్ర ప్రజ్ఞ

దరఖాస్తు: ఆన్‌లైన్‌లో

ఎంపిక విధానం: గ్రూప్ డిస్కషన్/ ఇంటర్వ్యూ

చివరితేదీ: 2020, జనవరి 28

వెబ్‌సైట్: https://www.nbccindia.com

డబ్ల్యూఐఐలో

డెహ్రాడూన్‌లోని వైల్డ్ లైఫ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూఐఐ) కాంట్రాక్టు ప్రాతిపదికన కింది ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది.

మొత్తం ఖాళీలు: 29

పోస్టులు: ప్రాజెక్ట్ అసిస్టెంట్, రిసెర్చ్ అసోసియేట్, వైల్డ్ లైఫ్ బయాలజిస్ట్, వెటర్నరీ ఆఫీసర్, ప్రాజెక్ట్ అసోసియేట్ తదితరాలు ఉన్నాయి.

అర్హతలు: సంబంధిత సబ్జెక్టుల్లో డిగ్రీ, పీజీ ఉత్తీర్ణత, అనుభవం.

ఎంపిక విధానం: రాతపరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా

దరఖాస్తు: ఆన్‌లైన్‌లో

చివరితేదీ: 2020, జనవరి 23

వెబ్‌సైట్: https://wii.gov.in

ఎన్‌ఐఐలో పీహెచ్‌డీ

న్యూఢిల్లీలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇమ్యునాలజీ (ఎన్ఐఐ) 2020-21 విద్యా సంవత్సరానికి కింది ప్రోగ్రాముల్లో ప్రవేశాల కోసం ప్రకటన విడుదల చేసింది.

ప్రోగ్రామ్: పీహెచ్‌డీ

విభాగాలు: ఇమ్యునాలజీ, ఇన్ఫెక్షియస్ అండ్ క్రానిక్ డిసీజ్ బయాలజీ తదితరాలు.


అర్హతలు: సంబంధిత సబ్జెక్టుల్లో ఎమ్మెస్సీ, ఎంటెక్, ఎంబీబీఎస్, ఎంవీఎస్సీ, ఎంఫార్మసీ ఉత్తీర్ణత/ తత్సమాన అర్హత ఉండాలి.

దరఖాస్తు: ఆన్‌లైన్‌లో

ఎంపిక విధానం: ప్రవేశ పరీక్ష, షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ ద్వారా

చివరితేదీ: 2020, జనవరి 31

వెబ్‌సైట్: http://www.nii.res.in





డిసెంబరులో పెరిగిన జీఎస్టీ ఆదాయం

న్యూఢిల్లీ : జీఎస్టీ ఆదాయ సేకరణ డిసెంబరులో రూ.1.03 లక్షల కోట్లకు పెరిగింది. గత నెలలో వసూలైన రూ.103,184 కోట్లలో, సిజిఎస్‌టీ రూ.19,962 కోట్లు, ఎస్‌జిఎస్‌టి రూ.26,792కోట్లు, ఐజిఎస్‌టి రూ.48,099 కోట్లు (దిగుమతులపై వసూలు చేసిన రూ.21,295కోట్లతో సహా) సెస్ రూ.8,331 కోట్లు(వసూలు చేసినరూ.847 కోట్లతో సహా దిగుమతులు)గా అధికారిక ప్రకటన వెల్లడించింది. దాదాపు అన్ని పరోక్ష పన్నులను భర్తీ చేసిన జీఎస్టీ జులై1, 2017 నుండి అమల్లోకి వచ్చింది. అప్పటినుండి జీఎస్టీ రేట్లు పలుమార్లు సవరించడం జరిగింది. జీఎస్టీ వసూళ్లు వరుసగా రెండో నెలలో రూ.1లక్షకోట్లకుపైగా ఉంది. గత ఏడాది డిసెంబరుతో పోలిస్తే రూ.1.03లక్షల కోట్లకు పెరిగింది. 2018 డిసెంబరులో జీఎస్టీ వసూలు రూ.97,276కోట్లు కాగా ఈ ఏడాది నవంబరులో రూ.103,492 కోట్లు నమోదైంది. దేశీయలావాదేవీల ద్వారా 2019 డిసెంబరులో జీఎస్టీ ఆదాయం 2018 డిసెంబరు ఆదాయంతో పోలిస్తే 16శాతం వృద్ధి నమోదుచేసింది. 2019 డిసెంబరులో జీఎస్టీ కౌన్సిల్ సమావేశాలు నాలుగుసార్లు జరిగాయి. 2019 డిసెంబరులో అరుణాచల ప్రదేశ్ జీఎస్టీ వసూళ్లలో రెండు రెట్లు పెరిగి 58కోట్లకు చేరింది. అంతకుముందు ఏడాది ఇదే నెలలో రూ.26కోట్లనుంచి రూ.58కోట్లకుచేరింది. నాగాలండ్ 88శాతం, మణిపూర్ 64శాతం, మిజోరంలో 60శాతం పెరిగాయి. లక్షదీప్ జీఎస్టీ వసూలులో 78శాతం క్షీణించి రూ.1కోట్లకు,జార్ఖండ్ 3శాతం క్షీణించి రూ.1943 కోట్లకు చేరింది.

అందరి చూపూ సీతారామన్ బడ్జెట్‌పైనే...

- రాయితీల కోసం ఎదురుచూపులు
- జీఎస్టీపై వ్యాపారుల ఆందోళన



న్యూఢిల్లీ : ఆదాయపు పన్నులో రాయితీకోసం వచ్చే నెలలో ఆర్థికమంత్రి నిర్మల సీతారామన్ రెండవసారి సమర్పించనున్న బడ్జెట్‌పై సామాన్యులు దృష్టి సారించారు. ఆర్థికమందగమనం, కార్పొరేట్ పన్నురేట్ల గణనీయ తగ్గింపుతో పెద్ద మొత్తాల తగ్గింపుకు అవకాశం తక్కువగా ఉన్నట్లు అంచనా...జులై 5, 2019న సీతారామన్ సమర్పించిన తొలి బడ్జెట్‌లో మందగించిన ఆర్థికవ్యవస్థను పునరుద్ధరించడానికి తగిన చర్యలు తీసుకోనందున సెప్టెంబరులో కంపెనీలు సంపాదించే లాభాలపై చెల్లించే పన్నును కనిష్టస్థాయికి తగ్గించడం ద్వారా ఒకింత ఆశ్చర్యాని కలిగించింది. ఇది కేంద్ర పన్ను మొత్తాన్ని రూ.1.45 లక్షల కోట్లకు తగ్గించింది. జీఎస్టీని 2019లో హౌసింగ్, ఎలక్ట్రిక్ వాహనాలు, హోటల్ వసతి, డైమండ్ జాబ్ వర్క్, ఔట్‌డోర్ కేటరింగ్ వంటి అనేక వస్తువులపై పలుమార్లు తగ్గించారు. వినియోగం క్షీణించడంతో పన్ను వసూలు మందగించడం, పన్నురేటు తగ్గింపు ఆదాయ లక్ష్యాలలో ప్రతిబింబిస్తుంది. దీనిగురించి పట్టించుకోకుండా, మోడీ-2.0 ప్రభుత్వం తమకు ఉపశమనం కలిగించాలని సామాన్యులు ఆశిస్తున్నారు. 2020-21 బడ్జెట్ సీతారామన్ ఫిబ్రవరి 1న సమర్పించాల్సిఉంది.

ఆర్థిక మందగమనం, ఆదాయ సేకరణ క్షీణతతో ఆర్థికమంత్రి నేతృత్వంలోని జీఎస్టీ కౌన్సిల్ నాలుగు సమావేశాలు 2019 డిసెంబరులో జరిగాయి. రెండవ త్రైమాసికంలో జీడీపీ వృద్ధి రేటు 6సంవత్సరాల కనిష్టానికి 4.5శాతానికి చేరింది. ఆర్థికవృద్ధికి ప్రభుత్వం వివిధ చర్యలు తీసుకోవలసివచ్చింది. 45 సంవత్సరాల కనిష్టానికి దిగజారిన నిరుద్యోగిత రేటు, ఆరేళ్ల కనిష్టానికి దిగజారిన దేశీయ జీడీపీ నేపథ్యంలో..ప్రభుత్వం కార్పొరేట్ పన్ను రేట్లను దాదాపు 10శాతం తగ్గించి 25.17శాతానికి నమోదుచేసింది. 'స్నేహపూర్వక అభివృద్ధి' మరియు 'భవిష్యత్-ఆధారిత' అని ప్రశంసించిన సీతారామన్ తొలి బడ్జెట్ సమర్పించిన రెండున్నర నెలల అనంతరం, సెప్టెంబరులో సంవత్సరానికి రూ.1.45 లక్షల కోట్ల ఆర్థికవ్యయాన్ని ప్రకటించారు. దీనితో దేశీయ ద్రవ్యలోటు మరింత పెరిగేఅవకాశం ఉంది.

ప్రస్తుతం ఉన్న కంపెనీలకుబేస్ కార్పొరేటే పన్నురేటు 30శాతం నుండి 22శాతానికి ప్రభుత్వం తగ్గించింది. అక్టోబరు1, 2019 తరువాత విలీనం చేయబడిన, 2023, మార్చి 31ముందు కార్యకలాపాలు ప్రారంభించిన సంస్థలకు 25 శాతం నుండి 15శాతానికి తగ్గించనున్నట్లు ప్రకటించింది.

చైనా, దక్షిణకొరియా, ఇండోనేషియా కంపెనీలు 25శాతం పన్ను చెల్లించగా, మలేషియా సంస్థలు 24 శాతం చెల్లిస్తున్నాయి. జపాన్ మాత్రం భారత్ కంటే 30.6శాతం అధిక పన్నురేటును చెల్లిస్తోంది. హాంకాంగ్‌లో అత్యల్పంగా కార్పొరేట్ పన్నురేటు 16.5శాతం కాగా, సింగపూర్‌లో 17శాతం, థాయ్‌లాండ్, వియత్నాం కంపెనీలు20శాతం పన్ను చెల్లిస్తున్నాయి. విదేశీ పెట్టుబడు దారలు డిమాండ్లకు అనుగుణంగా, సీతారామన్ జులైలో బడ్జెట్‌లో విధించిన సర్‌ఛార్జిని వెనక్కు తీసుకున్నాయి. ఈక్విటీ షేర్ల ఉపసంహరణతో బదిలీ నుండి ఉత్పన్నమయ్యే దీర్ఘకాలిక, స్వల్పకాలిక మూలధన లాభాలపై సర్‌ఛార్జ్ ఉపసంహరించబడింది. బడ్జెట్‌లో సర్‌ఛార్జి పెరిగినతరువాత, రూ.2-5కోట్ల పన్ను పరిధిలోకి వచ్చే ఆదాయం ఉన్న వ్యక్తుల ఆదాయపు పన్ను రేటు 35.88శాతం నుండి 39శాతానికి, రూ.5కోట్ల పైబడిన వారికి 42.7శాతం పెరిగింది. స్టార్టప్‌లు, పెట్టుబడు దారుల ఇబ్బందులను తగ్గించడానికి, ఇంటర్నల్ ట్రేడ్ ప్రమోషన్ కోసం డిపార్ట్‌మెంటులో నమోదుచేసుకున్న సంస్థలకోసం 'ఏంజెల్ టాక్స్' అని పిలువబడే వాటిని తొలగించాలని నిర్ణయించారు.



మరింత దిగజారిన కీలక రంగాల వృద్ధి..!

- 1.5 శాతం ప్రతికూల వృద్ధి నమోదు
- వరుసగా మూడో నెలా ఇదే పరిస్థితి
- రానున్న రోజుల్లో మరింత పడిపోయే అవకాశం

న్యూఢిల్లీ : దేశంలోని మందగమన పరిస్థితులకు అద్దంపడుతూ కీలక రంగాల వృద్ధి మరోసారి ప్రతికూల వృద్ధిని నమోదు చేసింది. నవంబరుతో ముగిసిన మాసంలో కీలక రంగాల వృద్ధి 1.5 శాతం ప్రతికూల వృద్ధిని నమోదు చేసింది. ఇలా వృద్ధి ప్రతికూల జోన్‌లోకి చేరుకోవడం ఇది వరుసగా మూడో నెల. అంతకు ముందు సెప్టెంబరు, అక్టోబరు మాసంలో కూడా కీలక రంగాల వృద్ధి 5.8 శాతం, 5.2 శాతం ప్రతికూల వృద్ధిని నమోదు చేసిన విషయం తెలిసిందే. కీలకమైన ఎనిమిది మౌలిక రంగ పరిశ్రమలలో దాదాపు ఐదు రంగాలలో వృద్ధి ప్రతికూలతలోకి జారుకోవడంతో మొత్తంగా నవంబరులో కీలక రంగాల వృద్ధి 1.5 శాతం నమోదు అయినట్టుగా ప్రభుత్వం మంగళవారం వెల్లడించిన సమాచారం ప్రకారం తెలుస్తోంది. అంతకు ముందు ఏడాది నవంబరు మాసంలో కీలక రంగాలు సంయుక్తంగా కలిసి 3.3 శాతం వృద్ధిని నమోదు చేసింది. నవంబరు మాసంలో బొగ్గు, ముడి చమురు, సహజ వాయువు, ఉక్కు, విద్యుత్తు రంగాలు ప్రతికూల వృద్ధి జోన్‌లోకి వెళ్లాయి. ఇదే సమయంలో సిమెంట్ ఉత్పత్తి దాదాపు 8.8 శాతం నుంచి 4.1 శాతానికి పడిపోయింది. నవంబరు మాసంలో ముడి చమురు ఉత్పత్తులు, ఎరువుల ధరలు వరుసగా 3.1 శాతం 13.6 శాతం మేర పెరిగాయి. కాగా ఏప్రిల్ నుంచి నవంబరు మధ్య కాలానికి పరిశీలించి చూస్తే కీలక రంగాల వృద్ధిలో జీరో శాతం వృద్ధి నమోదు అయింది. ఎందుకంటే గత ఏడాది ఇదే కాలంలో కీలక రంగాలు 5.1 శాతం వృద్ధిని నమోదు చేయగా.. ఈ ఏడాది కూడా కీలక రంగాలు ఇదే స్థాయి వృద్ధిని నమోదు చేయడం విశేషం. అయితే రానున్న రోజుల్లో ఈ వృద్ధి పడిపోయే అవకాశం ఉందని ఆర్థిక విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

క్షీణించిన మౌలికరంగం

న్యూఢిల్లీ : మౌలిక రంగంలోని ఎనిమిది కీలక పరిశ్రమల ఉత్పత్తి వరుసగా నాలుగో నెల నవంబరులో క్షీణించింది. 2019 నవంబర్‌లో వృద్ధి 1.5 శాతం తగ్గింది. 2018 నవంబర్‌లో ఈ ఎనిమిది పరిశ్రమలు 3.3 శాతం వృద్ధి నమోదు చేశాయి. తాజాగా ఎనిమిదింట అయిదు పరిశ్రమలు ప్రతికూల వృద్ధి నమోదు చేయడంతో మొత్తం వృద్ధి మందగించింది. నవంబర్‌లో బొగ్గు, క్రూడాయిల్, సహజ వాయువు, ఉక్కు, విద్యుత్ ఉత్పత్తి క్షీణించింది. 2018 నవంబర్‌లో సిమెంటు ఉత్పత్తి వృద్ధి 8.8 శాత కాగా.. 2019 నవంబర్‌లో 4.1 శాతానికి పరిమితమైంది. రిఫైనరీ ఉత్పత్తుల ఉత్పత్తి 3.1 శాతం, ఎరువుల ఉత్పత్తి 13.6 శాతం వ ృద్ధి నమోదు చేశాయి. ఏప్రిల్-నవంబర్ మధ్య కాలంలో మౌలిక పరిశ్రమలు అంతక్రితం ఏడాది 5.1 శాతం వృద్ధి నమోదు చేశాయి.



వాతావరణ ప్రమాద ఘంటికలు

- పెరుగుతున్న కాలుష్య స్థాయిలు, సముద్ర మట్టాలు
- నివారణ చర్యలపై ప్రపంచ దేశాల కసరత్తు
- 2030 నాటికి కర్బన ఉద్గారాల్లో తీవ్రత తగ్గిస్తాం : భారత్ ప్రతిజ్ఞ



న్యూఢిల్లీ : వాతావరణంలో శరవేగంగా మార్పులు, కాలుష్య స్థాయిలు, సముద్ర మట్టాలు పెరిగిన వత్సరంగా 2019 నిలిచింది. అయితే పర్యావరణ పరిరక్షణకు అంతర్జాతీయ స్థాయిలో కదలికలకుగాను ఈ ఏడాది కీలకంగా మారింది. చిన్నారులు సైతం ఉద్యమబాట పట్టేలా చేసిన కాలుష్య రక్తసిని తరమిగొట్టేందుకు అంతర్జాతీయ వేదికల్లో చర్చపచర్చలు జరిగిన వత్సరంగా నిలిచింది. ఈ క్రమంలోనే ప్రపంచ దేశాలతో పాటు భారత్‌లోనూ అనేక మార్పులొచ్చాయి. జాతీయ స్వచ్ఛ వాయువు కార్యక్రమం ప్రారంభమైంది. అడవులను సంరక్షించేందుకు రాష్ట్రాలకు ఆర్థిక సహాయాన్ని కేంద్రం అందజేసింది. కాలుష్య నివారణకు అనేక చర్యలను చేపట్టింది. దేశ తీరప్రాంతాల పరిరక్షణకు జాతీయ కోస్తా మిషన్‌కు శ్రీకారం చుట్టింది. ఐరాస వేదికగా జరిగిన అంతర్జాతీయ సదస్సులకు భారత్ నేతృత్వం వహించింది. వాతావరణంలో మార్పులకు కీలకమైన భూములు ఎడారులుగా మారుతుండటంపై సదస్సును నిర్వహించింది. 2030 నాటికి భూముల పునరుద్ధరణ లక్ష్యాన్ని 21 మిలియన్ హెక్టార్ల నుంచి 26 మిలియన్ హెక్టార్లకు పెంచుతూ ప్రధాని నరేంద్రమోడీ ప్రకటన చేశారు. ప్రభుత్వాలను పర్యావరణవేత్తలతో పాటు స్కూలు పిల్లలు నిలదీయడం ఈ ఏడాదిలోనే జరిగింది. వారు రోడ్లపైకొచ్చి హరితహారాన్ని ఉద్బోదించడం, కాలుష్య నివారణకు చర్యలను సూచించడం, ప్రపంచ దేశాల్లో కదలికలకు కారణమైంది. భూమిని కాపాడాలని, కాలుష్యాన్ని తీవ్రంగా పరిగణించాలని పాలకులకు విద్యార్థులు సూచించారు. ఈ పరిణామంతో 2019 సంవత్సరం చరిత్రకెక్కింది. పిటీషన్లపై సంతకాలు చేయడం మొదలుకొని ప్లకార్డులు పట్టుకొని వీధుల్లో ఆందోళనలు నిర్వహించడం వరకు వాతావరణంలో మార్పుపై స్వీడన్‌కు చెందిన 16ఏళ్ల గ్రేటా థన్‌బర్గ్, ఈశాన్య భారతానికి చెందిన ఎనిమిదేళ్ల లిసిప్రియా కంగుజమ్ ప్రపంచాన్ని కదిలించారు. దేశవ్యాప్తంగా అనేక ఆందోళనలకు స్ఫూర్తినిచ్చారు. వాతావరణంలో మార్పులను జాతీయ విపత్తుగా ప్రకటించాలని, కర్బన ఉద్గారాలను తగ్గించాలని డిమాండు చేశారు. ఈ క్రమంలోనే 'యాక్ట్ నౌ' నినాదం తెరపైకి వచ్చింది. ప్రపంచ నేతల్లో కదలికలు తెచ్చింది. సెప్టెంబరులో ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో నిర్వహించిన యూఎన్‌సీసీడీ సీఓపీ 14 సదస్సులో 190కుపైగా దేశాల నుంచి ప్రతినిధులు హాజరయ్యారు. పారిస్ ఒప్పందం దీర్ఘకాలిక లక్ష్యాల సాధనకుగాను జీవ వైవిధ్యం, క్రైమెట్ యాక్షన్ ద్వారా భూ-ఆధారిత పరిష్కారాలను పరిగణనలోకి తీసుకునే విధంగా ఒక తీర్మానం చేశారు. ఆ తర్వాత కొద్దిరోజులకు న్యూయార్క్‌లో జరిగిన 'యూఎన్ క్రైమేట్ యాక్షన్ సమ్మిట్'లో వాతావరణంలో మార్పు నేపథ్య సవాళ్లను ఎదుర్కొనేందుకుగాను ఆచరణాత్మక చర్యలు అవసరమంటూ 'గ్లోబల్ పీపుల్స్ మూవ్‌మెంట్'కు మోడీ పిలుపునిచ్చారు. భారత శిలాజరహిత ఇంధనం లక్ష్యాన్ని రెట్టింపుకన్నా ఎక్కువగా 450 గిటావాట్స్‌కు పెంచుతామని ప్రతిజ్ఞ చేశారు. వాతావరణంపై మార్పుపై గత ఏడాది అంతర్జాతీయ సదస్సులు జరిగాయి. సీఓపీ 25పై ఐరాస కార్యాచరణ సదస్సు డిసెంబరు 2-14 తేదీల్లో మాడ్రిడ్‌లో జరిగింది. ఈ సదస్సుకు కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి ప్రకాష్ జవదేకర్ హాజరై పారిస్ ఒప్పందం లక్ష్యసాధనకు భారత్ కట్టుబడి ఉందని, పర్యావరణ సంరక్షణకు వర్ధమాన దేశాలు ఏటా 100 బిలియన్ డాలర్లను నిబద్ధతతో అందించాలన్నారు. సీఓపీ 25 సదస్సులో ఈ ఏడాదికి సంబంధించిన వాతావరణంలో మార్పుపై ప్రదర్శన సూచీ (సీసీపీఐ)ని సమర్పించారు. భారత్ టాప్ 10లో నిలవగా, శిలాజ ఇంధనంపై సబ్సిడీలపై కార్యాచరణ ప్రణాళికను భారత ప్రభుత్వం ఇంకా రూపొందించలేదని నివేదిక పేర్కొంది. అది జరిగితే భారత్ బొగ్గుపై ఎక్కువగా ఆధారపడాల్సిన అవసరం ఉండబోదని వెల్లడించింది. పారిస్ ఒప్పందం ప్రకారం 2030 నాటికి కర్బన ఉద్గారాల్లో జీడీపీ తీవ్రతను 30-35 శాతం మేర తగ్గిస్తామని భారత్ ప్రతిజ్ఞ చేసింది.



కరెన్సీ గుర్తింపుకు సరికొత్త యాప్

న్యూఢిల్లీ : డీమానిటైజేషన్ అనంతరం కొత్త కరెన్సీ నోట్లను గుర్తించడంలో కంటిచూపుసరిగాలేనివారు ఎదుర్కొంటున్న సమస్యల నేపథ్యంలో ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ బుధవారం కొత్త మొబైల్‌యాప్‌ను విడుదల చేశారు. మని(మొబైల్ ఎయిడెడ్ నోట్ ఐడెంటిఫైర్) పేరుతో మొబైల్ అప్లికేషన్‌ను రూపొందించింది. ఈ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకుంటే ఆఫ్‌లైన్‌లో కూడా ఇది పనిచేస్తుంది. ఆండ్రాయిడ్ , ఐఫోన్ల వినియోగదారులు దీనిని ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అప్లికేషన్ మొబైల్ ఫోన్ కెమెరాను ఉపయోగించి కరెన్సీ నోట్లను స్కాన్ చేయవచ్చు. ఇది హిందీ, ఇంగ్లీషు భాషలలో కూడా ఆడియో అవుట్‌పుట్ ఇస్తుంది. సెంట్రల్ బ్యాంక్ 'మహాత్మాగాంధీ సిరీస్' కింద నవంబరు 2016లో పెద్దనోట్లరద్దు అనంతర పరిణామాల నేపథ్యంలో డిజైన్లలో గణనీయమైన మార్పులతో అనేక కరెన్సీనోట్లను ఆర్‌బీఐ ప్రవేశపెట్టింది. కొత్త సిరీస్ కింద రూ.10, రూ.10,రూ.50,రూ.100, రూ.200నోట్లు, రూ.500, రూ.2000 నోట్లు విడుదలైన విషయం తెలిసిందే..

పౌర నిరసనలతో రూ 1000 కోట్ల నష్టం

గౌహతి : పౌరసత్వ సవరణ చట్టానికి వ్యతిరేకంగా జరిగిన హింసాత్మక నిరసనలతో అసోంలో టూరిజం పరిశ్రమకు రూ 1000 కోట్ల నష్టం వాటిల్లిందని అధికారులు వెల్లడించారు. డిసెంబర్‌లో టూరిజం రంగం బాగా దెబ్బతిందని, జనవరిలోనూ ఇదే పరిస్థితి కనిపిస్తోందని అసోం టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ జయంత మల్లా బరూ తెలిపారు. దేశీయ పర్యాటకులతో పాటు విదేశాల నుంచి వచ్చే పర్యాటకుల సంఖ్య కూడా పడిపోయిందని చెప్పారు. నిరసనల నేపథ్యంలో భారత్ పర్యటనకు వెళ్లరాదని పలు దేశాలు తమ టూరిస్టులకు సూచనలు జారీ చేయడంతో పర్యాటక రంగంపై ప్రతికూల ప్రభావం పడిందని అన్నారు. అసోంలో పర్యాటక సీజన్ డిసెంబర్ నుంచి మార్చి వరకూ ఉంటుందని, హింసాత్మక నిరసనలతో డిసెంబర్, జనవరి మాసాల్లో నష్టం రూ 1000 కోట్లు ఉంటుందని అంచనా వేస్తున్నామని చెప్పుకొచ్చారు. సీజన్‌లో నిరసనలు తలెత్తడంతో ఈ ఆర్థిక సంవత్సరంలో పర్యాటకుల సంఖ్య 30 శాతం వరకూ పడిపోతుందని భావిస్తున్నామని అన్నారు.

జమ్మూకాశ్మీర్లో టోల్ ట్యాక్స్ రద్దు



జమ్మూ: జమ్మూ కాశ్మీర్‌లో టోల్ రుసుమును రద్దు చేశారు. జమ్మూ, పఠాన్‌కోట్ రహదారిలోని లఖన్‌పూర్ పోస్ట్ సహా జమ్మూ కశ్మీర్లోని మొత్తం టోల్ పోస్ట్‌ల వద్ద రుసుముల వసూలును జనవరి 1వ తేదీ నుంచి నిలిపివేస్తున్నామని అభివృద్ధి, పర్యవేక్షణ విభాగాల ప్రిన్స్‌పల్ సెక్రటరీ రోహిత్ కన్సల్ మంగళవారం ప్రకటించారు. రైల్వే స్టేషన్లు, విమానాశ్రయాలు సహా అన్ని టోల్ పోస్ట్‌ల్లో ట్యాక్స్ వసూలు చేయబోమన్నారు. దీనివల్ల ఖజానాకు ఏటా రూ. 1500 కోట్ల నష్టం వాటిల్లుతుంది.

ఇంటర్నెట్ సర్వీసుల పునరుద్ధరణ

నాలుగున్నర నెలల తర్వాత జమ్మూకశ్మీర్‌లో ఇంటర్నెట్ సర్వీసుల్ని పునరుద్ధరించారు. ప్రభుత్వ ఆసుపత్రులు, విద్యాసంస్థల్లో మంగళవారం అర్ధరాత్రి నుంచి ఈ సేవలు అందుబాటులోకి వచ్చాయి. జమ్మూకశ్మీర్ స్వయంప్రతిపత్తి రద్దుకు ఒక్క రోజు ముందు ఆగస్టు 4 నుంచి ఈ ప్రాంతంలో ఇంటర్నెట్, మొబైల్, ల్యాండ్‌లైన్ సేవలను యంత్రాంగం నిలిపివేసింది. మొబైల్ వినియోగదారు లందరికీ ఎస్‌ఎంఎస్‌లు పంపే సదుపాయాన్ని పునరుద్ధరించినట్టుగా అ్యధికారులు తెలిపారు.

160 మంది ఉగ్రవాదులు హతం

జమ్మూకశ్మీర్‌లో 2019లో 160 మంది ఉగ్రవాదులు బలగాల చేతుల్లో హతం కాగా 102 మందిని అరెస్టు చేశామని డీజీపీ దిల్‌బాగ్ సింగ్ వెల్లడించారు. లోయలో ఇప్పటికీ 250 మంది ఉగ్రవాదులు చురుకుగా ఉన్నారని మంగళవారం వెల్లడించారు.

స్నేహవారధిగా కర్తార్‌పూర్ కారిడార్

- నానక్ సందేశాన్ని గుర్తు చేసిన 2019
- పంజాబ్ ప్రజలకు చారిత్రక సంవత్సరం
- సీఎం అమరీందర్-సిద్ధూల వాదులాట..
- లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ-అకాలీదళ్‌ల విజయం
- అసెంబ్లీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పెరిగిన ప్రతిష్ట



చండీగఢ్ : పంజాబ్ ప్రజలకు 2019 ఒక చారిత్రక సంవత్సరంగా గుర్తుండిపోతోంది. గురు నానక్ దేవ్ 550 జయంత్యుత్సవం పురస్కరించుకుని నానక్ చివరి సంవత్సరాలు గడిపిన ప్రదేశమైన కర్తార్‌పూర్‌కు చెందిన గురుద్వార దర్బార్‌కు సిక్కులను పాకిస్థాన్ అనుమతించడం ఒక అనూహ్య పరిణామం. ఇది విభజిత దేశం పాకిస్థాన్‌కు వారధిగా నిలిచింది. గురుదాస్‌పూర్‌లోని డేరా బాబా నానక్ మందిరాన్ని సందర్శించే యాత్రికులు తరచూ సరిహద్దులో కొన్ని కిలోమీటర్ల దూరంలో కర్తార్‌పూర్ సాహిబ్ గురుద్వారాను భక్తితో చూసేందుకు అక్కడ ఏర్పాటు చేసిన బైనాక్యులర్‌లను పరిశీలిస్తారు. అయితే ఇప్పుడు ఆ దేశంలోని మందిరానికి వెళ్లేందుకు నవంబరు 9న రహదారి మార్గాన్ని ప్రారంభించారు. పాకిస్థాన్‌లోని మందిరానికి భక్తులను వీసా లేకుండా అనుమతిస్తున్నారు. కాగా కర్తార్ పూర్ కారిడార్ ప్రారంభోత్సవంతోపాటు పంజాబ్‌లోని గురు నానక్ దేవ్ జయంత్యుత్సవాలలో నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. పాక్ భూభాగంలోని బాలాకోట్‌పై భారత వాయుసేన దాడులు ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతను పెంచాయి. కర్తార్‌పూర్ ఒప్పందంపై న్యూఢిల్లీ-ఇస్లామాబాద్ మధ్య ప్రతిష్టంభన ఏర్పడింది. ఒక యాత్రికుడికి 20 డాలర్లు సేవా రుసుము వసూలు చేయాలని పాకిస్తాన్ పట్టుబట్టింది. పంజాబ్ ప్రభుత్వం, శిరోమణి గురుద్వారా ప్రబంధక్ కమిటీ(ఎస్‌జీపీసీ)లు కూడా ఈ విషయమై వరుస సమావేశాలు నిర్వహించాయి. కానీ బాబా నానక్ జయంత్యుత్సవాలను సంయుక్తంగా నిర్వహించే ఒప్పందాన్ని కుదుర్చుకోలేకపోయాయి. చివరకు కపుర్తలాకు చెందిన సుల్తాన్‌పూర్ లోధి పట్టణంలోని వేదిక వద్ద రెండు వేర్వేరుగా ఉత్సవాలు నిర్వహించాయి. రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ అక్కడి గురుద్వారా వద్ద నమస్కరించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కర్తార్ పూర్ కారిడార్ ప్రారంభానికి వచ్చారు. ఈ మందిరంపై భారతదేశంలో ఉన్న భావాలను గౌరవించినందుకు పాకిస్థాన్ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌కు మోడీ కృతజ్ఞతలు తెలిపారు.

ఇదిలాఉండగా పంజాబ్‌లోని 13 పార్లమెంటరీ స్థానాలకుగాను 8 సీట్లను గెలుచుకోవడం ద్వారా మే నెలలో జరిగిన లోక్‌సభ ఎన్నికలలో బీజేపీ-శిరోమణి అకాలీదళ్ కూటమి రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ పార్టీని అధిగమించింది. అయితే ఈ ఏడాది జరిగిన అసెంబ్లీ ఉప ఎన్నికల్లో నాలుగు స్థానాలకుగాను మూడింటిని గెలుచుకొని కాంగ్రెస్ తిరిగి తన విజయపరంపరను కొనసాగించింది. ఇది అమరీందర్ సింగ్ ప్రతిష్టను పెంచింది. ఇక మాజీ క్రికెటర్, మంత్రివర్గ సహచరుడు నవజ్యోత్ సింగ్ సిద్ధూతో కొంత ఇబ్బంది ఎదుర్కొన్నారు. ఇరువురూ పరస్పరం విమర్శలు చేసుకున్నారు. ప్రత్యర్థి పార్టీ శిరోమణి అకాలీదళ్(ఎస్ఐడీ)కి నాయకత్వం వహించే బాదల్స్ విషయంలో అమరీందర్ సింగ్ సున్నితంగా వ్యవహరించాలని సిద్ధూ సూచించారు. అర్బన్ ప్రాంతాలలో లోక్‌సభ ఎన్నికల్లో పార్టీకి ఆశాజనకమైన ఫలితాలు రాకపోవడానికి సిద్ధూ నేతృత్వంలోని స్థానిక ప్రభుత్వ విభాగ పనితీరు కారణమంటూ అమరీందర్ సింగ్ ఆరోపించారు. ఈ నేపథ్యంలో జూన్‌లో క్యాబినెట్ విస్తరణ సమయంలో సిద్ధూ రాజీనామా చేయాలంటూ ఒత్తిడులు వచ్చాయి. అమరీందర్ సింగ్‌కు పార్టీలోని సిద్ధూ నుంచి మాత్రమే సవాళ్లు ఎదురవలేదు. రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం కోసం అధికార పార్టీ ఎమ్మెల్యేల నుంచి ఆందోళనలు వచ్చాయి. నిరసనలు ఎదురైనప్పటికీ, పంజాబ్ ప్రభుత్వం సీఎంకు సలహాదారులుగా ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను నియమించడం ద్వారా అధికారంలో సర్దుబాటు చేసింది.

అకాలీదళ్ కూడా పార్టీలో సమస్యలు ఎదుర్కొంది. ఏప్రిల్‌లో పార్టీ పదవులకు రాజీనామా చేసిన ప్రముఖ నాయకుడు సుఖ్‌దేవ్ సింగ్ ధిండ్సా, బాదల్ కుటుంబం నుండి పార్టీని 'విముక్తి' చేయాలని కోరుతూ మరికొందరితో చేతులు కలిపారు. అయితే సుఖ్‌బీర్ సింగ్ బాదల్ పార్టీ అధ్యక్షుడిగా మూడోసారి తిరిగి ఎన్నికయ్యారు. ఫరీద్‌కోట్ జిల్లాలో గురు గ్రంథ్ సాహిబ్‌ను 2015 అపవిత్రం చేయడం, నిరసనకారులపై పోలీసులు కాల్పులు జరపడం రాజకీయంగా, మతపరంగా సున్నితమైన విషయంగా మిగిలిపోయింది. దీనిపై తిరిగి దర్యాప్తు జరపాలన్న సీబీఐ నిర్ణయాన్ని పంజాబ్ ప్రభుత్వం తప్పుబట్టింది. అప్పుడు అధికారంలో ఉన్న బాదల్స్‌కు వ్యతిరేకంగా చర్యలు నిలుపుదల చేయడం, దర్యాప్తును జాప్యం చేయడానికి ఒక కుట్రగా అభివర్ణించింది. విదేశాలలో ఖలిస్థాన్ అనుకూల సమూహాల పునరుజ్జీవనంపై పంజాబ్ ప్రభుత్వం జాగ్రత్తలు కొనసాగించింది. పాకిస్థాన్‌కు చెందిన కర్తార్‌పూర్ కారిడార్ దుర్వినియోగం కాకుండా చూడాలని అమరీందర్ సింగ్ హెచ్చరించారు. అలాగే పంజాబ్ సరిహద్దు ప్రాంతాలలో డ్రోన్ వీక్షణలు పాకిస్థాన్‌కు చెందిన ఐఎస్ఐ గురించి ఆయన చేసిన వాదనకు రుజువుగా కనిపించింది. గూగుల్ యాప్‌ను తొలగించడానికి రాష్ట్ర ప్రభుత్వం పని చేసింది. దీనిని విదేశీ సిక్కు సమూహం లాబీయింగ్ తన 'రెఫరెండం 2020' ప్రచారం ద్వారా పంజాబ్‌లో వేర్పాటువాదానికి ఉపయోగిస్తోందని పేర్కొంది. ఇదిలాఉండగా రాష్ట్ర ప్రభుత్వం తన ఉద్యోగులకు నిర్ణీత తేదీకి వేతనాలు చెల్లించడంలో సమస్యలు ఎదుర్కొంది. అలాగే ఈ ఏడాది విషాదాలు చోటుచేసుకున్నాయి. బటాలాలో బాణసంచా ఫ్యాక్టరీ పేలుడులో 20 మందికి పైగా మరణించారు, సంగ్రూర్‌లోని ఒక పాడుబడిన బోర్‌వెల్‌లో రెండేళ్ల చిన్నారి మృతి చెందింది. వరదల కారణంగా జలంధర్, రూప్‌నగర్ వంటి జిల్లాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఇక నిపుణులు పరిష్కారాలను చర్చించగా, రాజకీయ నాయకులు ఒకరినొకరు నిందించుకోవడంతో సరిపోయింది. పంజాబ్ రైతులు వరిని పండించిన తరువాత గడ్డిని కాల్చడం కొనసాగించడంతో ఉత్తర భారతదేశంలోని ఇతర ప్రాంతాలను పొగలు కమ్ముకుని కాలుష్యం ఏర్పడింది.

పేసర్లే హీరోలు..!

- 2019 విజయాల్లో వీరిదే కీలక పాత్ర
- స్వదేశంలోనూ వికెట్ల హవా
- ఆసీస్ బౌలర్ల కంటే మనోళ్లే బెస్ట్



విశాలాంధ్ర స్పోర్ట్స్ డెస్క్ :
టీమిండియా 2019ని ఘనంగా ముగించింది. ముఖ్యంగా టెస్టుల్లో ఎక్కువ విజ యాలు అందుకున్న ఏడాదిగా తన ఖాతాలో వేసుకుంది. వరుసగా నాలుగు ఇన్నింగ్స్ విజయాలే భారత్ ఎంతటి శక్తి వంతమైన టెస్టు జట్టుగా ఎదిగిందో తెలియజేస్తుంది. ఇందులో బ్యాట్స్‌మెన్ కృషి ఎంత ఉన్నా, ఈ వరుస సిరీస్ విజయాలకు ప్రధాన కారణం టీమిండియా ఫాస్ట్ బౌలర్లే అనడంలో సందేహం లేదు. ఒక టెస్టుల్లో 20 వికెట్లు పడగొట్టడం చాలా కష్టమైన పని, అందులోనూ స్పిన్నర్లకు అనూకూలించే స్వదేశీ పిచ్‌లపైనా పేసర్లు అదరగొట్టారు. స్పిన్నర్ల కంటే వీరు తీసిన వికెట్లే ఎక్కువ. ఈ దశాబ్దంలో భారత్ 462 మ్యాచ్‌లు ఆడితే అందులో 281 మ్యాచ్‌లో విజయం సాధించింది. ఇందులో అత్యధిక విజయాలు అందుకుంది దశాబ్దంలోని రెండో భాగంలోనే. ఈ ఐదేళ్ల కాలంలోనే భారత్ తన పేస్ బలాన్ని అంచల అంచలుగా పెంచుకుని ప్రస్తుత టెస్టు క్రికెట్‌లో అత్యుత్తమ బౌలింగ్ లైనప్ గల జట్టుగా ఎదిగింది. ఈ బౌలర్లే ఆస్ట్రేలియా గడ్డపై తొలి టెస్టు సిరీస్ విజయాన్ని అందించారు. భారత్ పేస్ బలాన్ని పెంచుకోవడానికి ప్రధాన కారణం కోహ్లి కెప్టెన్సీ అనే చెప్పాలి. ధోనీ కెప్టెన్సీలోనూ విజయాలు అందుకున్నా వికెట్లు తీయడంలో స్పిన్నర్లదే అధిక పాత్ర ఉండేది. కోహ్లి కెప్టెన్సీలో కచ్చితంగా విదేశాలో ఐదుగురు స్పెషలిస్టు బౌలర్లతో బరిలో దిగడం పేసర్లకు ఎక్కువ అవకాశాలు లభించాయి. ఈ దశాబ్దంలో భారత్ మొత్తంగా 107 టస్టుల ఆడగా, 56 మ్యాచ్‌లో విజయం సాధించింది. ఈ విజయాల శాతమే భారత్‌ను నెంబర్ వన్ టెస్టు జట్టుగా ఎదిగేలా చేసింది.

బుమ్రా రాకతో...
సీనియర్ పేసర్లు జట్టులో ఉంటూ వచ్చినా ఒక బౌలర్ చేరికతో జట్టు స్వరూపమే మారింది. అతడే జస్ప్రీత్ బుమ్రా. అతడి రాకతో వికెట్ల వేటలో మిగతా పేసర్లు పోటీపడేలా చేశాడు. ఫలితంగా భారత్ బలమైన బౌలింగ్ దళంగా మారింది. బుమ్రా తొలుత పరిమిత ఓవర్ల స్పెషలిస్ట్‌గా జట్టులోకి వచ్చినా, కోహ్లి ప్రయేగాల కారణంగా టెస్టుల్లోనూ ప్రధాన బౌలర్‌గా మారాడు. ముఖ్యంగా అతడి బౌలింగ్ యాక్షన్, పేస్, బంతులు వేసే యాంగిల్ అతడిని భీకర ఫాస్ట్ బౌలర్‌గా మార్చింది. అనతి కాలంలోనే నెంబర్ వన్ బౌలర్‌గా మారాడు.

నిరూపించుకున్న షమీ..
బుమ్రా తర్వాత అత్యంత ప్రమాదకర బౌలర్‌గా మారింది షమీ. 2019లో రెండు ఫార్మాట్లలో షమీ అత్యధిక వికెట్లు తీసిన బౌలర్. 37 టెస్టుల్లో 137 వికెట్లు తీసిన షమీ అత్యంత ఎక్కువ స్ట్రైక్ రేట్ కలిగిన బౌలర్ నిలిచాడు. వీరితో పాటు ఉమేశ్ యాదవ్ సైతం టెస్టుల్లో తన ప్రతిభను నిరూపించుకున్నాడు. నిలకడైన వేగంతో బంతులు విసురుతూ జట్టుకు అవసరమైన సమయంలో వికెట్లు అందిస్తూ కీలక బౌలర్‌గా మారాడు. సీనియర్ బౌలర్ ఇషాంత్ ఎప్పుడూ ప్రత్యేకమే. తన పదునైన ఇన్ స్వింగర్లతో ప్రత్యర్థులను ఒత్తిడిలో నెట్టడం అతడి ప్రత్యేకత. సీనియర్‌గా జట్టులో యువ బౌలర్లకు దిశానిర్దేశం చేయడంలో ఇషాంత్ ఎప్పుడూ ముందుండడంతో, భారత్ సీనియర్ జూనియర్ బౌలర్లతో అత్యతం సమతూకంగా మారింది.

ఇక భువనేశ్వర్ కుమార్ సైతం విదేశీ సిరీస్‌లో తన స్వింగ్ బౌలింగ్‌తో జట్టుకు కీలక ఓపెనింగ్ బౌలర్‌గా మారాడు. హార్దిక్ పాండ్య సైతం మీడియం పేస్‌తో వికెట్లు తీయగల సత్తా ఉండడంతో భారత్ కొన్ని ఏళ్లగా తన నెంబర్ వన్ స్థానాన్ని కాపాడు కుంటూ వస్తుంది.

భారత్ పర్యటనకు లంక జట్టు ఇదే..

- సీనియర్లకు చోటు
- టీమ్‌లో మాథ్యూస్



కొలొంబో :
భారత పర్యటలనో భాగంగా మూడు టీ20ల సిరీస్‌ను ఆడనున్న జట్టును శ్రీలంక బోర్డు ప్రకటించింది. 16 నెలల అనంతరం సీనియర్ ఆల్‌రౌండర్ ఏంజిలో మాథ్యూస్ జట్టులో స్థానం సాధించాడు. బోర్డు జట్టులో సీనియర్లకు స్థానం కల్పించింది. దీంతో పటిష్ట టీమ్ భారత్‌లో పర్యటించనుంది. పేసర్ లసిత్ మలింగ టీ20 జట్టు కెప్టెన్‌గా బాధ్యతలు నిర్వర్తించనున్నాడు. కుశాల్ పెరీరా, కుశాల్ మెండిస్, ఇసుర ఉదాన లాంటి సీనియర్ క్రికెటర్లు భారత్‌కు సవాల్ విసరనున్నారు. ఇటీవలే పాకిస్థాన్‌తో జరిగిన మూడు టీ20ల సిరీస్‌ని క్లీన్ స్వీప్ చేయగా, అదే జోరుని టీమిండియాపైనా కొనసాగించాలని లంక భావిస్తుండడంతో సిరీస్ ఆశక్తికరంగా సాగే అవకాశం ఉంది. వరుస సిరీస్ విజయాలతో దూసుకుపోతున్న టీమిండియా ఓపెనర్ రోహిత్‌కు విరామం ఇవ్వగా, ధావన్ తిరిగి జట్టులో చేరాడు. కోహ్లీ, కేఎల్ రాహుల్, శ్రేయాస్ అయ్యర్, రిషబ్ పంత్ ఫామ్‌లో ఉండడం కలిసొచ్చే అంశం. ప్రధాన పేసర్ జస్ప్రీత్ బుమ్రా పునరాగమనంతో బౌలింగ్ కూడా బలంగా మారనుంది. తొలి టీ20 మ్యాచ్ జనవరి 5న గౌహతి వేదికగా జరగనుంది. రెండో టీ20 7న ఇండోర్‌లో, చివరి టీ20 మ్యాచ్ 10న పుణేలో జరగనుంది.

శ్రీలంక టీ20 జట్టు:
లసిత్ మలింగ (కెప్టెన్), కుశాల్ పెరీరా, దనుశ్ గుణతిలక, అవిష్కా ఫెర్నాండో, భనుక రాజపక్సె, ఒసాద ఫెర్నాండో, దసున్ శనక, ఏంజిలో మాథ్యూస్, నిరోషన్ డిక్వెల్లా, కుశాల్ మెండిస్, హసనరంగ, లక్షన్ సందకన్, ధనంజయ డిసెల్వా, లాహిరు కుమార, ఇసురు ఉదాన.

ఎన్నో ఏళ్ల కల నెరవేరింది : హంపి



విశాలాంధ్ర - విజయవాడ స్పోర్ట్స్ :
పతిష్టాత్మక ప్రపంచ మహిళల ర్యాపిడ్ చెస్ చాంపియన్‌షిప్‌లో విశ్వవిజేతగా అవతరించిన భారత చెస్ నంబర్‌వన్ క్రీడాకారిణి, ఆంధ్రప్రదేశ్ గ్రాండ్‌మాస్టర్ కోనేరు హంపి విజయవాడ చేరుకున్నారు. హంపి విశ్వవిజేతగా నిలిచిన తొలి భారతీయ చెస్ క్రీడాకారిణిగా చరిత్ర సృష్టిం చిన విషయం తెలిసిందే. విజయవాడ చేరుకున్న హంపి మీడియాతో మాట్లాడుతూ... 'చాలా సంతోషంగా ఉంది. గోల్డ్ మెడల్ సాధించడం నా 15 ఏళ్ల కల. ఈ విజయం వెనక తల్లిదండ్రులు, భర్త ఉన్నారు. గోల్డ్ మెడల్ ఇస్తున్న సమయంలో జాతీయ గీతం వినగానే చాలా సంతోషం కలిగిందని' అన్నారు. 'పాప పుట్టడంతో రెండేళ్ల వరకు ఆటకు దూరంగా ఉన్నా. తిరిగి ఆడిన గేమ్‌లో ప్రపంచ ఛాంపియన్‌గా నిలవడం చాలా ఆనందంగా ఉంది. ఆరేళ్ల వయసు నుంచే చెస్ ప్లేయర్‌గా రాణించా. రెండేళ్ల బ్రేక్ తర్వాత చెస్ ఆడటం కొంచెం కష్టమనిపించింది. ఈ సమ యంలో గెలుపు, ఓటములను చూశా. మరిన్ని టోర్నమెంట్స్ దేశం గర్వించే విధంగా ఆడాలను కుంటున్నాని హంపి చెప్పుకొచ్చింది. మహిళల ర్యాపిడ్ చెస్ చాంపియన్‌షిప్‌లో మొత్తం 12 రౌండ్లుగా హంపీ 9 పాయింట్లు ఖాతాలో వేసుకొని చాంపియన్‌గా అవతరించింది. హంపి బుధవారం గన్నవరం విమానాశ్రయం చేరుకోగా, రాష్ట్ర క్రీడాశాఖ అధికారులు, సిబ్బంది ఘనస్వాగతం పలికారు.

ప్రిన్సిపల్ సెక్రటరీ కే.ప్రవీణ్ కుమార్ (ఐఏఎస్), రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కాటంనేని భాస్కర్ (ఐఏఎస్), హంపికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్రీడా ప్రాధికార సంస్థ అధికారులు, అసిస్టెంట్ డైరెక్టర్ టెక్నికల్ ఎస్‌వి.రమణ, రాష్ట్ర క్రీడాధికారి పి.రామకృష్ణ పాల్గొన్నారు.

పాకిస్థాన్‌లోనే పీఎస్‌ఎల్ 2020



కరాచీ :
శ్రీలంక పాకిస్థాన్ వేదికగా టెస్టు సిరీస్ ఆడడంతో ఇతర జట్లకు భద్రతా విషయంలో హామీ ఇస్తూ ఇక పాక్‌లోనే అన్ని స్వదేశీ సిరీస్‌లను నిర్వహించాలని పాక్ బోర్డు నిశ్చయించుకున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే స్వదేశీ టీ20 లీగ్ పీఎస్‌ఎల్ 2020ని ఈసారి పాక్‌లోనే నిర్వ హించాలని పాక్ బోరు నిర్ణయిస్తూ షెడ్యూల్‌ను ప్రకటించింది. ఫిబ్రవరి 20 నుంచి మార్చి 22 వరకు జరిగే ఈ సీజన్‌కు పాక్ వ్యాప్తంగా నాలుగు వేదికలు ఆతిథ్యమివ్వనున్నాయి. గత పీఎస్‌ఎల్ ఎడిషన్‌కు సంబంధించిన లీగ్ షెడ్యూల్‌ను యుఏఈలో నిర్వహించిన పాకిస్థాన్ క్రికెట్ బోర్డు చివరి ఎనిమిది మ్యాచ్‌లను మాత్రం పాక్‌లో ఆడించింది. పీఎస్‌ఎల్-2020 సీజన్‌లో మొత్తం 34 మ్యాచ్‌లు జరగనున్నాయి. పీసీబీ బుధవారం వెల్లడించిన షెడ్యూల్ ప్రకారం కరాచీలోని నేషనల్ స్టేడియం 9 మ్యాచ్‌లకు ఆతిథ్యమిస్తుండగా... లాహోర్‌లోని గడాఫీ స్టేడియం అత్యధికంగా 14 మ్యాచ్‌లకు ఆతిథ్య మిస్తుంది. ముల్తాన్ క్రికెట్ స్టేడియంలో ముల్తాన్ సుల్తాన్స్ 3 మ్యాచ్‌లు ఆడుతుండగా... రావల్‌పిండి క్రికెట్ స్టేడియం 8 మ్యాచ్‌లకు ఆతిథ్యమివ్వనుంది. క్వాలిఫయిర్ మ్యాచ్‌లకు నేషనల్ స్టేడియం ఆతిథ్యమిస్తుండగా... ఎలిమినేటర్స్, ఫైనల్ మ్యాచ్‌లకు లాహోర్‌లోని గడాఫీ స్టేడియం ఆతిథ్యమిస్తుంది. ఈ సీజన్‌లో 36 మంది విదేశీ ఆటగాళ్లు ఈ లీగ్‌లో ఆడుతున్నారిన పీసీబీ ప్రకటించింది. అయితే పేరున్న ఆటగాళ్లు టోర్నీకి దూరంగా ఉంటున్నారు.

పొగ నీడలో సిడ్నీ టెస్టు

మ్యాచ్ రద్దుపై రిఫరీదే నిర్ణయం

సిడ్నీ : ఆస్ట్రేలియా-న్యూజిలాండ్ మధ్య సిడ్నీ వేదికగా శుక్రవారం ప్రారంభం కానున్న మూడో టెస్టు మ్యాచ్‌కు పొగ అడ్డంకిగా మారే అవకాశం ఉంది. దీంతో మ్యాచ్ నిర్వహణ ప్రశ్నార్థంగా మారే అవకాశం కనబడుతుంది. ఆస్ట్రేలియాలోని న్యూ సౌత్‌వేల్స్ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపుగా 100 చోట్ల అగ్నికీలలు వ్యాపించడంతో ఆ ప్రాంతం మొత్తం దట్టమైన పొగ కమ్ముకుంది. ఇది ప్రమాద స్థాయికి చేరడంతో టెస్టు మ్యాచ్‌పై ప్రభావం చూపే అవకాశాలు కనబడుతున్నట్లు క్రికెట్ ఆస్ట్రేలియా అధికారులు తెలిపారు. పొగ కారణంగానే బిగ్ బాష్ లీగ్‌లో భాగంగా కాన్‌బెర్రాలో జరగాల్సిన మ్యాచ్ రద్ద య్యింది. పోగ ఆటగాళ్లకు ఇబ్బందిగా మారే ప్రమాదం ఉండడంతో మ్యాచ్ నిర్వహణపై అను మానాలు వ్యక్తమవుతున్నాయి. సిడ్ని టెస్టు నిర్వహణ నిర్ణయం రిఫరీ రిచ్చీ రిచర్డ్‌సన్, అలాగే అంపైర్ల చేతులో ఉందని, వారు వాతావరణం, గాలిలో ఉన్న కాలుష్యంపై రిపోర్టులు పిరశీలి స్తున్నారని క్రికెట్ ఆస్ట్రేలియా ప్రకటించింది. మూడు టెస్టుల సిరీస్‌లో వరుసగా రెండు మ్యాచ్‌లు ఓడి సిరీస్ చేజార్చకున్న కివీస్‌కు ఆఖరిదైన సిడ్నీ టెస్టుపై ఆశ పెట్టుకుంది.



సెర్బియా నటితో హార్దిక్ నిశ్చితార్థం



న్యూఢిల్లీ :
టీమిండియా ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్య తన ప్రియురాలు, సెర్బియా మోడల్, నటి నటాషా స్టాన్‌కోవిక్‌తో పెళ్లికి సిద్ధమయ్యాడు. నూతన సంవత్సరం తొలిరోజే నటాషా వేలికి ఉంగరం తొడిగి నిశ్చితార్థం చేసుకున్నాడు. ఈ విషయాన్ని ట్విటర్ ద్వారా అభిమానులతో పంచుకున్నాడు. వేలికి ఉన్న నిశ్చితార్థం ఉంగరం చూపుతూ ఫొటోను ట్విట్ చేశాడు. నటాషా సైతం హార్దిక్ తనకు రింగ్‌తో ప్రపోజ్ చేస్తున్న వీడియోను పోస్ట్ చేంది. క్షణాల్లోనే హార్దిక్ పాండ్య పోస్టు వైరల్‌గా మారింది. టీమిండియా కెప్టెన్ విరాట్ కోహ్లి సహా పలువురు క్రికెటర్లు హార్దిక్‌కు శుభాకాంక్షలు తెలిపారు. బాలీవుడ్‌లో కొన్ని సినిమాల్లో కనిపించిన నటాషా.. షారుక్ ఖాన్, అనుష్క శర్మ నటించిన 'జీరో' సినిమాలో నటించింది. అలాగే హిందీలో ప్రసారమవుతున్న డ్యాన్స్ రియాలిటీ టీవీ షో 'నచ్ బలియే'తో సెలబ్రిటీగా మారింది. పోటీపడ్డారు. కాగా, గాయంతో జట్టుకు దూరమైన హార్దిక్ ఇప్పుడు విశ్రాంతి తీసుకుంటున్నాడు. జట్టులో చేరేందుకు ఫిట్‌నెస్ నిరూపించుకోవాల్సి ఉంది.

అభివృద్ధిలో అగ్రగామిగా ఏపీ

నూతన సంవత్సర వేడుకల్లో గవర్నర్ ఆకాంక్ష



విశాలాంధ్ర బ్యూరో- అమరావతి :
అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ అగ్రగామి రాష్ట్రం కావాలని, ప్రతి ఇంటా సుఖశాంతులు వెల్లివిరియాలని నూతన సంవత్సరం సందర్భంగా గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ ఆకాంక్షించారు. విజయవాడ రాజ్‌భవన్‌లో న్యూఇయర్ వేడుకలు బుధవారం జరిగాయి. స్నేహపూర్వక వాతావరణంలో ఉన్నతాధికారులు, ప్రముఖులు, పెద్దలు, చిన్నారులు రాష్ట్ర ప్రథమ పౌరునికి తమ శుభా కాంక్షలు తెలిపారు. గవర్నర్ కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా ఈ కార్యక్రమాన్ని సమన్వయ పర్చగా, రోజంతా విభిన్న కార్యక్రమాల సమాహారంగా నడిచింది. తొలుత శ్రీదుర్గా మల్లేశ్వర దేవస్థానం పండితులు వేద మంత్రోచ్చారణ నడుమ గవర్నర్ దంపతులను ఆశీర్వదించారు. గవర్నర్‌కి అమ్మవారి తీర్థ ప్రసాదాలను ఆలయ పురోహితులతో పాటు దేవాదాయ శాఖ మంత్రి వెలంపల్లి శ్రీనివాస్, ఆలయ కార్యనిర్వహణ అధికారి అందజేశారు. అనంతరం జరిగిన 'ఓపెన్ హౌస్'లో గవర్నర్‌ను అమాత్యులు, సామాన్య ప్రజలు, పౌర సమాజ ప్రతినిధులు, సీనియర్ అధికారులు కలిశారు. దివ్యాంగ పిల్లల, అనాధ బాలలు గవర్నర్ ఆశీర్వాదాన్ని తీసుకున్నారు. గవర్నర్ దంపతులను తిరుమల తిరుపతి దేవస్థానం వేద పండితులు ఆశీర్వదించగా, చైర్మన్ సుబ్బారెడ్డి ప్రసాదం అందించారు. సాయంత్రం జరిగిన కార్యక్రమంలో రవాణా, సమాచార శాఖ మంత్రి పేర్ని నాని పాల్గొన్నారు. ఎమ్మెల్యే మల్లాది విష్ణు, డీజీపీ గౌతమ్ సవాంగ్, పోలీసు కమిషనర్ ద్వారకా తిరుమల రావు, నీరబ్ కుమార్ ప్రసాద్, ఉన్నతాధికారులు కారికల్ వలవన్, సిద్ధార్థ్ జైన్, అజయ్ జైన్, శశి భూషణ్ కుమార్, కిషోర్ కుమార్, హిమాన్షు శుక్లా, సమాచార కమిషనర్లు బీవీ రమణ కుమార్, ఐలాపురం రాజా, రవి కుమార్, జిల్లా కలెక్టర్ ఇంతియాజ్, వీఎంసీ కమిషనర్ ప్రసన్న వెంకటేష్ తదితరులు గవర్నర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. రెడ్ క్రాస్ సొసైటీ నేతృత్వంలో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

ఆరోగ్యశ్రీతో ఆయుష్షు

- పేద, మధ్యతరగతి వర్గాలకు లబ్ధి
- వార్షిక ఆదాయ పరిమితి పెంపుపై హర్షం
- అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులకు ఊరట
- చెన్నై, బెంగళూరు, హైదరాబాద్ నగరాలకు విస్తరణ
- 1038 రకాల వైద్యసేవలకు శ్రీకారం



విశాలాంధ్ర బ్యూరో-అమరావతి :
వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకంలో విప్లవాత్మ కమైన మార్పులకు జగన్ ప్రభుత్వం శ్రీకారం చుట్టడంపై రాష్ట్ర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తు న్నారు. ఈ పథకానికి ఎంపికైన లబ్ధిదారులకు ఇక నుంచి ప్రత్యేకంగా ఆరోగ్యశ్రీ కార్డుల్ని జారీచేస్తారు. దీనికోసం గ్రామ, వార్డు వలంటీర్ల ద్వారా వైద్యారోగ్య శాఖ కసరత్తు ప్రారంభమైంది. మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ పథకానికి మంచి పేరు లభించింది. అప్పట్లో ఇతర రాష్ట్రాలు సైతం ఈ పథకాన్ని అమలు చేశాయి. నేడు నవరత్నాలలో భాగంగా ఆరోగ్యశ్రీలో సమూల మైన మార్పులను వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చింది. గతంలో ఈ పథకానికి తెల్లకార్డు వార్షిక ఆదాయాన్నే ప్రామాణికంగా ఎంపిక చేయగా, ప్రస్తుతం ఆదాయ పరిమితిని పెంచడంతో లక్షలాది మందికి ఆయుష్షు పోసేలా ఆరోగ్యశ్రీ విస్తరించనుంది. దారిద్రత్యరేఖకు దిగువున్న వారితోపాటు ఆర్థికంగా వెనుకబడిన వారికి ఇది చేరనుంది. ఆరోగ్యశ్రీ కింద మెరుగైన శస్త్ర చికిత్సలు అందించేందుకుగాను ఇతర రాష్ట్రాల్లోని మూడు సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల్నీ సీఎం జగన్ ఎంపిక చేశారు. హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై వంటి మహా నగరాలకు ఆరోగ్యశ్రీ సేవల్ని విస్తరించారు. 130కిపైగా ఆస్పత్రులు, 716 సూపర్ స్పెషాలీటీలు ఈ పథ కం కింద అర్హులైన వారికి అందుబాటు లో వస్తాయి. 1038 రకాల సర్జికల్ అండ్ మెడికల్ సేవల్ని అందు తాయి.

ప్రత్యేక కార్డుల జారీ
ఆరోగ్యశ్రీ పథకానికి ఎంపికైన వారందరికీ ప్రత్యేకంగా కార్డులు జారీ కానున్నాయి. అన్ని రకాల బియ్యం కార్డులు కలిగిన వారికి ఆరోగ్యశ్రీ వర్తిస్తుంది. 108, 104 సేవల్ని సైతం విస్తరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నియోజకవర్గ కేంద్రంగా 108 సేవలు ప్రజలకు అందుబాటులోకి వస్తాయి.

నూతన మార్గదర్శకాలు భేష్..
వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీకి ప్రభుత్వం జారీచేసిన నూతన మార్గదర్శకాలపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వార్షికాదాయం రూ.5 లక్షల వరకు ఉన్న వారంతా ఈ పథకానికి అర్హులుగా గుర్తిస్తారు. 12ఎకరాల మాగాణి, 35 ఎకరాల్లోపు మెట్ట భూమి ఉన్న వారు (మొత్తంగా 35 ఎకరాల కన్నా తక్కువ ఉన్న వారంతా) అర్హులు. రూ.5లక్షల వరకు ఆదాయ పన్ను దాఖలు చేస్తున్న కుటుంబాలకు ఆరోగ్యశ్రీ సేవలు అందుతాయి.

334 చదరపు అడుగుల కంటే తక్కువ ప్రాంతానికి మున్సిపల్ ఆస్తి పన్ను చెల్లించే కుటుంబాలకు, అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు, పార్ట్‌టైమ్ ఉద్యోగులు, పారిశుద్ధ్య కార్మికులంతా అర్హులే. కారు ఉన్న వారికీ ఆరోగ్యశ్రీ వర్తిస్తుంది. ఈ పథకం దాదాపుగా అన్ని వర్గాల దరిచేరనుంది.

వైఎస్ఆర్ ఆరోగ్య ఆసరాతో ఊరట
ఆరోగ్యశ్రీ పథకంలో భాగంగా శస్త్ర చికిత్స చేయించుకున్న రోగులకు వైద్యం అనంతరం విశ్రాంతి కాలానికి డబ్బు చెల్లించేందుకు వైఎస్ఆర్ ఆరోగ్య ఆసరా పథకాన్ని సీఎం జగన్ ఇటీవల గుంటూరులో ప్రారంభించారు. శస్త్రచికిత్స అనంతరం వైద్యులు సూచించిన విశ్రాంతి సమయానికిగాను రోజుకు రూ.225, నెలకు గరిష్టంగా రూ.5వేల చొప్పున అందిస్తారు.

Printed & published by Edupuganti Nageswara Rao on behalf of Visalaandhra Vignana Samithi, Printed at Visalaandhra Press, Chandram Buildings, Machavaram, Vijayawada, Andhra Pradesh. Published at Visalaandhra Vignana Samithi, 33-22-2, Visalaandhra Road, Chuttugunta, Vijayawada - 520004, Andhra Pradesh. EDITOR : MUTYALA PRASAD. RNI No. 1138/57, Postal: Regd. No.VJA: VJ/042/2018-20, Phones : Editorial :2430220, Manager : 2431301, Fax No. 0866 2431780, E-Mail : ap.visalaandhra@gmail.com.